ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
17-1-2025 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 349 పేజీలు: 10+4 వెల: 6.50



2లో
## భారీ ఎన్‌కౌంటర్
19 మంది మృతి
మృతుల్లో పలువురు మావోయిస్టు అగ్రనేతలు

8వ వేతన సంఘానికి కేంద్రం
# గ్రీన్‌సిగ్నల్



## త్వరలో ఛైర్మన్ నియామకం: కేబినెట్ నిర్ణయం
## ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు భారీగా పెరిగే అవకాశం

**న్యూఢిల్లీ, జనవరి 16:** బడ్జెట్‌కు ముందే కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎగిరి గంతేసే న్యూస్ చెప్పింది. గురువారం జరిగిన కేంద్రమంత్రివర్గ భేటీలో 8వ వేతన సంఘం ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్ల కరవు భత్యం 53 శాతానికి పెరిగిన తరుణంలో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎనిమిదో వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. 8వ వేతన సంఘం ఎప్పుడు వేస్తారా.. అని కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లు చాలాకాలంగా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు దీనిపై మోడీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త వేతన సంఘం అమలుకు సంబంధించి పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగినప్పుడల్లా ప్రభుత్వం అలాంటి ప్రతిపాదన లేమీ లేవని చెబుతూ వచ్చిన ప్రభుత్వం.. ఇప్పుడు హఠాత్తుగా 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది.

గురువారం ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఇందులో కొత్త వేతన సంఘంఏర్పాటుకు సమావేశంలో నిర్ణయం తీసు కున్నట్లు మంత్రి తెలిపారు. కమిషన్ >>2

# ఇక జోరుగా ఆర్థిక వృద్ధి


### 2047నాటికి రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం
### విద్యుత్ రంగంలో భారీ సంస్కరణలు
### గేమ్ ఛేంజర్‌గా మారనున్న 'పి-4': సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ మార్చడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు.ప్రస్తుతం రూ.2.6లక్షలుగా ఉన్న తలసరి ఆదాయం, అప్పటికి రూ.58.14లక్షలు అవుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఎపిజిఎస్డిపి ఫస్ట్ అడ్వాన్స్ ఎస్టిమెట్ 2024- 25పై సిఎం మీడియాతో పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేస్తూ మాట్లాడారు. గత ప్రభుత్వ హయంలో అమరావతిని భ్రష్టుపట్టించారన్నారు వైసీపీ ప్రభుత్వ హయాంలో అమరావతి, పోలవరం నిర్మాణం ఆగిపోయాయన్నారు.

90లలో వచ్చిన ఆర్థిక, ఐటీ సంస్కరణలు అందిపుచ్చుకున్నామని వ్యాఖ్యానించారు. వాటిని ఆచరించి రెండో దశ సంస్కరణలు అమలు చేశామన్నారు. విద్యుత్, ఓపెన్ స్కై పాలసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు ఇలా వేర్వేరు మోలిక సదుపాయాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. వీటన్నిటి వల్లే సంపద వచ్చింది, ఆదాయం పెరిగిందని గుర్తు చేశారు. పాలనలో టెక్నాలజీని సమన్వయం చేశామన్న సిఎం ఇప్పుడు ఐటీ ప్రజలను అగ్రపథాన నిలుపుతోందని తెలిపారు. సంపద సృష్టిస్తాం, ఆదాయం పెంచుతామని చంద్రబాబు అన్నారు. అభివృద్ధి వల్ల సంపద వచ్చి ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందని, ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికం నిర్మూలించవచ్చని తెలిపారు.ఈ లక్ష్యంతోనే తమ ప్రభుత్వం విద్యుత్, ఓపెన్ స్కై పాలసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు ఇలా వేర్వేరు మోలిక సదుపాయాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. పాలనలో టెక్నాలజీని సమన్వయం చేశామన్న సిఎం ఇప్పుడు ఐటీ ప్రజలను అగ్రపథాన నిలుపుతోందని తెలిపారు. సంపద సృష్టిస్తాం, ఆదాయం >>2




# ఉపగ్రహాల అనుసంధానం సక్సెస్



రోదశీలో రెండు ఉపగ్రహాల అనుసంధానం దృశ్యం

## శ్రీహరికోటలో మూడో లాంచ్‌ప్యాడ్‌కు కేంద్రం ఆమోదం
## రూ. 3985 కోట్లతో నిర్మాణం

**శ్రీహరికోట (తడ), జనవరి 16 ప్రభాతవార్త:** గగనతలంలో మరోసారి ఇస్రో గేమ్ ఛేంజర్ అయింది. ఒకేరోజు భారత జాతి మొత్తాన్ని ప్రపంచం తమ వైపు తిప్పుకునేలా చేసింది. గత నెల 30వ తేదీన శ్రీహరికోట నుంచి ప్రయోగించిన పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్ రెండు ఉపగ్రహాలను రోదశిలోకి ప్రవేశపెట్టింది. వాటి అనుసంధాన ప్రక్రియ కొంత ఆలస్యమైనప్పటికీ గురువారం దిగ్విజయంగా ఆ ఘట్టాన్ని మన శాస్త్రవేత్తలు పూర్తి చేశారు. మూడురోజుల ముందే ఇస్రో నూతన సారధిగా బాధ్యతలు >>2

## నేడు మంత్రివర్గ సమావేశం

**విజయవాడ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నేడు ఏపీ కేబినెట్ భేటీ జరగనుంది. రేపు ఉదయం 11 గంటలకు క్యాబినెట్ సమావేశం ప్రారంభమవుతుంది. అయితే ఈ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలను తీసుకోవాలని నిర్ణయించినట్లు సమాచారం. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం పైన భేటీలో చర్చించనున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన నాటి నుండి చెబుతున్న >>2

## విశాఖ స్టీల్‌కు కేంద్రం భారీ ప్యాకేజి!
### రూ. 11,500 కోట్ల ఆర్థిక సాయానికి కేబినెట్ ఆమోదం

**విశాఖపట్నం జనవరి 16 ప్రభాతవార్త:** విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం రూ.11,500 కోట్ల ఆర్థిక ప్యాకేజి ప్రకటిస్తూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ప్యాకేజి నిధుల రూపంలో కాకుండా, సాంకేతిక సహాయంగా అందించనుందని తెలుస్తోంది. ప్రస్తుతం ప్లాంట్‌లో మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు ఉన్నప్పటికీ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా రెండే పనిచేస్తున్నాయి. ఈ పరిస్థితిని మెరుగుపరిచేందుకు, కొత్తగా మూడు ఎలక్ట్రిక్ ఆర్క్ ఫర్నేసులు ఏర్పాటు చేయాలని కేంద్రం యోచిస్తోంది. ఒక్కో ఫర్నేస్ ఏర్పాటుకు సుమారు రూ.2,500 నుండి రూ.3,000 కోట్లు ఖర్చవుతుందని అంచనా. మొత్తం రూ.7,500 కోట్ల వ్యయంతో ఈప్రాజెక్టును చేపట్టనున్నారు.

ఈ ప్రతిపాదన ప్రకారం, ఉత్పత్తి సామ >>2





గురువారం ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా సందర్భంగా భారీ స్థాయిలో జరిగిన భక్తుల పుణ్యస్నానాల దృశ్యం

# ఇక జోరుగా ఆర్థిక వృద్ధి

>> పెంచుతామని చంద్రబాబు అన్నారు. అభివృద్ధి వల్ల సంపద వచ్చి ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందని, ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికం నిర్మూలించవచ్చని తెలిపారు.

టిడిపి పాలనలో 13.5 శాతం గ్రోత్ ఉంది.. ఇకపై ఈ గ్రోత్ రేట్ 15 శాతం పెంచాలని చూస్తున్నాం. 2047 నాటికి ఈ వృద్ధి సాధిస్తే 58 లక్షల14 వేలు 916 కోట్ల తలసరి ఆధాయం సాధిస్తాం. ఏపీ నుంచి అమెరికా వెళ్లిన వారు అక్కడి వారి కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు. ఆ ఎన్విరాన్మెంట్ ఇక్కడ కూడా కల్పిస్తే మన ఆదాయం కూడా భారీగా పెరుగుతుంది. వృద్ధిరేటును డబుల్ చేస్తే నాలుగున్నర రెట్లు ఆదాయం పెరిగిపోతుంది. గత ఏడాది కంటే ఈ ఏడు 4.03 శాతం వృద్ధి రేటు పెరిగింది. 1 శాతం ఆదాయం పెరిగితే ఏటికేడు ఆధాయంలో పెరుగుదల వస్తుంది. ఈ ఏడాది గ్రోత్ రేటు 12. 94శాతం పెరిగింది. రాష్ట్ర సొంత ఆదాయం, అటు ఎఫ్ఆర్‌బీఎం కూడా ఇలా వెళితే భారిగా పెరుగుతుంది. ఈ వృద్ధి రేటు సాధించకపోతే అప్పు చేయాలి అప్పదు డెట్ ట్రాప్‌లోకి వెళ్లిపోతాం. ఆదాయం పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. గత ఏడాది వృద్ధి రేటు 8.20 ఉంటే ఇప్పుడు 12.94 శాతంకు చేరింది. ఆల్ ఇండియా గ్రోత్ కంటే 3.24 శాతం అధనంగా గ్రో అయ్యాయి. 2019-24 కాలంలో పర్ క్యాపిటా ఇన్ కం కూడా పడిపోయింది.స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047 ద్వారా రాష్ట్ర ప్రగతికి ప్రణాళికలు చేశామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తి, వారి కుటుంబం అన్న స్థాయిలో పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. సామాజిక సంక్షేమం కోసం పెన్షన్లు పెంచి ఇస్తున్నామని గుర్తు చేసారు. కుటుంబ వ్యవస్థ భారత్‌లో బలంగా ఉందన్న ముఖ్యమంత్రి ప్రతీ ఇంటినీ జియో ట్యాగింగ్ చేయడంతో పాటు ప్రతీ వ్యక్తిని అనుసంధానం చేస్తున్నామని తెలిపారు స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047 ద్వారా రాష్ట్ర ప్రగతికి ప్రణాళికలు చేశామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తి, వారి కుటుంబం అన్న స్థాయిలో పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. సామాజిక సంక్షేమం కోసం పెన్షన్లు పెంచి ఇస్తున్నామని గుర్తు చేసారు. కుటుంబ వ్యవస్థ భారత్‌లో బలంగా ఉందన్న ముఖ్యమంత్రి ప్రతీ ఇంటినీ జియో ట్యాగింగ్ చేయడంతో పాటు ప్రతీ వ్యక్తిని అనుసంధానం చేస్తున్నామని తెలిపారు.ప్రతీ వ్యక్తి , కుటుంబం, సమాజం ఆనందంగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. అందుకే పి4 విధానం అమలు చేయాలని నిర్ణయించామన్నారు. పి4 ఒక గేమ్ ఛేంజర్ అవుతోందని పేర్కొన్నారు. గతంలో పి3 సంపద సృష్టికి ఉపయోగపడిందని గుర్తు చేసారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగిందన్నారు. ప్రతీ అంశంలోనూ ప్రజలను భాగస్వాములను చేస్తామని తెలిపారు.

స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌కు 16 లక్షల మంది స్పందించారని జాతీయ విజన్ డాక్యుమెంట్‌కు కూడా అన్ని స్పందనలు రాలేదన్నారు. దాని ఆధారంగానే 10 సూత్రాలు రూపొందించామని తెలిపారు. ఎపికి పోలవరం జీవనాడి అని.. కానీ వైసీపీ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని మండిపడ్డారు. గత పాలకులు రాష్ట్రంలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో వైసీపీ హయాంలో వ్యవస్థలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. రాష్ట్రానికి రావాలంటే భయపడ్డారన్నారు. పారిశ్రామిక వేత్తలను కూడా భయపెట్టారని తెలిపారు. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచుతామని.. ఆదాయం పెరిగితే పేదవాళ్లకు సంక్షేమ పథకాలను అమలు చేసి పెద్దవాళ్లను పైకి తీసుకురావచ్చని చెప్పుకొచ్చారు. అప్పట్లో ఆర్థిక సంస్కరణలు ఫలితాలను ఇచ్చాయన్నారు. తాను వాటిని మనసా వాచా నమ్మానన్నారు. విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి వెలుగులు పెంచానని.. కానీ తాను అధికారాన్ని కోల్పోయానని తెలిపారు. ఐటీని తీసుకువచ్చానని.. ఈరోజు ఐటీ అనేక కుటుంబాల్లో జీవనోపాధి కలిపించిందన్నారు. హైదరాబాద్.. ఇండియాలో నెంబర్ 1 అయ్యి తెలంగాణకు బ్యాక్ బోన్‌గా మారిందని.. తెలంగాణకు హైదరాబాద్ ద్వారా అత్యధిక తలసరి ఆదాయం వస్తుందన్నారు. ఐటీ తిండి పెడుతుందా అని చాలా మంది ఎగతాళి చేశారని.. ఐటీ ఇప్పుడు ఎక్కడికో తీసుకెళ్తోందన్నారు. ఆర్థిక సంస్కరణలు అప్పట్లో వేరే మార్గం లేకుండా చేశారని.. అయితే రెండో తరం సంస్కరణలను తాను మొదలుపెట్టినట్లు తెలిపారు. పవర్ సెక్టార్ రిఫార్మ్స్, విమానాశ్రయాలకు ఓపెన్ స్కై పాలసీ, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, రోడ్లకు శ్రీకారం చుట్టామన్నారు. నెల్లూరు నుంచి చెన్నైకి తరువాత గోల్డెన్ క్వార్డలైటర్‌లు వచ్చాయని... సంపద వచ్చింది ఆదాయం పెరిగిందని తెలిపారు. నేను పెన్షన్ పెంచాను.. దీని వలన వారిని చూసేందుకు పిల్లలు ముందుకు వస్తున్నారు. మనుషులను మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు. కుటుంబ సభ్యులను అందరినీ కనెక్ట్ చేస్తున్నాను. ఇల్లు అన్నింటికీ జియో ట్యాగింగ్ చేయిస్తున్నాను. ఎందుకంటే ఇవన్నీ కూడా ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసమే. పి4 అనేది ఒక గేమ్ చేంజర్‌గా మారుతుంది. సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన వారు అట్టడుగు స్థాయి ఉన్నవారిని పైకి తీసుకురావాల్సి ఉంటుంది. ఇందుకోసం జీఎస్‌డీపీ ముఖ్యం. నేను అనుకున్న లక్ష్యానికి భవిష్యత్తులో రీచ్ అవుతాము. మేము తయారు చేసిన విజన్ డాక్యుమెంట్‌పై 16 లక్షల మంది తమ అభిప్రాయాలను ఇచ్చారు. చివరకు కేంద్రం వికసిత భారత్‌కు కూడా అన్ని అభిప్రాయాలు రాలేదు అని ముఖ్యమంత్రి అన్నారు.

తలసరి ఆదాయం 58 లక్షల కోట్ల మేర పెరిగే అవకాశం ఉంది. ప్రజలకు ఇవన్నీ అర్థం కాకపోయినా వారి జీవన ప్రమాణాలతో ముడిపడి ఉన్న అంశం ఇది అని సిఎం పేర్కొన్నారు. ప్రస్తుతం జీఎస్డీపీ రూ. 16,06,109 కోట్లుగా ఉంది.. 12.94 శాతం వృద్ధిరేటు ఉంది. 2014-19 మధ్య 13.5 శాతం వృద్ధి రేటు నమోదు అయ్యింది. 2019-24 మధ్య అది 10.93 శాతానికి మాత్రమే పరిమితం అయిందని సిఎం చంద్రబాబు తెలిపారు. జాతీయ వృద్ధి రేటుతో పోలిస్తే ఎపి వృద్ధి రేటు 2.8 శాతం ఎక్కువగా నమోదు అయిందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రస్తుత ధరల ప్రకారం 3,169 డాలర్ల తలసరి ఆదాయం ఉందని చెప్పారు. ప్రస్తుత ధరల్లో 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.2,68,653 తలసరి ఆదాయం నమోదు అయిందన్నారు. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో 15.86 వృద్ధి నమోదు అయ్యింది. ఆక్వా కల్చర్ రంగంలోనూ ఎక్కువ వృద్ధి నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. దేశంలో జనాభా తగ్గుతోంది. సౌత్ ఇండియా జనాభాలో డేంజర్ జోన్‌లో ఉంది. సంపద కాదు జనాభాను కూడా సృష్టించాలన్నారు. సంపదతో పాటు జనాభా సృష్టి జరగాలని సీఎం పేర్కొన్నారు.

# భారీ ప్యాకేజి!

>> ర్థ్యాన్ని పెంచి, అంతర్జాతీయ మార్కెట్లో నాణ్యమైన ఉక్కును ఎగుమతి చేయాలనే లక్ష్యం ఉంది. ఇప్పటికే సిఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ అయ్యి, స్టీల్ ప్లాంట్‌కు ఆర్థిక సహాయం కోరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం శుక్రవారం అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది. అయితే, కార్మిక సంఘాలు, స్థానిక ప్రజలు ఈ ప్యాకేజీపై మిశ్రమ స్పందన వ్యక్తం చేస్తున్నారు. ప్లాంట్‌కు ఇది కొత్త ఊపిరి ఇస్తుందనేవారి కంటే, దీని వల్ల ప్రైవేటీకరణకు మార్గం సుగమమవుతుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నవారూ ఉన్నారు. ప్రధాని మోదీ విశాఖపట్నం పర్యటన సందర్భంగా ఈ ప్యాకేజీపై స్పష్టత రానున్నట్టు సమాచారం. ఈ నిర్ణయం ప్లాంట్ భవిష్యత్తుపై ఎంతవరకు ప్రభావం చూపుతుందో వేచి చూడాలి. దీనిపై స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకుడు అయోధ్య రామ్ మాట్లాడుతూ, విశాఖ స్టీల్ ప్లాంటుకు ఆర్థిక సహకారం కాకుండా సేయిల్‌లో విలీనం చేయటం ఒకటే మార్గమని అన్నారు.

# కృష్ణా జలాల పంపిణీలో ఎపికి ఊరట

**విజయవాడ.జనవరి16.ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా నదీ జలాల పంపిణీ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. నీటి వాటాల పంపిణీపై కృష్ణా నదీ జలాల ట్రైబ్యునల్‌లో ఉపశమనం లభించింది. ఈ విషయంలో ఎపి వాద నలతో ట్రిబ్యునల్ ఏకీభవించింది. 2023 ఆర్డినెన్స్ ప్రకారం నీటి కేటాయింపులపై.. విడివిడిగా వాదనలు వినేందుకు ట్రిబ్యునల్ సమ్మతి తెలిపింది. ఫిబ్రవరి 19, 20, 21 తేదీల్లో మూడు రోజులపాటు.. రాష్ట్ర వాదనలు వినేందుకు ట్రిబ్యునల్ అంగీకారం తెలిపింది.

తొలుత విభజన చట్టంలోని సెక్షన్ 89 మేరకు.. ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులపై వాదనలు వినిపించారు. 811 టిఎంసిల్లో ఎపి వాటా 512 టిఎంసిలను కొనసాగించాలన్న ఎపి వాదనలు వినేందుకు ట్రిబ్యునల్ అనుమతి ఇచ్చింది. అయితే, ఈ మొత్తం నీటిలో తెలంగాణకు 299 టిఎంసిలు మాత్రమే దక్కుతాయని ఎపి వాదనలు వినిపించ నుంది.



న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ వద్ద సింగపూర్ అధ్యక్షుడు షణ్ముగరత్నం దంపతులకు స్వాగతం పలుకుతున్న రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ

# భారీ ఎన్‌కౌంటర్

## 19 మంది మృతి మృతుల్లో పలువురు మావోయిస్టు అగ్రనేతలు

**చర్ల, జనవరి16, ప్రభాతవార్త :** తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లా పూజారికాంకేర్ అటవీ ప్రాంతంలో గురువారం మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య హోరాహోరీ ఎదురుకాల్పులు జరిగాయి.ఈ ఎదురుకాల్పుల్లో 19 మంది మావోయిస్టులు మృతిచెందారు. తెలంగాణ సరిహద్దుకు కూత వేటు దూరంలో ఉన్న పూజారి కాంకేర్ అటవి ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న పక్కా సమాచారంతో చత్తీస్‌గఢ్ చెందిన డిఆర్జీ ఎస్టీఫ్ సిఆర్‌పిఎఫ్ కోబ్రా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో మావోయిస్టుల రహస్య ప్రాంతాన్ని చుట్టు ముట్టిన బలగాలు వారి రాకను గమనించిన మావోలు తప్పించుకునే క్రమంలో భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు.దీంతో భద్రతా బలగాలు సైతం కాల్పులకు దిగారు.ఇరువురి మధ్య హోరాహోరీగా జరిగిన ఎదురుకాల్పుల్లో 19 మంది మావోయిస్టులు మృతిచెందగా మరి కొంత మంది గాయాలపాలైనట్లు తెలిసింది. గడిచిన నెలరోజుల వ్యవధిలో వరుసగా ఎన్ కౌంటర్లు చోటుచేసుకున్నాయి. ఏడాది కాలంలో భద్రతా బలగాలు జరిపిన దాడిలో సుమారు 220 మావోయిస్టులు మృతిచెందగా అనేక మంది లొంగిపోయారు. మావోయిజాకన్ని రెండేళ్లలో కూకటివేళ్లతో పెకిలి స్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చత్తీస్‌గఢ్ ముఖ్య మంత్రి విష్ణుదేవ్ సాయి ప్రకటించిన విధంగానే భద్రతా బలగాలు దండకారణ్యాన్ని జల్లెడ పడుతున్నాయి.ఏడాది కాలంగా మావోయిస్టు లపై పట్టు సాదిస్తున్న బలగాలను ఎలాగైనా ఎదురుదెబ్బ తియ్యాలని భావించిన మావోలు ఐఇడి పేల్చి తొమ్మది మందిని హతమర్చారు.ఈ ఘటనలో ఎనిమిది మంది డిఆర్జీ బలగాలతో పాటు వాహన డ్రైవర్ మృతిచెందిన సంఘటన తెలిసిందే. మావోయిస్టు చర్యలకు ధీటుగా బదులిస్తామని చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి ప్రకటిం చిన పదిరోజుల్లోనే పూజర్ కాంకేర్ అటవి ప్రాంతంలో గురువారం జరిగిన ఎదురు కాల్పుల్లో 19 మందిని హతమర్చడం తీవ్ర చర్చంశనీయాంశం అయ్యింది.



# రేపు, ఎల్లుండి రాష్ట్రంలో అమిత్‌షా పర్యటన

**విజయవాడ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రెండు రోజుల పర్యటించను న్నారు. ఈ నిమిత్తం ఈ నెల 18వ తేదీన ఆయన విజయవాడ (గన్నవరం) విమానాశ్ర యానికి రాబోతున్నారని గురువారం బిజెపి ప్రకటించింది. ఈ పర్యటనలో భాగంగా అమిత్ షా 18వ తేదీ రాత్రి ఢిల్లీ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకోను న్నారు. ఆ రోజు రాత్రి ఉండవల్లిలోని సిఎం చంద్రబాబు నివాసంలో భేటీ అవుతారని.. అనంతరం విజయవాడలోని హోటల్లో బస చేయనున్నారు. 19వ తేదిన కృష్ణా జిల్లా, గన్నవరం సమీపంలో నిర్మించిన ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడిఎం ప్రాంగణాలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు.

# పాకల సముద్రతీరంలో విషాదం

## సముద్ర స్నానానికి వెళ్లి ముగ్గురు మృతి

## ఒకరు గల్లంతు, ఒకరిని కాపాడిన మత్స్యకారులు

**సింగరాయకొండ,జనవరి 16,ప్రభాతవార్త:** సరదాగా స్నానం చేసేందుకు వెళ్లి ముగ్గురు మృతి చెంది ఒకరు గల్లంతై, ఒకరిని కాపాడిన సంఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు, మెరైన్ పోలీసులు తెలిసిన వివరాల మేరకు పొన్నలూరు మండలం , తిమ్మపాలెం గ్రామం శివన్న పాలెంకి చెందిన నోసిన జెస్సికా (15),నోసిన మాధవ (25),నెల్లూరు జిల్లా కందుకూరు మండలంకు చెందిన కల్లగుంటకు చెందిన కొండాబత్తిన యామిని (16)తో కలిసి సంక్రాంతి సంబరాలను ఘనంగా ముగించుకొని గురువారం ఉదయం సింగరాయకొండ మండల పరిధిలోని పాకల సముద్ర తీరంలో సముద్ర స్నానానికి బయలుదేరి వెళ్లారు. ఈ క్రమంలో సముద్రంలో అలలు తాకిడితో ఉత్సాహంగా మునిగే సమయంలో అలల ఉధృతి ఎక్కువ కావడంతో నలుగురు గల్లంతయ్యారు. వీరిలో ఒకరిని స్థానిక మత్స్యకారులు సహాయంతో కాపాడారు. వీరిలో ఇద్దరు మహిళలు,ఒక యువకుడి మృతదేహాలు ఒడ్డుకు చేరాయి. వీరిలో గల్లంతైన ఇంకో యువకుడు సింగరాయకొండ వడ్డిపాలెంకి చెందిన తమ్మిశెట్టి పవన్‌కకుమార్‌గా గుర్తించారు. ఈ గల్లంతైన యువకుడు కోసం మెరైన్ పోలీసులు స్థానిక మత్స్యకారుల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. మృతి చెందిన వారిలో పొన్నలూరు మండలం తిమ్మపాలెం పంచాయతీకి చెందిన జెస్సిక, నోసిన మాధవ, కొండాబత్తిన యామిని ఈ ముగ్గురుని ఒడ్డుకు చేర్చారు. ఈ ముగ్గురు ఒకే కుటుంబానికి చెందిన బంధువులుగా గుర్తించారు. సమాచారం తెలుసుకున్న సిఐ హాజరత్తయ్య సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి తక్షణ చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన ముగ్గురును పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. సముద్రంలో గల్లంతైన తమ్మిశెట్టి పవన్‌కుమార్ కుటుంబ సభ్యులు హైదరాబాదులో నివాసం ఉంటారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సింగరాయకొండ పట్టణానికి వచ్చారు. తమ్మిశెట్టి అంకమ్మకు ఒక్కగానొక్క కుమారుడు పవన్‌కుమార్‌కు ఇటీవల ఉద్యోగం కూడా వచ్చిందని ఒక్కగానొక్క కుమారుడు సముద్రంలో గల్లంతు కావడంతో బోరున విలపిస్తున్నారు.

# కేంద్రం గ్రీన్‌సిగ్నల్

>> ఛైర్మన్‌ను త్వరలోనే నియమిస్తామన్నారు. ఈ కమిషన్ వచ్చే యేడాది అంటే 2026 నాటికి తన నివేదికను సమర్పిస్తుందని తెలిపారు.

**2016లో అమల్లోకి వచ్చిన 7వ వేతన సంఘం..**

పే కమిషన్ చరిత్రను పరిశీలిస్తే.. 7వ వేతన సంఘం కంటే ముందు ప్రతి 10 సంవతర్సాలకు ఒకసారి 4వ,5వ, 6వ వేతన కమిషన్‌ల కాలవ్యవధి సమానంగా 10 సంవత్సరాలు ఉండేది. ప్రస్తుతం అమలులో ఉన్న 7వ వేతన సంఘం.. 2016లో అమలులోకి వచ్చింది. 2025 డిసెంబరుతో 10 సంవత్సరాలు పూర్తవుతుంది. అయితే ఈ గడువు కంటే ముందే.. ప్రభుత్వం ఎనిమిదో వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది.

**కొత్త పే కమిషన్‌లో కనీస వేతనం ఎంత..?**

8వ వేతన సంఘం అమల్లోకి వచ్చిన తర్వాత కేంద్ర ఉద్యోగుల జీతాలు భారీగా పెరిగే అకాశం ఉంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ కనీసం 2.86గా నిర్ణయించే అవకాశం ఉంటుందట. ఇదే జరిగితే, ఉద్యోగులు కనీస బేసిక్ జీతంలో పెరుగుదల భారీగా ఉంటుంది. అంటే కనీసం.. రూ. 51,480 ఉండొచ్చు. ప్రస్తుతం కనీస మూల వేతనం రూ. 18,000 ఉంది. దీంతోపాటు.. పెన్షనర్ల కనీస పెన్షన్ ప్రస్తుతం ఉన్న రూ. 9,000 నుంచి రూ. 25,740 కి పెరిగే అవకాశం ఉంది. కేంద్ర ఉద్యోగుల వేతనాన్ని నిర్ణయించడంలో ఈ ఫిట్‌మెంట్ అంశం కీలక పోషిస్తుండడం గమనార్హం. 7వ వేతన సంఘం లెక్కలను పరిశీలిస్తే, ఉద్యోగులకు అందే అన్ని అలవెన్సులు కాకుండా బేసిక్ జీతం, ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ ఆధారంగా వారికి అందే మొత్తం జీతం నిర్ణయించబడుతుంది.

**7వ వేతన సంఘం అమలు వల్లే..**

2016 జనవరి నుంచి నరేంద్రమోడీ నేతృత్వంలోని ప్రభుత్వం 6వ వేతన సంఘం సిఫార్సులకు బదులు 7వ వేతన సంఘం సిఫారసులను అమలులోకి తెచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులకు 7వ వేతన సంఘం కింద 2.57 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ వర్తించబడింది. ఫలితంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల బేసిక్ శాలరీ 2.57తో గుణించబడుతుంది. ఇది ఉద్యోగుల ప్రాథమిక వేతనంలో 2.57 శాతం పెరుగుదలకు సమానం. మునుపటి పే కమిషన్‌లో ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 1.86. ఇది ప్రభుత్వ ఉద్యోగుల మూల వేతనంలో 1.86 శాతం పెరుగుదల ఉంది.

# అనుసంధానం సక్సెస్

>> చేపట్టిన నారాయణన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగింది. బుధవారం 3985 కోట్ల రూపాయలను శ్రీహరికోటలో మూడవ లాంచ్ ప్యాడ్‌కు కేటాయిస్తున్నట్లు కేంద్ర క్యాబినేట్ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టుతో భవిష్యత్‌లో అతి పెద్ద ఉపగ్రహాలను మన రాకెట్ల ద్వారా ప్రయోగించడానికి ఉపయోగం ఏర్పడుతుంది. ఇప్పటికే ఇక్కడ రెండు లాంచ్ ప్యాడ్లు ఉన్నాయి. భవిష్యత్ అవసరాల కోసం మూడవది ఏర్పాటు చేస్తున్నారు. సూళ్లూరుపేట, శ్రీహరికోటతో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇప్పటి నెల్లూరు, తిరుపతి జిల్లాలకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని, భారీ ప్రాజెక్టులు వస్తాయని నమ్ముతున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలోని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌లో రూ.3,985 కోట్ల పెట్టుబడితో మూడో లాంచ్ ప్యాడ్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. అంతరిక్ష మౌలిక సదుపాయాల్లో దేశానికి ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. మొదటి, రెండో లాంచ్ ప్యాడ్లను పరిశీలిస్తే, ఈ రెండింటి కంటే ఇది చాలా ఎక్కువ సామర్థ్యాన్ని కలిగి ఉంది. కొత్త లాంచ్ ప్యాడ్ ఇస్రో నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికల్స్ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీహరికోటలో ప్రయోగ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం, రెండో లాంచ్ ప్యాడ్‌కు బ్యాకప్‌గా పనిచేయడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఈ కొత్త లాంచ్ ప్యాడ్ భవిష్యత్తులో భారత మానవ అంతరిక్ష యాత్రలకు ఇస్రో సామర్థ్యాన్ని పెంచుతుందని, నాలుగేళ్లలో ఇది పూర్తవుతుందని ప్రభుత్వ ప్రకటన తెలిపింది. మూడో లాంచ్ ప్యాడ్ కేవలం నెక్ట్స్ జనరేషన్ లాంచ్ వెహికల్ (ఎన్‌జిఎల్‌వి) మాత్రమే కాకుండా సెమీ క్రయోజనిక్ స్టేజ్‌తో లాంచ్ వెహికల్ మార్క్ 3 (ఎల్వీఎం3) వాహనాలకు, అలాగే ఎన్జీఎల్వీ యొక్క స్కేల్‌అప్ కాన్ఫిగరేషన్లను సపోర్ట్ చేసేలా డిజైన్ చేయబడుతుంది. ఈ ప్రాజెక్టులో విస్తృతమైన పరిశ్రమ భాగస్వామ్యం ఉంటుంది. మునుపటి లాంచ్ ప్యాడ్లను ఏర్పాటు చేయడంలో ఇస్రో అనుభవాన్ని ఉపయోగించడం, ఇప్పటికే ఉన్న లాంచ్ కాంప్లెక్స్ సౌకర్యాలను గరిష్టంగా ఉపయోగించడం కూడా ఇందులో భాగం. ఇస్రో స్పాడెక్స్ మిషన్ ఇస్రో తన స్పేస్ డాకింగ్ ఎక్స్ పెరిమెంట్ (స్పాడెక్స్)లో భాగంగా ఉపగ్రహాల డాకింగ్‌ను విజయవంతంగా నిర్వహించింది. డాకింగ్ తరువాత రెండు ఉపగ్రహాలను నియంత్రించడం విజయవంతమైందని సంస్థ ధృవీకరించింది. అంతరిక్ష చరిత్రలో భారత్ పేరు మార్మోగిపోయింది. గుడ్ మార్నింగ్ ఇండియా ఇస్రో స్పాడెక్స్ మిషన్ చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. ఈ క్షణాన్ని చూసినందుకు గర్వంగా ఉంది అని ఎక్స్‌లో ఇస్రో తెలిపింది. దీంతో అమెరికా, రష్యా, చైనా తర్వాత శాటిలైట్ డాకింగ్ ను విజయవంతంగా నిర్వహించిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. శాటిలైట్ డాకింగ్ పీఎస్ఎల్వీ ద్వారా ప్రయోగించిన రెండు చిన్న వ్యోమనౌకలను ఉపయోగించి స్పేస్ డాకింగ్‌ను పూర్తి చేసింది. అత్యంత తక్కువ ఖర్చుతో కూడిన సాంకేతిక ప్రదర్శన స్పాడెక్స్ మిషన్ అని ఇస్రో తెలిపింది. అంతరిక్షంలో భాగస్వామ్య లక్ష్యాలను సాధించడానికి బహుళ రాకెట్ ప్రయోగాలు అవసరమయ్యే మిషన్లకు డాకింగ్ టెక్నాలజీ కీలకం. అంతకు ముందు జనవరి 12న ఇస్రో రెండు వ్యోమనౌకలను ఒకదానికొకటి మూడు మీటర్ల దూరంలోకి తీసుకువచ్చి సురక్షిత దూరానికి తరలించే ప్రయోగాన్ని నిర్వహించింది. ఇస్రో 2024 డిసెంబర్ 30న స్పాడెక్స్ మిషన్ను ప్రయోగించింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి 24 పేలోడ్లతో ఎస్డీఎక్స్01 (ఛేజర్), ఎస్డీఎక్స్ 02 (టార్గెట్) అనే రెండు చిన్న ఉపగ్రహాలను మోసుకెళ్లిన పీఎస్ఎల్వీ సీ60 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. నింగిలోకి దూసుకెళ్లిన 15 నిమిషాల తర్వాత 220 కిలోల బరువున్న రెండు వ్యోమనౌకలను ప్రణాళిక ప్రకారం 475 కిలోమీటర్ల వృత్తాకార కక్ష్యలో ప్రవేశపెట్టారు.

**ఇస్రో సరికొత్త రికార్డు**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో నూతన ఏడాది ప్రారంభంలోనే మరో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇటీవల నింగిలోకి పంపిన రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసింది ఇస్రో. ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి అయినట్లు ఇస్రో ఈరోజు (గురువారం) ఎక్స్ వేదికగా వెల్లడించింది. గత డిసెంబర్ 30న షార్ నుంచి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సీ 60 పీఎస్ఎల్వీలో జంట ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపించింది. ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ బయలుదేరిన 15 గంటల 9 నిమిషాలకు స్పేడెక్స్ 1బీ, 15 గంటల12 నిమిషాలకు స్పేడెక్స్ 1ఏ రాకెట్ నుంచి విడిపోయాయి. ఆ తరువాత వీటి డాకింగ్ కోసం మూడు సార్లు ప్రయత్నించగా పలు కారణాల వల్ల ఇది వాయిదా పడుతూ వచ్చింది. చివరకు గురువారం వీటి అనుసంధాన ప్రక్రియను చేపట్టారు. ఈ క్రమంలోనే రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 15 మీటర్ల నుంచి 3 మీటర్లకు తీసుకువచ్చారు. అక్కడ ఉపగ్రహాలను హోల్డ్ చేసి డాకింగ్‌ను మొదలుపెట్టారు. ఇది విజయవంతం అయినట్లు ఇస్రో తమ పోస్టులో తెలియజేసింది. దీని కోసం శ్రమించిన సాంకేతిక బృందానికి, యావత్ భారతీయులకు అభినందనలు తెలిపింది. ఇప్పటి వరకు చైనా, రష్యా, అమెరికా మాత్రమే అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేస్తున్నాయి. ఈ ప్రయోగంతో ఈ తరహా సాంకేతికతలో భారత్ కూడా వాటి సరసన చేరింది. మొత్తానికి ఇస్రో మరో మైలురాయి చేరింది. రెండు ఉపగ్రహాలను సాంకేతికంగా అనుసంధానం చేసే వరుసలో భారత్ చేరింది. అంతరిక్షంలో స్పేడెక్స్ డాకింగ్ అనేది శాస్త్ర, సాంకేతికపరంగా చాలా క్లిష్టమని చెప్పుకోవచ్చు. కానీ ఇస్రో మాత్రం స్పేడెక్స్ డాకింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసి అంతరిక్షంలో రెండు శాటిలైట్స్‌ను దగ్గరకు చేర్చి మరోసారి ప్రపంచ దేశాలకు భారత్ సత్తా ఏంటో చూపించింది. చైనా, రష్యా, అమెరికా సరసన భారత్‌ను చేర్చడం గర్వకారణం. దాదాపు వందకిలోల మీటర్ల వేగాన్ని ఒక్కసారిగా 0.013 కిలోమీటర్ల వేగానికి తగ్గించి అనుసంధానం చేయాల్సి ఉంటుంది. 220 కేజీల బరువున్న ఒక్కో శాటిలైట్‌ను ఒక్కచోటకు చేర్చి కలిపారు. రెండు ఉపగ్రహాలను ఒకదగ్గరకు చేర్చడంలో ఇస్రో సక్సెస్ అవడంతో ఇస్రోలో సంబరాలు చేసుకుంటున్నారు. గగనంలో అద్భుత ప్రయోగం విజయవంతం కావడం, మరోపక్క కేంద్రం మూడవ లాంచ్ ప్యాడ్‌కు ఆమోదం తెలపడం ఇస్రో చరిత్రలో మరుపురాని ఘటనలుగా శాస్త్రవేత్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు మంత్రివర్గ సమావేశం

>> ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తారని అంతా భావించారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఏ పండుగ వచ్చినా ఎపిలో మహిళలు ఆశగా ఎదురు చూస్తూనే ఉన్నారు. ఈ సంక్రాంతికి మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం అందిస్తారని భావించినప్పటికీ సంక్రాంతికి కూడా ఈ పథకాన్ని అందించలేకపోయారు.

ఇప్పుడు ప్రజలు ఉగాది పైన ఆశలు పెట్టుకున్న వేళ శుక్రవారం జరగనున్న క్యాబినెట్ భేటీలో ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం పైన చర్చ జరపనున్నారు. ఇది మాత్రమే కాకుండా రైతు భరోసా హామీలు, పలు కంపెనీలకు భూ కేటాయింపులు, వైన్ షాపుల్లో 10శాతం గీత కార్మికులకు కేటాయించటం తదితర అంశాల పైన కూడా క్యాబినెట్ భేటీలో చర్చించనున్నారు.

తెలంగాణ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు పైన అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న వేళ ఈ విషయం పైన కూడా క్యాబినెట్ భేటీలో మంత్రులు చర్చించనున్నారు. ఇక ఇదే సమయంలో వాలంటీర్ల వ్యవస్థను ఏపీ ప్రభుత్వం పక్కన పెట్టడంతో రేపు వాలంటీర్లు అమరావతిలో జరిగే ఏపీ క్యాబినెట్ భేటీకి వెళ్లి సీఎం చంద్రబాబు నాయుడుకు వినతిపత్రం కూడా ఇవ్వాలని నిర్ణయించారు.

## వారం - వర్జ్యం

తేది : 17-01-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
చవితి తె.5.31
మఖ మ.12.44
వర్జ్యం : రా.9.26-11.10
దు.ఉ.9.03-9.48, 2) మ.12.47-1.32
శుభసమయం: ఉ.7.00-8.00
మ.4.50-5.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. వివాదాలకు దూరంగా వుండండి. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**వృషభం:** కోర్టుకు సంబంధిత విషయాలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. గృహం కొనుగోలు యత్నాలు.

**మిథునం:** కొత్త వ్యాపారాలను ప్రారంభించానికి గాను కావలసిన వనరులను సమకూర్చుకొనే యత్నాలను ప్రారంభిస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కోపతాపాలకు దూరంగా వుండండి.

**సింహం:** మనోనిబ్బరంతో ముందడుగు వేసి ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు.

**కన్య :** బంధుమిత్రుల సలహాలు తీసుకొంటారు. ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి. వాహనయోగం.

**తుల :** కుటుంబసభ్యుల సహాయ సహకారాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో మార్పులు వుంటాయి

**వృశ్చికం:** పొగడ్తలకు లొంగిపోతారు. వాటి వెనుక దాగి ఉన్న లోగుట్టును పసిగట్టరు. సోదరుల కలయిక.

**ధనుస్సు:** విద్యా వాణిజ్యరంగములలో ప్రోత్సాహకర వాతావరణము నెలకొంటుంది. మానసిక ప్రశాంతత.

**మకరం:** అతిథి మర్యాదలకు అధికంగా ఖర్చు చేస్తారు. గృహం, వాహనాలు కొనుగోలు యత్నాలు.

**కుంభం:** పిల్లలకు వివాహ విషయముల ప్రస్తావన వస్తుంది. రహస్య సమాచారము తెలుస్తుంది.

**మీనం :** తత్ సంబంధీకుల స్వతంత్ర నిర్ణయములు ఇబ్బందిని కలిగించవచ్చును.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## మౌంట్ అబూలో జర్నలిస్టుల జాతీయ మహాసభలు..

**విజయవాడ జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి:** పెన్ జాతీయ సంఘం నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ న్యూఢిల్లీ సంఘ జాతీయ మహాసభలు రాజస్థాన్ స్టేట్, మౌంట్ అబూలో నిర్వహిస్తున్నట్లు ఎన్ యు జే (న్యూఢిల్లీ) కార్యదర్శి బడే ప్రభాకర్ తెలిపారు. ఫిబ్రవరి నెల 16 నుంచి 18 వరకు 3 రోజులపాటు జరిగే ఈ సమావేశాలకు పలువురు కేంద్ర మంత్రులు, రాజస్థాన్ స్టేట్ నేతలు, జాతీయ మీడియా ప్రతినిధులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున పాత్రికేయులు పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రయాణానికి సంబంధించి ఫ్లైట్/ట్రైన్ టిక్కెట్లు ముందుగా రిజర్వేషన్ చేసుకోవలసి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఆ సభలకు విచ్చేసి ప్రింట్అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంఘ సభ్యులు తమ పేర్లను రెండు రోజుల్లో నమోదు చేసుకోవలసినదిగా ప్రభాకర్ పేర్కొన్నారు. వివరాలకు పెన్ సంఘ నేతలను సంప్రదించ వచ్చన్నారు. సమావేశాలు అనంతరం పర్యాటక ప్రదేశాల సందర్శన ఉంటుందన్నారు. సమావేశాలకు రాదలుచుకున్న సభ్యులు వెంటనే స్పందించి వివరాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## కొల్లేరు సరస్సు సరిహద్దుల వ్యవహారం..

### సుప్రీంకోర్టులో విచారణ..



**విజయవాడ జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి:** కొల్లేరు సరస్సు సరిహద్దుల వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. గత ఏడాది డిసెంబర్‌లో విచారణ తరువాత చేపట్టిన కార్యాచరణను ఏపీ రాష్ట్ర ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చింది. సరిహద్దులను వచ్చే మూడు నెలల్లో ఖరారు చేయనున్నాట్లు కోర్టుకు చెప్పింది. గత ఏడాది అక్టోబర్ నుంచి ఇప్పటివరకు సుమారు 5 వేల ఎకరాల్లో ఆక్రమణలు తొలగించినట్లు పేర్కొంది. మిగిలిన ఆక్రమణలు కూడా తొలగించే పనిలో ఉన్నట్లు చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అఫిడవిట్‌ని పరిశీలించిన సుప్రీంకోర్టు తదుపరి నివేదిక దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం మార్చి 19కి వాయిదా వేసింది. అప్పటి లోపు మిగిలిన వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## టోకెన్ కోసం క్యూలైన్‌లో దివ్యాంగురాలు ఇబ్బంది

**- ప్రత్యేకలైన్‌లో అనుమతించని టిటిడి సెక్యూరిటీ**



**తిరుమల,జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** రండి... రండి పదిరోజుల వైకుంఠద్వార దర్శనం చేసుకోండి...సామాన్యభక్తులకు సకల సౌకర్యాలు కల్పించాం...ఆఫ్‌లైన్‌లో టిటిడి అన్ని వస తులతో టోకెన్లు అందిస్తున్నామంటూ ప్రకటనలు చేసినా క్రిందిస్థాయిలో టిటిడి సెక్యూరిటీ సిబ్బంది అమలుచేయడంలో విఫలమయ్యారు. ఇందుకు నిదర్శనంగా వైకుంఠద్వారదర్శన టోకెన్లకోసం వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేక క్యూలైన్‌లో అనుమతించాల్సి ఉన్నా తిరుపతి శ్రీనివాసంలోని టిటిడి సెక్యూరిటీ వారిని ఏమాత్రం ప్రత్యేక లైన్‌లో అనుమతించక సాధారణలైన్‌లోనే రావాలని చెప్పడంతో దివ్యాంగురాలు కుటుంబం చేసేది లేక అవస్థలు పడాల్సి వచ్చింది. చివరిరోజులుగా వైకుంఠద్వార దర్శనాలకు 18,19వతేదీ టోకెన్లు అందుకునేందుకు గురువారం భక్తులు అనూహ్యంగా శ్రీనివాసం కౌంటర్ల వద్దకు వచ్చారు. ఇక్కడ సెక్యూరిటీ సిబ్బంది బెంగుళూరునుండి వచ్చిన దివ్యాంగురాలు బృంద కుటుంబసభ్యులను ప్రత్యేకంగా వెలుపలగేట్‌ద్వారా పంపాల్సి ఉన్నా అనుమతించకపోవడం వారి ఆవేదనకు గురయ్యారు. ఇలాంటి ఘటనలు చివరిరోజు టోకెన్లకు భక్తులు భారీగా రావడంతో చవిచూడాల్సి వచ్చింది. కొందరు సెక్యూరిటీ సిబ్బంది టిటిడి ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు, సిబ్బందిని ప్రత్యేకంగా లైన్లలో లోపలకు తీసుకోవడంచ,దివ్యాంగురాలికి అది వర్తించదని చెప్పడం కొసమెరుపు.



## చివరి రెండు రోజుల వైకుంఠద్వార దర్శనాలకు భారీ డిమాండ్

**- ఆఫ్‌లైన్‌లో టోకెన్లకు అనూహ్యంగా పెరిగిన భక్తులు**

**తిరుమల,జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు చివరిరెండురోజులు భక్తుల నుండి భారీగా డిమాండ్ కనిపించింది. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవికాంప్లెక్స్ మూడుప్రాంతాల్లో ఆఫ్‌లైన్‌లో టిటిడి వైకుంఠద్వార దర్శన టోకెన్లు జారీచేస్తున్న విషయం విదితమే. ఒకరోజు ముందు దర్శనటోకెన్లను భక్తులు అందుకునేలా చూస్తున్నారు. ఈనెల 10వతేదీ వేకువజామున వెంకన్న ఆలయంలో ఆగమోక్తంగా తెరచుకున్న వైకుంఠద్వారంలో 10వతేదీ వైకుంఠ ఏకాదశి, 11న ద్వాదశి పర్వదినాలతో బాటు మరో ఎనిమిదిరోజులు ఈ ద్వారాలను తెరచివుంచి భక్తులను అనుమతిస్తున్నారు. వరుసగా నాలుగు రోజులు సెలవులు వచ్చినా 12,13,14,15 తేదీల్లో తిరుమలకు సామాన్యభక్తులు పెద్దగా చేరుకోలేదు. పైగా ఆన్‌లైన్‌లో రోజువారీగా విడుదల చేసి భక్తులు 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు 14వేలు, శ్రీవాణి బ్రేక్ 2వేలు టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో 43వేలవరకు టోకెన్లు పొందిన భక్తులు మాత్రమే ఆలయంలోనికి చేరుకుని వైకుంఠద్వార దర్శనం చేసుకునే వెసలుబాటు కలిగింది. ఇలా గతవారం రోజులు 4.73లక్షలమంది వరకు భక్తులు వైకుంఠద్వార దర్శనాలు చేసుకున్నారు. అయితే చివరగా 18,19వతేదీల్లో రెండురోజులు వైకుంఠద్వార దర్శనాలకు ఆఫ్‌లైన్‌లో టోకెన్లకు భక్తులు అనూహ్యంగా పోటెత్తారు. టిటిడి సమాచారం మేరకు ఒకరోజు ముందు దర్శన టోకెన్లు జారీచేస్తారు. అయితే అనూహ్యంగా భక్తుల రద్దీ పెరగడంతో గురువారం ఉదయం నుండి 18వతేదీకి (9వరోజు వైకుంఠద్వార దర్శనాలు)సంబంధించి టోకెన్లను నిరంతరాయంగా ఏకధాటిగా జారీచేశారు. సాయంత్రం 3.30గంటలవరకు 43వేల టోకెన్లు పూర్తిగా భక్తులు అందుకోవడంతో , ఆ తరువాత నుండి 19వతేదీ చివరిరోజు వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించిన టోకెన్లు జారీ చేశారు. తిరుపతిలోని మూడు ప్రాంతాల్లో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో క్యూలైన్లలో బారులుతీరారు. సమాచారం అందుకున్న టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశాలతో ఏవిఎస్ఒ సతీష్‌కుమార్ శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవికాంప్లెక్స్ కౌంటర్ల వద్దకు చేరుకున్నారు. క్యూలైన్లలో భక్తులు సాఫీగా ముందుకు కదిలేలా, ఎక్కడా తోపులాట జరగకుండా సెక్యూరిటీ సిబ్బందితో నియంత్రించారు. క్యూలైన్ల వద్ద అన్నప్రసాదాలు, తాగునీరు. వైద్యశిబిరాలు కొనసాగించారు. భక్తులు నిరంతరాయంగా శ్రీవారి సేవకులతో సేవలందించారు. కాగా మకరసంక్రాంతి పర్వదినాన శబరిమల అయ్యప్పస్వామి దర్శనం ముగించుకున్న స్వాములు కూడా తిరుమలకు రావడం విశేషం. పెద్దసంఖ్యలో అయ్యప్పస్వాములు తిరుమలకు చేరుకోవడం, గత నాలుగురోజులు భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ పండుగల్లో తెలుగురాష్ట్రాల నుండి ,తమిళనాడు నుండి పెద్దగా భక్తులు రాకపోవడంతో క్యూలైన్లు ఖాళీగా కనిపించాయి. అంతేగాక టోకెన్లు కూడా వచ్చిన భక్తులు వచ్చినట్లే గత మూడురోజులు సంతృప్తిగా అందుకున్నారు. ఒక్కసారిగా గురువారం మధ్యాహ్నానికి తిరుపతిలో టోకెన్లు జారీకేంద్రాల వద్ద భక్తుల సంఖ్య పెరిగింది. మధ్యాహ్నాం 2గంటలకు 18వతేదీ రాత్రి 11గంటల దర్శనం స్లాట్ టోకెన్లు 3వేలు మాత్రమే ఉండటంతో వాటిని జారీచేసేశారు.

## పుణ్యక్షేత్రం సమస్యల వలయంగా మారింది

## ప్రత్యేక నిధులు ఇచ్చి ఆదుకోండి

### సిఎంకు విన్నవించిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,జనవరి 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం సమస్యల వలయంగా మారింది. అభివృద్ధి చేద్దామంటూ మున్సిపాలిటిలో నిధుల్లేదు. దేవస్థానం నిధులు ఉపయోగించటానికి అధికారులు నిబంధనలు వర్తించవంటున్నారు. కాబట్టి శ్రీకాళహస్తి రాజకీయ చరిత్రలో నభూతో అన్నట్లు ప్రజలు తెలుగుదేశం పార్టీకి 43వేల ఓట్లు మెజారిటితో గెలిపించారు. కాబట్టి ప్రత్యేక నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సంక్రాంతి పండగ సంబరాల తరువాత తిరుగుపయనమైన సందర్భంగా మొరబెట్టుకున్నారు. విమానాశ్రయంలో ఎంఎల్ఏ ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రం అందించారు. ముఖ్యంగా రైతులకు ఎంతో మేలు చేకూర్చే గోపాలకృష్ణారెడ్డి కలల రూపం సుమారు లక్ష ఎకరాలకు అదనపు ఆయకట్టు సదుపాయం కల్పించే 'సోమశిల-స్వర్ణముఖి' కాలువకు ఓ వైపు నిధుల కొరత, మరో వైపు భూసమస్య చోటు చేసుకుందని దానిని పరిష్కరించాలన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన రైతులకు సాగునీటితోపాటు తిరుపతి ప్రజలకు మంచినీటి సదుపాయం కల్పించుటకు అవకాశం ఉంటుందని వివరించారు. శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో శివరాత్రిని బ్రహ్మోత్సవాలుగా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో మరో నెల రోజుల్లో శివయ్య పండగ వస్తుంది. కానీ పట్టణ పొలిమేరల్లోని రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఊరందూరులో, బొక్కసం పాళెంలలో దేవాలయాలున్నాయి. అక్కడకు సరైన రోడ్డు మార్గాల్లేవు. అలాగే చరిత్ర ప్రసిద్ధి చెందిన గుడిమల్లం ఆలయం ఉంది.కానీ అక్కడకు తిరుపతి,శ్రీకాళహస్తి నుంచి వెళ్ళటానికి సరైన రోడ్డు మార్గాల్లేవు.కానీ ఆర్అండ్‌బి వద్ద నిధుల్లేవంటున్నారు. కాబట్టి ప్రత్యేక నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అభ్యర్థించారు. కాగా పుణ్యక్షేత్రానికి సోలార్ ప్రాజెక్టును ప్రత్యేక నిధులతో అనుమతించాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అభ్యర్థించారు. ఇక ఇటీవల భారీ వర్షాలకు చెరువులు దెబ్బతిన్నాయి.



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వినతి పత్రం అందిస్తున్న సుధీర్‌రెడ్డి

## తెలుగు రాష్ట్రాల రైల్వే పిసిసిఎంగా రమేష్



**గుంతకల్లు రైల్వే,జనవరి 16,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ రమేష్ బాధ్యతలు చేపట్టారు. ఇండియన్ రైల్వేస్ ట్రాఫిక్ సర్వీస్ 1992బ్యాచ్‌కి చెందిన రమేష్, బ్యాచిలర్ ఆఫ్ సైన్స్, లా(బి.ఎస్‌సి,బి. ఏ.,ఎల్.ఎల్.బి) లలో పట్టభద్రులు, ప్రస్తుత నియామకానికి ముందు ఆయన నైరుతి రైల్వేలో చీఫ్ క్లెయిమ్స్ ఆఫీసర్‌గా విధులను నిర్వర్తించారు. మూడు దశాబ్దాల తన రైల్వే కెరీర్‌లో బెంగళూరు ఆయన డివిజన్‌లో సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, న్యూఢిల్లీలోని రైల్వే మంత్రికి డైరెక్టర్/పబ్లిక్ గ్రీవెన్స్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్/కో-ఆర్డినేషన్, నైరుతి రైల్వేలో చీఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ మేనేజర్, చీఫ్ కమర్షియల్ మేనేజర్, చీఫ్ క్లెయిమ్స్ ఆఫీసర్ వంటి అనేక కీలక పదవులను నిర్వహించారు. ఆయన భారత ప్రభుత్వ జాయింట్ సెక్రటరీగా ఎంపానెల్ చేయబడ్డారు. 2014-2019లో రైల్వే మంత్రి వద్ద ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్/సమన్వయ అధికారిగా పనిచేస్తున్నప్పుడు వ్యయ భాగస్వామ్య ప్రాతిపదికన రైల్వే ప్రాజెక్టులను చేపట్టడానికి భారత రైల్వేలతో ఒక ఏం.ఓ.యు(అవగాహన ఒప్పందం)పై సంతకం చేయడానికి ఆయన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయం చేయడంలో కీలకపాత్ర పోషించారు.

## మళ్లీ రాజుకుంటున్న విశాఖ ఉక్కు ఉద్యమం

### దేశవ్యాప్త ఉద్యమానికి కార్మిక సంఘాల పిలుపు

**విశాఖపట్నం, గాజువాక, జనవరి 16 ప్రభాతవార్త** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు చేసిన వివిధ ఉద్యమాలకు ఉక్కు యాజమాన్యం కానీ కేంద్ర ప్రభుత్వం కానీ స్పందించలేదు. అంతేకాకుండా ఈ నెలాఖరులోగా అధిక సంఖ్యలో ఉద్యోగులకు విఆర్ఎస్ ఇచ్చి బయటకి పంపించడానికి రంగం సిద్ధమైంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ సుమారు 1400 రోజులపాటు కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేసినప్పటికీ, ఉక్కు యాజమాన్యం ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. దీంతో దేశంలోని కార్మిక సంఘాలన్నీ ఏకమై దేశవ్యాప్త ఉద్యమానికి పిలుపునివ్వడం అనూహ్యపరిణామం. స్టీల్ ప్లాంట్ చరిత్రలోనే ఇంత పెద్ద ఉద్యమానికి కార్మిక సంఘాలు పిలుపు ఇచ్చిన దాఖలాలు లేవు. గత నాలుగు నెలలుగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు లేకపోవడంతో పాటు, విఆర్ఎస్ పేరుతో కార్మికులను, ఉద్యోగులను స్టీల్ యాజమాన్యం ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. దీంతో విశాఖ స్టీల్ ప్లాంట్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు దేశంలోని ప్లాంట్ల సంఘాల నాయకులను కూడదీసి దేశవ్యాప్త ఉద్యమానికి సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా సిఐటియు జాతీయ ప్రధానకార్యదర్శి తపన్సేన్ ఆధ్వర్యంలో కోల్కతాలో శుక్రవారం కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తప్పన్ సేన్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పై కేంద్ర ప్రభుత్వంలోని బిజెపి తన నిరంకుశ వైఖరిని అత్యంత వేగంగా అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. అందులో భాగంగానే విశాఖ స్టీల్ ప్లాంట్ లో విఆర్ఎస్ ప్రవేశపెట్టి తద్వారా ప్లాంటును తన తాబేదారులకు కట్టబెట్టే ప్రక్రియను ప్రారంభించిందని ఆయన వివరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగుతూ దీనికి సొంత ఐరన్ ఓర్ గనులను కేటాయించడమే పరిష్కారమని ఆయన అన్నారు. నేడు ప్రభుత్వం ఒరిస్సాలోని సెయిల్ ఐరన్ ఓర్ గనులను అదాని ప్రైవేటు సంస్థకు కేటాయిస్తూ నిర్ణయం చేశారని, దీనిని వ్యతిరేకిస్తూ అక్కడ ఉద్యమం సాగుతోందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. విశాఖ స్టీల్ కార్మికులకు నాలుగు నెలల నుండి జీతాలు చెల్లించకుండా కార్మికుల పై జరుపుతున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమం చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్లో విలీనం చేయాలని, సొంత గనులు కేటాయించాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. కనుక స్టీల్ పరిశ్రమ పట్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఉద్యమాలను మరింత ఉధృతం చేయడానికి దేశవ్యాప్తంగా ఉన్న స్టీల్ కార్మికులు ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ వర్కింగ్ కమిటీ సభ్యుడు మాట్లాడుతూ ఈ సమావేశంలో ఫెడరేషన్ వర్కింగ్ కమిటీ సభ్యులు జె.అయోధ్య రామ్ దేశంలో ఉన్న బొకారో బిలాయి, రూర్కెలా, సేలం, ఇస్కో, దుర్గాపూర్ తదితర స్టీల్ ప్లాంట్ల కార్మిక సంఘాలతో కలిసి దేశవ్యాప్త ఉద్యమానికి పిలుపునిచ్చామని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు గడిచిన నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, ఉద్యోగులను భయపెట్టి బయటకు పంపించాలన్న ఆలోచనలో విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఉందని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు

గడిచిన 40 సంవత్సరాల నుంచి సొంత ఓర్, కోల్ మైన్ లు లేకుండా చేసి కర్మగారాన్ని నష్టాలు బాట పట్టించాలని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ని సెయిల్ లో విలీనం చేస్తే దేశంలోనే ఉత్తమ స్టీల్ ప్లాంట్ గా గుర్తింపు లభిస్తుందని ప్రయోజనం అన్నారు.

## తెలుగు రాష్ట్రాల రైళ్ల నిర్వహణ ప్రధానాధికారిణిగా తొలి తెలుగు మహిళ!

**గుంతకల్లు రైల్వే,జనవరి 16,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో క్షేత్రస్థాయి నుంచి మొదలు జాతీయస్థాయిలో రైల్వే బోర్డుకు మధ్య ప్రధాన సంధానకర్తగా, సమన్వయకర్తగా తెలుగు రాష్ట్రాల నుంచి మొట్టమొదటి మహిళా ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్‌గా తొలి తెలుగు మహిళగా కె పద్మజా బాధ్యతలు చేపట్టారు. సికింద్రాబాద్‌లోని జోనల్ ప్రధాన కేంద్రమైన రైల్ నిలయంలో జరిగిన కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్(పిసిఓఎం)గా ఆమెను పూర్తిస్థాయి అధికారిణిగా నియమిస్తూ రైల్వేబోర్డు ఆదేశాలు జారీ చేసింది. దీంతో పద్మజా పిసిఓఎంగా బాధ్యతలు చేపట్టారు. కె పద్మజా ఐఆర్‌టిఎస్ నేపథ్యం :- 1994లో అప్పటి ఉమ్మడి ఏపిలో రాష్ట్ర డిజిపిగా పనిచేసిన డాక్టర్ ఎం.వి భాస్కరరావు కుమార్తె అయిన పద్మజా తన 24వ ఏటా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఇండియన్ రైల్వేస్ ట్రాఫిక్ సర్వీస్(ఐఆర్‌టిఎస్) క్యాడర్‌కు ఎంపికైన ఆమె బ్యాచిలర్ ఆఫ్ సైన్స్, బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లలో పట్టభద్రులయ్యారు. పిసిఓఎంగా నియామకానికి ముందు దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్(పి.సి.సి.ఎం)గా విధులను నిర్వర్తిస్తూ, ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్(పి.సి.ఓ.ఎం)గా అదనపు బాధ్యతలను కూడా నిర్వహించేవారు. భారతీయ రైల్వేలో తన 31సం॥ల రైల్వే సర్వీసును హైదరాబాద్ డివిజన్‌లో సహాయ కమర్షియల్ సూపరింటెండెంట్‌గా 1994జనవరి 3న ప్రారంభం నాటి నుంచి తన కెరీర్‌ను ప్రారంభించారు.



## తిరుమల సమాచారం

## మహాకుంభమేళాలో శ్రీవారికి స్నపనతిరుమంజనం, చక్రస్నానం



**తిరుమల,జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అతిపెద్ద ధార్మిక సమ్మేళనమైన ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళా దశాశ్వమేధ ఘాట్ వద్ద గురువారం ఉత్సవ మూర్తులకు స్నపన తిరు మంజనం, చక్రస్నానం వేడుకగా నిర్వహించారు. మహాకుంభమేళా భక్తుల సౌలభ్యం కోసం టిటిడి అక్కడ శ్రీవారి నమూనా ఆలయాన్ని నిర్మించి భక్తులకు స్వామివారి సేవలు, నిత్యకైంకర్యాలు జరిపింపజేస్తోంది. గురువారం ఉదయం తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానఅర్చకుడు వేణుగోపాలదీక్షితులు ఆధ్వర్యంలో అర్చకులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి పవిత్రంగా నది ఒడ్డున కన్నుల పండువగా స్నపనతిరుమంజనం నిర్వహించారు.

గంగానదిలో చక్రస్నాన మహోత్సవం భక్తులను భక్తిపారవశ్యానికి లోనుచేసింది. వేదపండితులు శ్రీసూక్తం, భూసూక్తం, పురుషసూక్తం, నారాయణసూక్తం తతదితర సూక్తాలను అర్చకులు వల్లించారు. అభిషేకానంతరం తులసీమాలలతో ఉత్సవమూర్తులను అలంకరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డిపిపి కార్యదర్శి శ్రీరామ్‌రఘునాథ్, ఎస్టేట్ అధికారి గుణభూషన్‌రెడ్డి, సూపరింటెండెంట్ గురురాజస్వామి, అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ నెల ఆర్జితసేవ టిక్కెట్లు ఆన్‌లైన్‌లో రేపు విడుదల

**-18న ఎలక్ట్రానిక్ డిప్, 21న ఆర్జితసేవా టిక్కెట్లు**

**-23న అంగప్రదక్షిణ, సీనియర్ సిటిజన్స్‌కు..**

**తిరుమల,జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలు తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న ఏప్రిల్ నెలకు గాను ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఏప్రిల్ నెల ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో ఈనెల 18వతేదీ శనివారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 20వతేదీ వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. 22వతేదీ మధ్యాహ్నాం వరకు సొమ్ముచెల్లించాల్సి ఉంటుంది. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపా లంకరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 21వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. ఇక ఆర్జితసేవల టిక్కెట్లు వర్చువల్‌విధానంలో ఆరోజు మధ్యాహ్నాం 3గంటలకు బుకింగ్ అందుబాటులో ఉంటుంది. అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. వృద్ధులు, సీనియర్‌సిటిజన్స్, దివ్యాంగులకు మధ్యాహ్నాం 3గంటలకు విడుదల చేస్తుంది. 24వతేదీ ఉదయం 10గంటలకు 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా విడుదల చేస్తారు. వసతి కల్పన అదేరోజు మధ్యాహ్నాం విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు.

## ప్రధానమంత్రి విశిష్ట పురస్కారాన్ని దక్కించుకున్న అబ్కారీ, నిషేధ శాఖ సంచాలకులు నిశాంత్ కుమార్



**విజయవాడ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా పరిపాలనలో మెరుగైన సేవలు అందించినందుకుగాను అబ్కారీ, నిషేధ శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్ కు ప్రతిష్టాత్మక ప్రధానమంత్రి పురస్కారం లభించింది. కేంద్ర ప్రభుత్వ పరిపాలనా సంస్కరణల శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ఈ మేరకు నిషాంత్ కుమార్‌కు సమాచారం అందించారు. పార్వతీపురం మన్యం కలెక్టంగా ప్రిజం 10" అమలులో మెరుగైన పనితీరును ప్రదర్శించి నందుకు 2023 సంవత్సరానికి గాను ఈ విశిష్ట పురస్కారం లభించింది.

ప్రజాసేవలో మమేకమై ఆ జిల్లాకు అందించిన విశిష్ట సేవలకు గాను నిషాంత్ కుమార్ కు కేంద్ర ప్రభుత్వం ఈ గుర్తింపును ఇచ్చింది. దేశ వ్యాప్తంగా ఉన్న సివిల్ సర్వెంట్ల అత్యుత్తమ కృషిని గుర్తించి, పోటీ తత్వాన్ని, ఆ విష్కరణలను, ఉత్తమ పద్ధతులను ప్రోత్సహించేందుకు ఈ అవార్డు నిర్దేశించగా, నిషాంత్ కుమార్ చేపట్టిన "ప్రిజం 10" కార్యక్రమం ఇన్నోవేషన్‌డిస్ట్రిక్ట్" విభాగంలో ప్రధానమంత్రి పురస్కారాన్ని దక్కించుకుంది. ఇది ప్రజా పరిపాలనలో ఉన్నతత సాధన కోసం నిషాంత్ చేసిన కృషిని ప్రతిబింబిస్తుంది.

## బస్సు అదుపుతప్పి భారీ ప్రమాదం

## ఇద్దరు మృతి, 28 మందికి తీవ్రగాయాలు

### ప్రత్తిపాడులో దుర్ఘటన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో జనవరి 16 ప్రభాతవార్త:** ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి శివారున రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కాకినాడ నుండి సుమారుగా 30 మంది విహారయాత్రగా వాటర్ ఫాల్స్ ను తిలకించేందుకు ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం దగ్గర గల దారపల్లి వాటర్ ఫాల్స్ కు ప్రయాణమయ్యారు. కాసేపట్లో గమ్యం చేరుతామనగానే ఒమ్మంగి శివారు గోపాల చెరువు టర్నింగ్ వద్ద బస్సు అదుపుతప్పి కాలంలో పడిపోయింది. క్షతగాత్రులను హుటాహుటిన దగ్గర్లోని ప్రతిపాడు సిహెచ్సికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం జరిగింది.. పూర్తి వివరాల్లోకి వెళ్తే కాకినాడ రూరల్ పరిధిలో తూరంగి చెందిన కోమాకుల శ్రీనివాసరావుకు ముగ్గురు కుమార్తె లు ఉన్నారు. వారిలో వరలక్ష్మి ్మ, శిరీష, అంజలి, వివాహాలు అయ్యాయి. వేరు వేరు ప్రాంతాల్లో ఉంటున్న ముగ్గురు కుటుంబాలతో కలిసి 30 మంది 17 సీట్లు గల వినాయక ట్రావెల్స్‌కి చెందిన టెంపో వాహనంలో మండలంలో దారపల్లి జలపాతానికి బయలుదేరారు. ఒమ్మంగి గోపాలుడు చెరువు మలుపు వద్దకు వచ్చేసరికి వాహనవేగం అదుపులోకి రాక కాలువ లోకి దూసుకు పోయింది. ఈ సంఘటనలో కోమాకుల చంద్రావతి (45)బత్తిన లక్ష్మి ్మ సురేఖ (19) మృతి చెందారు. ఈ సంఘటన లో గాయపడిన డ్రైవర్ డొక్కాడ రాంబాబు తో సహా 27 మంది గాయపడ్డారు. వీరిని ప్రత్తిపాడు సిఐ సూర్య అప్పారావు, పోలీస్ జీపు లో ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కి తరలించారు. వీరందరినీ ప్రాథమిక చికిత్స అనంతరం కాకినాడలో ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. మృత దేహాలను పోస్ట్ మార్టానికి తరలించారు. ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చికిత్స పొందుతున్న క్షత గాత్రులను స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరామర్శించారు.



## సమయపాలనలో వందశాతం మైలురాయికి చేరుకున్న గుంతకల్లు డివిజన్

**గుంతకల్లు రైల్వే,జనవరి 16,ప్రభాతవార్త** రైల్వే బోర్డు నిర్దేశిత లక్ష్యంలో భాగంగా సమయపాలన లక్ష్యాన్ని వందశాతం మైలురాయిని చేరుకొని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ చరిత్రలో సరికొత్త రికార్డు నమోదు చేసింది. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఈ నెల 14వ తేదీ అర్ధరాత్రి 12గంటల నుంచి 15వ తేదీ అర్ధరాత్రి 12గంటల వరకు 24గంటలపాటు తిరిగిన 130మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను అధికార యంత్రాంగం పర్యవేక్షణలో రైలు సిబ్బంది నిర్ణీత వేగంతో రైలు సర్వీసులను నడపడం ద్వారా వందశాతం సమయపాలన మైలురాయిని చేరుకొని సరికొత్త రికార్డును నెలకొల్పింది.

వార్త


ఎవరూ నీకు ప్రావీణ్యాన్ని సంపాదించి పెట్టలేరు. నీకై నీవే దాన్ని సంపాదించుకోవాలి.

న-కార్డినల్ న్యూమాన్

# పసుపు పండుగ

దేశంలోనే ప్రప్రథమంగా పసుపు ఉత్పాదనల ఎగుమతులు పెంచే లక్ష్యంగా పసుపుబోర్డు ఏర్పడడం రైతాంగానికి శుభపరిణామం. రైతులకు సాగులాభదాయకంగా, వినియోగదారులకు నాణ్యమైన పసుపు అందజేయాలన్న తలంపుతో ఏర్పడిన జాతీయ పసుపు బోర్డు లక్ష్యం నెరవేరితే ఇక దేశంలో 'పసుపు పండగ్గే మరి! దేశంలో ప్రధానంగా తెలంగాణ, మహారాష్ట్ర తమిళనాడు ఆంధ్రప్రదేశ్‌లలో మొత్తం 3.24 లక్షల హెక్టార్లలోఎకరాలలో సాగు చేస్తున్నారు. ఇండియాలో పండించే పసుపులో ఈ రాష్ట్రాలలో సాగు మొత్తం 63.4 శాతంగా నమోదైంది. ఇవిగాక ఒరిస్సా, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, గుజరాత్, మేఘాలయ, అస్సాంలలో కూడా పసుపు పండుతోంది. ఈ సంక్రాంతి కానుకగా దేశంలోని పసుపు సాగు రైతుల కలలసాకారంగా జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. నిర్ణయం తీసుకోవడమే తరువాయిగా నిజామా బాద్ కేంద్రంగా ఆ ప్రాంతంలో పసుపు రైతుల కడగండ్లు తెలిసిన పసుపు రైతునే పసుపు బోర్డు తొలి ఛైర్మన్‌గా నియమించడం ఆహ్వానించదగిన విషయం. ఎన్నో ఏళ్లుగా పసుపు బోర్డు కోసం పసుపు రైతాంగం తపస్సు చేస్తోంది. వారు చాలా ఏళ్లుగా పసుపు ఉత్పత్తులకు, ఎగుమతులకు గిట్టుబాటు ధర లేక, ఆదాయం రాక కొంతమంది పసుపు సాగును వదిలి పెట్టలేక వదిలి ప్రత్యామ్నాయ పంటల సాగులోకి మారారు. ఆ యేటి కాయేడు రైతులు గతఏడాది పసుపు సాగుకు దూరమ య్యే పరిస్థితిలో ఉండగా తాజాగా సరైన సమయానికి కేంద్రం సరైన నిర్ణయం తీసుకొందనే చెప్పాలి. 2019 ఎన్నికల్లో మాత్రం 180 మంది పసుపు రైతులు పసుపు బోర్డు కావాలన్న కోరికకు మద్దతుగా లోక్‌సభ ఎన్నికల్లో నామినేషన్లు వేసి తమ తీవ్ర ఆకాంక్షలను దేశం యావత్తూ తెలియచేసే ప్రయత్నం చేశారు. అప్పట్నించీ రాజకీయ పార్టీలన్నీ కూడా 'పసుపు బోర్డు కావాలన్న పల్లవిని అందుకున్నాయి. అంతకు ముందే పసుపు బోడ్డుకావాలన్న డిమాండ్ ఉన్నా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ఇంతకాలం సుగంధ ద్రవ్యాల బోర్డులో 'పసుప్ప విభాగం కలిసి ఉండేది ఆ బోర్డు తీసుకునే నిర్ణయాలతో పసుపు రైతులు సంతృప్తిగా లేకపోవడమే కాక తమ గురించి పట్టించుకునే ప్రత్యేక బోర్డు కావాలని పట్టుపట్టారు. నేడు పసుపు బోర్డును ప్రత్యేకంగా ప్రకటించడం పసుపు రైతాంగానికి శుభ సమాచారమే. పసుపు బోర్డువల్ల కేవలం పసుపు రైతులకే కాకుండా పర్యాటకం, ప్యాకేజీ యూనిట్లు తదితర ఏర్పాటు ద్వారా ఉపాధి కలుగుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. ప్రత్యేకించి పసుపు బోర్డు, పసుపు విరివిగా సాగు చేస్తున్న నిజామాబాద్‌లో దాని కార్యస్థానాన్ని ఏర్పాటు చేయడం, పసుపు రైతునే దానిక ధిపతిగా నియమించడం వల్ల పసుపు బోర్డు దేశవ్యాప్త పసుపు సాగుదారులకు విశేషమైన మేలు చేయగలదు. ఇప్పుడు తాజాగా నిజామాబాద్ కేంద్ర స్థానంగా పసుపు బోర్డును ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణ ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు పసుపు రైతులకు మరింత అందుబాటులో వుండి వారి సమస్యలకు పరిష్కారం చూపగలదన్న విశ్వాసం రైతుల్లో కలుగుతోంది. పసుపు బోర్డు ఏర్పాటు, ఆ వెంటనే దాని కార్యాచరణకు అవసరమైన ఏర్పాటు చేసేందుకు కేంద్ర మంత్రి పియూష్ గోయెల్ తన భుజస్కందాలమీద వేసుకున్నారు. ఈ బోర్డు ఏర్పాటు పసుపు సాగుదారుల్లో ఎంతో ఆనందోత్సావాలు నింపింది. ఇదంతా ఇలా ఉంటే వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా పసుపు రైతులకు పనిముట్లను రాయితీపై అందించాలని తెలంగాణ రైతు కమిషన్ తమ డిమాండ్‌లనుకేంద్రం ముందుంచింది. పసుపు బోర్డు ఏర్పాటులో దేశంలోని ఏప్రాంతానికి గానీ, ఏ రాష్ట్ర ప్రభుత్వానికిగానీ ఏ పసుపు రైతాంగ సంఘాలకు గానీ భిన్నాభిప్రాయంలేనే లేదు. కాగా దేశంలోనిచాలా ప్రాంతాలలో పసుపు సాగులో అత్యాధునిక పద్ధతులను ఉపయోగించడం లేదు. పాత పద్ధతుల్లోనే సాగు నిర్వహణ, యాజమాన్యం పద్ధతులు లేవని రైతాంగం వాపోతోంది. కూలీల కొరత, అధునాతన యంత్రాల లేమి రైతులకు సాగువ్యయం ఎక్కువవుతోంది. ఇంకా సాంప్రదాయ పద్ధతులను వారు విడనాడలేదు. వారు సాగుచేస్తున్నారు. దేశ కాల మానపరిస్థితుల రీత్యా వ్యవసాయాభివృద్ధిలో చోటు చేసుకున్న మార్పుల కనుగుణంగా సాగు యాజమాన్యం ఉండాలని పసుపు రైతు భావిస్తున్నాడు. పసుపుబోర్డు ఏర్పాటులో ఎవరి ప్రమేయమున్నా ఎవరి పట్టు ఉన్నా దానిని పూర్తిస్థాయి బోర్డుగా తీర్చిదిద్దడంలో అందరూకలిసి సానుకూలంగా ముందుకు కదలాలి. కేంద్ర రాష్ట్ర వ్యవసాయశాఖలు, రెండూ సమన్వయంగా నిజామాబాద్‌ను అంతర్జాతీయ స్థాయికి ఎదిగేటట్లు చేయగల ప్రణాళికలతో పసుపు బోర్డును తీర్చిదిద్దాలి. ఇక ఈబోర్డు నిర్వహణకు రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయింపు, సిబ్బంది, అధికారులను నియమిస్తామని కేంద్ర మంత్రి భరోసా కూడాఉంది. ఈలోగా రెండేళ్లలో పసుపు ఉత్పత్తులను రెండింతలుచేసే లక్ష్యంతో బోర్డు ముందుకుసాగాల్సి ఉంది. వీటికితోడు అన్నిరాష్ట్రాల పసుపురైతులు, పరిశోధనా కేంద్రాలు, వ్యవసాయ శాఖలను చేరదీసి ఉమ్మడి కార్యాచరణతో బోర్డు నాయకత్వంలో ముందడుగు వేయడం బోర్డుముందున్న లక్ష్యం.కొత్త వంగడాల రూపకల్పన, అధికోత్పత్తి నివ్వగల విత్తనాల సరఫరాతో పాటు ధరల స్థిరీకరణ, మార్కెటింగ్ వంటి అంశాలపై చొరవచూపడం పుసుపు బోర్డు చేపట్టాల్సిన తక్షణ కర్తవ్యంగా భావిస్తే అదే దేశానికి నిజమైన పసుపు పండగగా భావిద్దాం.

మాటకు మాట ప్రతీకారం కాదు, మౌనమే దానికి సమాధానం.



ప్లినీ

విజయం వల్ల లాభాలు ఆశించేవారు ఆ విజయాన్ని పొందేందుకు తిప్పలు పడక తప్పదు.



డబ్ల్యు.ఎమర్సన్

## ప్రజావాక్కు



### వయసు నిర్ధారణ పత్రాలు ఇవ్వాలి

వయసు నిర్ధారణ పత్రాలు అన్నిసచివాలయాల్లో ఇవ్వాలి ఆంధ్రప్రదేశ్‌లోని కొంతమంది వృద్ధులకు ఆధార్ కార్డులో వయసు తప్పుగా నమోదు జరిగింది. వారికి 75 లేదా ,65 సంవత్సరాలు వయసు ఉన్నప్పటికీ ఆధార్ కార్డులో 45,56,58,సం.లు ఉన్నట్టుగా నమోదు అయింది.! ఆ కారణంగా పలువురు వృద్ధులకు వృద్దా ప్య పింఛను పొందే అర్హత కోల్పోయారు. అందువల్ల ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని వార్డు, గ్రామ సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్‌లు పెట్టి వృద్ధులకు వయసు నిర్ధారణ పత్రాలు ఇవ్వాలి. ఈ కౌంటర్‌లు నిరంతరం పనిచేయాలి. ఇవి పనిచేసే తీరుపై జిల్లా కలెక్టర్‌లు పర్యవేక్షణ ఉండాలని అర్హత వున్న వారికి వయసు నిర్ధారణ పత్రాలు ఇవ్వాలి.

-శీరాపు శ్రీనివాసరావు, విజయనగరం

### జాతీయ హోదా ఇవ్వాలి

నిజామాబాద్‌కి పసుపు బోర్డ్ ప్రకటించి తెలంగాణకు కేంద్రం సంక్రాంతి బహుమతి అందించింది. కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ మామూనూర్ లో విమానాశ్రయం వరంగల్‌కి పత్తి పరిశోధన కేంద్రం మంజూరు చేయడం ద్వారా తెలంగాణ అభివృద్ధికి కేంద్రం బాసటగా నిలుస్తుంది అనే సందేశాన్నికేంద్రం తెలంగాణ ప్రజలకు ఇచ్చినట్టు అయింది. ఇక నిన్నటికి నిన్న రీజనల్ రింగ్ రోడ్ దక్షి ణ భాగానికి పచ్చజెండా ఊపడం గొప్ప అయితే మరిన్ని ప్రాజెక్ట్స్ మిగిలిపోయి ఉన్నాయి. ఒకటి రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం, ఐటీ ఐఆర్ ప్రాజెక్ట్ కరీంనగర్ లో ఏఇ ట్రిబుల్‌ఈ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కి జాతీయ హోదా ఇవ్వవలసి ఉంది.

-భారత అవినాష్, జనగామ

### చట్టపరమైన చర్యలు ఏవి?

పల్నాడు జిల్లాలో సరస్వతీ ఇండస్ట్రీస్ సంస్థ అటవీ శాఖ భూములను ఆక్రమించడం, దళితులకు ప్రభుత్వం ఇచ్చిన ఎస్సైన్డ్ భూములు కొనుగోలు చేయడాన్ని రెవెన్యూ శాఖ అధికారులు విచారించి ధృవీకరించారు. అలాగే కడప జిల్లాలో వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి అటవీ శాఖ భూములను ఆక్రమించినట్లు పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. ఇలాంటిచట్టవిరుద్ధమైన ఆక్రమణలపై అటవీ శాఖ మౌనం వహించడం ఆశ్చర్యంగాఉంది. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దీనిపై దృష్టి సారించాలి!

- జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

### నిర్విఘ్నంగా సాగుతున్న కుంభమేళా

జనవరి 13వ తేదీన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్‌రాజ్ లో ప్రారంభమైన మహా కుంభమేళా ఆద్యంతం ఆనందంగా ముగిసింది. దాదాపు కోటిన్నరపైగా భక్తులు, గంగా,యమునా, అంతర్వాహిని అయిన సరస్వతి త్రివేణి సంగమంలో అత్యంత చలిలో స్నానం చేయడం విశేషం. రాష్ట్రప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం, భక్తులు కూడా కట్టుబాట్లు పాటించడంవలన అంతటి జనసమోహంఉన్నా ఏప్రమాదం లేకుండా మొదటి రోజు నిర్విఘ్నంగా సాగిపోయింది. ఫిబ్రవరి 26 ఆఖరి రోజువరకు ఇలాగే కొనసాగితే అంతకన్నా కావాలసిందే మిటి? భక్తులు, దాతలవల్ల నాలుగు లక్షల కోట్లరూపాయల పైనే ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ మహా మేళా మరల నూట నలభై నాలుగు సంవత్సరాల తరువాత వస్తుందట.

-ఎన్. రామలక్ష్మి సికింద్రాబాద్

### పోలీసులకు బెదరింపులా!

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసు వ్యవస్థ గాడిన పడుతున్నదని భావిస్తున్న తరుణంలో కొంతమంది ఎమ్మెల్యేలువారిపై బెదిరింపులకు దిగటం చూస్తున్నాం! అధికారపక్షానికి చెందిన గుడివాడ ఎమ్మెల్యే అనుచరులు ఏకంగా విధి నిర్వహణలో ఉన్న పోలీసులను గుడివాడ రండి, మీ అంతు చూస్తాం అనేవరకు వెళ్లారు! అదీ ఒక నిందితుడ్ని విచారిస్తున్న సమయంలో! సదరు ఎమ్మెల్యే ఇలా అరాచక శక్తులను చేరదీయడం,ప్రోత్సహించడం ఆశ్చర్యంగా ఉంది! అలాగే పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ విధి నిర్వహణలో ఉన్న డిఎస్‌పిని పిలిపించిమరీ బెదిరించారు! ఇలా పోలీసులను బెదిరించడం నేరం, ప్రభుత్వం ఉదాసీనంగా ఉంటే ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళతాయి?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### మానవత్వం చూపుదాం

నేడు ఎందరో నిర్భాగ్యులు పట్టెడన్నం దొరకక ఆకలికి అలమటిస్తూ ధీనంగా రోడ్డు ప్రక్కన బ్రతుకుతున్నారు. మరికొందరు అనాధాశ్రయాలలో కాలం వెళ్లదీస్తున్నారు. కొందరు దాతలు, కొన్ని స్వచ్ఛంద సంస్థలు వారి ఆకలి తీరుస్తున్నారు. కానీ అది సరిపోవడంలేదు. మనం రోజు మనకోసం ఎంతోఖర్చుచేస్తాం. వాటిలో కొన్ని అనవసర ఖర్చులు ఉంటాయి. ఆ డబ్బులతో పేదవాళ్ల ఆకలి తీరిస్తే భగవంతుడు కూడా సంతోషిస్తాడు. కాబట్టి ప్రతిఒక్కరు తమకున్నంతలో ఇతరులకు సహాయపడాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భక్తినే కొలబద్దగా పరిగణించాలి!

**ఎవరి నమ్మకాలు వారివి. ఎవరి ఇష్టాలు వారివి. కాలానుగుణంగా నిబంధనలు, పాత సాంప్రదాయాలను కాదని మార్చినా తప్పులేదు. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలగనంత వరకూ, భక్తికి ఏనిబంధన అడ్డురానంతవరకూ ఇలాంటి సున్నిత విషయాలలో జోక్యం ప్రభుత్వపరంగా బహు తక్కువగా ఉండటం సబబుగా ఉంటుంది. సంస్కార పూరితమైన సాంప్రదాయాలను కాదనకూడదు. మార్పును ప్రతిబింబించే నిబంధనలూ కాదనకూడదు. భక్తి ముఖ్యం. దేవాలయంలో శుచీ-శుభ్రత ముఖ్యం. భక్తుడు ఏకాగ్రత కోల్పోకుండా దేవుడిని కొలవటమే కొలబద్దగా గుర్తించాలి.**



రావులపాటి సీతారాంరావు

పవిత్రంగా దేవుడ్ని, దేవాలయాలలో ప్రార్థించటం ముఖ్యమా? ఆడా, మగా, ఆ మాట కొస్తే అందరు భక్తులు 'డ్రెస్ కోడ్' గుళ్లల్లో పాటించడం ముఖ్యమా అన్న అంశం ఈ మధ్యకాలంలో ప్రాధాన్యత సంతరించుకుంది. బళ్లల్లో 'డ్రెస్ కోడ్'ను ఆచరించటం చాలావరకు విధాయకంగా మారింది. అందరూ ముఖ్యంగా బాల్యంలో భేదభావాలు లేని విధంగా పెరగటం, చదువుకోవటం ముఖ్యమని ఆచరణలో ఆ సూత్రాన్ని పాటించడం తప్పు లేదు. కానీ గుళ్లకు 'డ్రెస్‌కోడ్' నియమం అవసరమా అన్నది లోతుగా విశ్లేషించటంలో తప్పులేదేమో అని అనిపిస్తున్నది. పూర్వకాలంలో మగవారు ధోతులూ,అంగవస్త్రాలను ధరించేవారు. మహా అయితే చొక్కాలు ఆచ్ఛాదన కోసం వేసుకొనేవారు. కాలక్రమేణా వస్త్రధారణలో మార్పులొచ్చాయి. మన దేశంలోనే అనేక ప్రాంతాలలో వస్త్రధారణ విభిన్న రీతులలో ఉండటం గమనిస్తూనేఉన్నాం. చలి విపరీతంగా ఉండే ఉత్తర దేశంలోని ప్రాంతాలలో గుళ్లల్లో పూజారులు పూర్తిగా శరీరమంతటా వస్త్రాలు ధరించే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అక్కడ పవిత్రతకూ, శుచికే, శుభ్రతకే ప్రాధాన్యం ఇస్తారు కానీ, కేవలం చొక్కాలూ లేకుండా, శరీరాలపైనా ఎలాంటి ఆచ్ఛాదన లేకుండా దేవాలయాలు దర్శించాలనే నిబంధనలు అక్కడి వాతావర ణానికి అనుకూలం కాకపోవడంవల్ల పాటించడం లేదు. కానీ దక్షిణాదిన మాత్రం శుచీ, శుభ్రతతోపాటు వస్త్ర నియమాలు కొన్ని గుళ్లల్లో కఠినంగా అమలు చేస్తుండటం ఇప్పటికీ చూస్తూనే ఉన్నాం. పోను పోను ఇదివరిటికంటే మరింత కఠినంగా నిబంధనలు మార్చి పవిత్రతకూ, ప్రార్థనకూ ఉండే ప్రాధాన్యతను గమనించని రీతిలో ఆచారాల పేరిట, సాంప్రదాయాల పేరిట కొన్ని దేవాలయాల్లో దర్శనాలు అనుమతిస్తుండటం కాలానుగుణ మార్పులను పరిగణనలోకి తీసుకోకపోవడం వల్లనే. ఈ సందర్భంగా మీడియాలో కూడా కొన్ని వార్తలు రావటం గమనార్హం. కేరళలోని శ్రీ నారాయణ ధర్మసంఘం ట్రస్ట్ అధిపతి స్వామి సచ్చితానంద కొన్ని వారాల క్రిందట గుళ్లల్లోకి మగవారు చొక్కాలు ధరించి దైవదర్శనాలు చేసుకోవడం కేరళలో అనుమతించాలని కోరారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఆయనను సపోర్ట్ చేశారు. ఈ ఆలోచన సహజంగానే కొంత వివాదానికి దారితీసింది. కొంతమంది కాలానుగుణంగా ఈ మార్పును దేవాలయాలల్లో అనుమతించాలని, మరికొందరు సాంప్రదాయ రీతిని కాదనకూడదని భిన్నాభిప్రాయాలు వెలువరించారు. 2017 సంవత్సరంలో కేరళ ప్రభుత్వం నాన్- బ్రాహ్మిన్ పూజారులను దేవాలయాలలో పూజలకు అనుమతినిచ్చింది. ప్రస్తుతం ఈ వస్త్రధారణ విషయంలో కేరళలో వివాదాలు మొదలయ్యాయి. కేరళలో కమ్యూనిస్టు సిద్ధాం తం ఎంత పటిష్టంగా ఉందో, అంత పటిష్టంగా సాంప్రదా యాలు పాటించాలనే పట్టింపు కూడా ఉండడం అక్కడి సమాజంలోని భిన్న ఆలోచనలకు అద్దం పడుతున్నది. అయితే కేరళలో దేవాలయాల్లో ఒకే తరహా పద్ధతిని పాటించని దాఖలాలు కూడా ఉన్నాయి. గురువాయూర్ విషయంలో ఆ విషయం స్పష్టపడుతూనే ఉంది. ఆడవారి వస్త్రధారణ విషయంలో 2013వరకూ కేవలం చీరెలు ధరించిన మహిళలనే దేవాలయంలోకి అనుమతించేవారు. తర్వాత సాల్వార్స్ వేసుకోవడం అనుమతించడానికి ప్రత్యేక కారణం ఉత్తరదేశంలోని ఆడవారు ఎక్కువగా ఆ డ్రెస్‌లు వాడటంవల్లనే. ఈ మధ్యన దక్షణాది ప్రాంతాలలో



ని కొన్ని దేవాలయాలలో ఈ డ్రెస్ నిబంధనలుకఠినతరంగా అమలు చేస్తున్నారు. భక్తిముఖ్యం, వస్త్రధారణకాదు, ప్రార్థన ముఖ్యం కాలంచెల్లిన సాంప్రదాయాలుకాదు. దేవునిముందు అందరూ సమానులే అందరికి ఆరాధనచేసే హక్కు ఉంటుంది. ఉండాలి. అంతేకాని ఇలాంటి విషయాలకు ప్రాధాన్యత నిస్తూ సమాజంలోని ఎక్కువ మందిని దేవాలయాలకూ, దేవుళ్లకూ దూరం చేయకూడదనే ఆలోచన ఈమధ్య దేశంలో బలం పుంజుకుంటున్నది. శుచీ,శుభ్రత లాంటి నియమాల ఆచరణకు ఎవరికీ అభ్యంతరం ఉండకూడదు. పూర్వకాలంలో తడిబట్టలతో పూజలు చేసినా, దేవాలయాలను సందర్శించి నా, శుభ్రతను దృష్టిలో పెట్టుకొని ఆ కాలానికి తగ్గట్లు విధించిన నిబంధనలా భావించాలి గాని, సహేతుకత లేని ఏ నిబంధననూ ఈఆధునిక యుగంలో పాటించాలని పట్టుపట్టడం మూఢనమ్మకాలను ఆచరించడానికే అని అను కోకతప్పదు. చర్చిలలో ప్రార్థనలు జరిపేటప్పుడు పాదరక్షల విషయంలో నిబంధనలు లేవు. సిక్కు దేవాలయాలలో తలకు ఆచ్ఛాదన ప్రార్థన చేసేటప్పుడు పాటిస్తారు. అదే విధంగా నమాజ్ చేసేటప్పుడు ముస్లిం మతస్థులు తలమీద టోపీ లాంటిది ధరించి ప్రార్థనలలో పాల్గొనటం మనం గమనిస్తూనే ఉన్నాం. వారి ఆచార వ్యవహారాలనూ, సాంప్రదాయాలను అనుసరించి ఆ విధమైన పద్ధతులు, ఆ మతస్థులు ఎవరూ సహేతుక కారణాలతో అభ్యంతరం పెట్టనంతవరకూ ఎవరికి ఎందుకు అభ్యంతరం ఉండాలి? అదే విధంగా సనాతన సాంప్రదాయాలు, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా భక్తిని మరింత పెంచేవిధంగా ఉన్నంతవరకూ సనాతన భావాలు అంటూ చీటికిమాటికి విజ్ఞత లోపించిన వారు తప్పుపట్టడం అవివేకం. మూర్ఖత్వం అని భావించక తప్పదు. ఎవరి మతం వారిది. ఎవరి నిబంధనలు వారివి. అన్యమత ద్వేషంతో, లౌకిక రాజ్యాంగాన్ని ఆమోదించిన మనదేశంలో అకారణంగా ఆచార సంపదను తక్కువ చేయడం ఎవరూ హర్షించరు. అంతర్లీనంగా దేవాలయాలకు సంబంధించిన ఇలాంటి విభేదాలు ఇతర రాష్ట్రాలలో అంతగా బయటకు రావు. కానీ కేరళలో మొదటి నుంచీ లిట్రసీరేట్ ఎక్కువగా ఉండటం వల్లనోఏమో సమాజపరంగా ఉన్న సమస్యలు బాహాటంగానే చర్చించుకొనే సత్సాంప్రదాయం ఉండటంవల్ల ఇట్టే బయటపడతాయి. నంబూద్రిపాద్‌బ్రాహ్మణుడైనా, కమ్యూనిస్టు సిద్ధాంతాలను కాచి వడబోసి ముఖ్యమంత్రిస్థానంలోకి వెళ్లిన వాడవటంచేత తన కులాన్ని ఎన్నడూ వెనకేసుకొని రాలేదు. అట్టడుగు వర్గాల వారికే ఆయన అధికారంలో ఉన్నంతవరకూ అండగాఉన్నారనే పేరు సంపాదించుకున్నారు. కేరళలోని సాంప్రదాయ వాదులూ వారి వాదాన్ని వదులుకోలేదు. అగ్రవర్ణాలకు చెందినవారు ఇలాంటి విషయాలల్లో వెనక్కు తగ్గిన దాఖలాలులేవు. ఉదాహరణకు సుగిన్ జి.నాయర్ అనే ఆయన ఎర్నా కులంలోని శివుని దేవాలయం నుంచి ప్రార్థనలు చేస్తూ బయటకు వచ్చినప్పుడు ఒక మాట ఈ వస్త్రధారణ విషయంలో మీడియా వారు అడిగితే చెప్పారట! 'నేను ఎన్నో ఏళ్లనుంచి పై శరీరం మీద వస్త్రం లేకుండా దేవాలయంలో పూజ చేసుకోవడానికి అలవాటుపడ్డాను. నిబంధనలు మార్చి నన్ను షర్టుతో దేవాలయంలోకి అనుమతించినా, నా పద్ధతే నేను పాటిస్తాను. షర్టులేకుండా గర్భగుడి ప్రవేశ ద్వారం దగ్గర భక్తితో ప్రార్థన చేయడం నాకు ఇష్టం. అదే చేస్తాను. రూల్స్ మారినంత మాత్రాన నేను షర్టుతోనే భగవంతుడ్ని ప్రార్థించాలని నన్ను ఎవరూ బలవంతపెట్టలేదు గదా! అని తాపీగా భుజం మీద ఉన్న షర్టును ఆలయం బయట వేసుకొని తాపీగా ఏవో శ్లోకాలు చదువుకుంటూ వెళ్లిపోయారట. ఎవరి నమ్మకాలు వారివి. ఎవరి ఇష్టాలు వారివి. కాలానుగుణంగా నిబంధనలు, పాత సాంప్రదాయాలను కాదని మార్చినా తప్పులేదు. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలగనంతవరకూ, భక్తికి ఏనిబంధన అడ్డురానంతవరకూ ఇలాంటి సున్నిత విషయాలలో జోక్యం ప్రభుత్వపరంగా బహు తక్కువగా ఉండటం సబబుగా ఉంటుంది. సంస్కార పూరితమైన సాంప్రదాయాలను కాదనకూడదు. మార్పును ప్రతిబింబించే నిబంధనలూ కాదనకూడదు. భక్తి ముఖ్యం. దేవాలయంలో శుచీ-శుభ్రత ముఖ్యం. భక్తుడు ఏకాగ్రత కోల్పోకుండా దేవుడిని కొలవటమే కొలబద్దగా గుర్తించాలి. ●

# జమిలి ఎన్నికలు సాధ్యమేనా?

డాక్టర్ మోటె చిరంజీవి

దేశంలో జమిలీ ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది.'వన్ నేషన్ వన్ ఎలక్షన్' బిల్లు త్వరలోనే పార్లమెంట్‌లో ముందుకు రానుంది. దీనికి సంబంధించి రాజ్యాంగంలోని 129వ సవరణ బిల్లు సైతం ఆమోదించింది. కేంద్ర ప్రభుత్వం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీనికోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు సన్నద్ధమవుతోంది. పార్లమెంట్ నుండి పంచాయితీ ఎన్నికలు అన్నీ ఒకేసారి నిర్వహించేందుకు సమాయత్తం చేస్తోంది. మొత్తం రెండు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు, అవిపూర్తైన వంద రోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీని కోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితాను ఉపయోగించబోతున్నారు. జమిలి ఎన్నికలు అంటే వన్ నేషన్, వన్ ఎలక్షన్. దేశానికి ఒక్కసారే ఎన్నికలు, మిగిలిన ఐదేళ్ల పరిపాలనపై దృష్టిపెట్టాలన్న దృక్పథంతో జమిలిని తెరపైకి తీసుకొచ్చారు. గతంలో జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదించడంతో ఇక రెండు ప్రక్రియలు మిగిలున్నాయి. ఈ బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలి. ఈ శీతాకాల సమావేశాల్లోనే ఈబిల్లును ప్రవేశపెట్టేందుకు కేంద్రం నిర్ణయించింది. బిల్లు అమల్లోకి రావాలంటే రాజ్యాంగంలోని ఆరు ఆర్టికల్స్ సవరణ చేయాల్సి ఉంది. రాజ్యాంగ సవరణలు చుసినట్లయితే లోక్‌సభ, రాజ్యసభ కాలపరిమితి చెందిన ఆర్టికల్ 83, రాష్ట్రాల అసెంబ్లీకు ఐదేళ్లగడువుని నిర్దేశించే ఆర్టికల్ 172(1)సవరణ. ఎమర్జెన్సీ పరిస్థితుల్లోస్తే సభ కాలపరిమితిని ఏడాది దాటకుంటా వీలు కల్పించే ఆర్టికల్ 83(2) సవరణ.లోక్‌సభను





రద్దు చేసేలా రాష్ట్రపతికి అధికారాలిచ్చే ఆర్టికల్ 85(2) సవరణ. రాష్ట్రాల అసెంబ్లీ రద్దు అధికారాన్ని గవర్నర్‌కుఇచ్చే ఆర్టికల్ 174(2) సవరణ. రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలనకువీలు కల్పించే ఆర్టికల్ 356సవరణ ఇలా కొన్ని ఉన్నాయి. ఎన్నికల కమీషన్‌కు సంబంధించిన ఆర్టికల్ 324సవరణచేశారు. దేశంలో ఇప్పటి వరకూ అంటే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1957, 1962, 1967లో ఒకేసారి ఎన్నికలు జరిగాయి. ఆ తరువాత పరిస్థితులుమారి అడపా దడపా జరుగుతున్నాయి. జమిలి ఎన్నికల ప్రతిపాదన తొలిసారిగా 1980లో వచ్చింది. ఆ తరువాత 1999లో లా కమీషన్ కూడా జమిలి ఎన్నికలకు ఒకే చెప్పింది. పార్లమెంట్‌లోబిల్లు ఆమోదం పొందడంతో పాటు ఆరు ఆర్టికల్స్ సవరించాల్సి ఉంది. ఆ తరువాత సగం రాష్ట్రాలు ఒకే చెప్పాల్సి ఉంది. అన్నీ అనుకూలిస్తే 2027లో జమిలి ఎన్నికలు నిర్వహించాలనేది కేంద్రం ఆలోచనగా ఉంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. గతంలో జరిగిన, ఆ తర్వాత వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952 లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు,రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసన సభలను బర్తరఫ్ చేయడం, తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరుగుతున్నాయి. జమిలి ఎన్నికలు జరుగాలంటే దాదాపు 18 రాజ్యాంగ సవరణలు, ప్రజాప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని కోవింద్ కమిటీ తాజా నివేదికలో స్పష్టం చేసింది. ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 356, ఆర్టికల్ 324, ఆర్టికల్ 83(2), ఆర్టికల్ 172(1), ఆర్టికల్ 83కు సంబం ధించి పలు సవరణలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ●

# తిరుపతి తొక్కిసలాటలో తప్పెవరిది?

ఎం కె కుమార్

తిరుపతిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా టోకెన్ల జారీ సమయంలో చోటుచేసుకున్న తొక్కిసలాట భక్తుల హృదయాలను కలచివేసింది. ఈ ఘటనకు పలు కారణాలు ఉన్నప్పటికీ, ముఖ్యంగా భక్తుల నియంత్రణలోపం, భద్రతా చర్యలలోపం, భారీ భక్తులరద్దీ, టోకెన్ల జారీ ప్రక్రియలో పొరపాట్లు, గేట్ల అకస్మాత్తుగా తెరవడం ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. క్యూలైన్లలో ఉన్న భక్తులను ఒకేసారి పెద్దసంఖ్యలో విడుదల చేయడం గందరగోళానికి దారితీసింది. భద్రతా సిబ్బంది తక్కువగా ఉండటం, భక్తులకు తగిన మార్గదర్శనం అందించకపోవడం పరిస్థితిని మరింత వేగంగా విషమం చేసింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఏర్పాట్లు తక్కువయ్యాయి. టోకెన్ల జారీని తిరుపతిలోనే పరిమితం చేయడం వల్ల గందరగోళం మరింత పెరిగింది. పోలీసు అధికారి గేట్లను అనాలోచితంగా తెరవడంవల్ల ఈ సంఘటన చోటుచేసుకుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ విషాదానికి స్పందనగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిలు బాధితులను పరామర్శించారు. అయితే, ఈ ఘటన రాజకీయ విమర్శలకు వేదికగా మారింది. విపక్షాలు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపగా, అధికార పక్షం బాధ్యత తీసుకున్నట్లు ప్రకటించింది. టోకెన్ల కోసం భక్తులు పెద్ద సంఖ్యలో గేటు వద్ద గుమికూడడంతో తొక్కిసలాట జరిగింది. సాక్షుల కథనాల ప్రకారం, భక్తులు వెనుక నుంచి బలవంతంగా ముందుకు తోసుకోవడం వల్ల పరిస్థితి మరింత గందరగోళంగా మారింది. భాషా అడ్డంకులు కూడా కీలక పాత్ర పోషించాయి, ఎందుకంటే తమిళం, కన్నడ మాట్లాడే భక్తులు, పోలీసుల సూచనలు అర్థం చేసుకోలేకపోయారు. పోలీసులు మైక్ ద్వారా భక్తులను వెనక్కి జరగమని పలుమార్లు హెచ్చరించినా, వారు వినిపించుకోలేదు. మధ్యాహ్నం నుంచే భక్తుల రాక పెరిగిపోవడంతో గేటు ముందు భారీ గుంపు ఏర్పడింది. అయితే వెనుక భాగం ఖాళీగానే ఉండిపోయింది. గేట్లు తెరవకముందే భక్తులు ముందుకు దూసుకురావడం వల్ల పరిస్థితి అదుపు తప్పింది. ఈ గందరగోళంలో భక్తులు కిందపడిపోయి ఊపిరాడక మృతి చెందిన ఘటన తీవ్ర విషాదకరంగా మారింది. సమన్వయం లోపం, నిర్వాహకుల తగిన జాగ్రత్తలేని నిర్వహణ ఈ ఘోరానికి దారితీశాయి. ఈ సంఘటన తర్వాత తిరుమలలో రాజకీయ పోరాటాలు, అధికారి విబేధాలు, సమన్వయ లోపాలు వెలుగుచూశాయి. ముఖ్యంగా టీటీడీ చైర్మన్, ఈవో మధ్య జరిగిన వివాదం అధికార వ్యవస్థలో విబేధాల తీవ్రతను చూపించింది. తిరుమలలో ఉన్నత పదవులపై అధికారుల మధ్య ఆధిపత్య పోరు భక్తులకు సౌకర్యాల క్రమం తప్పడానికీ, దేవుడి సేవలో గౌరవాన్ని తగ్గించడానికీ దారితీస్తోంది. ఈ పరిణామాలు కేవలం భక్తి కోసం వచ్చిన భక్తుల జీవితాలకు ముప్పుగా మారడమే కాకుండా, తిరుపతి చరిత్రలో ఈ సంఘటనచెడు గుర్తింపును తీసుకొచ్చింది. దీనిని దృష్టిలో ఉంచుకొని పాలకులు, అధికారులు వారి ధర్మబద్ధమైన విధులను సమర్థంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. టీటీడీ పాలక మండలి, అధికారుల మధ్య నెలకొన్న విభేదాలు తొలగించడం, భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో సమన్వయాన్ని పెంపొందించడం కీలకంగా మారింది. వైకుంఠ ఏకాదశి రోజున జరిగిన ప్రమాదం విధ్వంసానికి కారణమైన లోపాలను గుర్తించి, బాధ్యత వహించాల్సిన వారు బాధ్యత స్వీకరించాలి. మృతుల కుటుంబసభ్యులు తీవ్ర శోకంలో మునిగిపోగా, గాయపడిన భక్తులు స్విమ్స్ ఆసుపత్రి, పద్మావతి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ప్రకటించినా, ఆ ప్రాణనష్టాన్ని పూడ్చలేకపోవడం బాధాకరం. ఈ ఘటనపై న్యాయ విచారణకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ప్రభుత్వం వెల్లడించింది. తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాల కోసం భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో, 90 కౌంటర్లను తొమ్మిది ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. మంగాపురం వంటి ఇతర ప్రాంతాల్లో టోకెన్ల జారీ చేయకపోవడం వల్ల తిరుపతిలో భక్తుల రద్దీ భారీగా పెరిగిందని పలువురు భక్తులు తెలిపారు. పురుషులు, మహిళలు, చిన్నపిల్లలు ఉన్నారని కూడా చూడకుండా, కొందరు భక్తులు బలవంతంగా ముందుకు దూసుకువెళ్లారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మధ్యాహ్నం నుంచే టోకెన్ల కోసం భారీగా భక్తులు కేంద్రాలవద్ద గుమికూడగా, రాత్రి 8గంటల వరకు ఒత్తిడి తారాస్థాయికి చేరింది. రాత్రి 9గంటల నుండి క్యూలైన్లలో ప్రవేశం ప్రారంభించడంతో, బైరాగిపట్టెడ, విష్ణు నివాసం, ఇందిరా మైదానం కేంద్రాలవద్ద తొక్కిసలాటలు చోటుచేసుకున్నాయి. ఈఘటన భక్తుల భద్రతాపరమైన ఏర్పాట్లలో లోపాలను మరోసారి వెలుగులోకి తెచ్చింది. భక్తులు, బాధితుల కుటుంబాలు ఈ విషాదానికి కారణమైన నిర్వాకంపై తీవ్రఆవేదనవ్యక్తం చేస్తున్నారు. తిరుపతిలో జరిగిన తొక్కిసలాట వంటి దుర్ఘటనలు భక్తులభద్రతను సవాలుగా నిలిపాయి. ఈ సమస్యల పరిష్కారానికి కొన్నిమార్గాలను సూచించడం అవసరం. టోకెన్ల జారీ పద్ధతిలో మార్పులు ముఖ్యమైనవి. భక్తులు ఆన్ లైన్‌లోనే టోకెన్లుపొందే విధానం అమలుచేస్తే కౌంటర్ల వద్దగుమికూడే పరిస్థితి తగ్గుతుంది. జాబితా ప్రకారం సమయ స్లాట్లు కేటాయించడం, ప్రత్యేకమైన అవసరాలు ఉన్నవారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించడం ప్రయోజనకరం. ప్రత్యక్ష కౌంటర్ల సంఖ్యను పెంచి, చుట్టుపక్కల ప్రాంతాల్లో వాటిని విస్తరించడమూ ఆవశ్యకం. టోకెన్ల సమయ నియంత్రణ ద్వారా భారీ సంఖ్యలో భక్తులను ఒకేసారి అనుమతించడం తగ్గించి, నియంత్రణతో దర్శనం అనుమతించవచ్చు. భద్రతా చర్యల్లో పోలీసుల సంఖ్యను పెంచి, క్యూలైన్‌లను సులభంగా నియంత్రించగల విధానా లు తీసుకోవాలి. ఎమర్జెన్సీ పరిస్థితుల కోసం మెడికల్ టీమ్స్‌ను సిద్ధంగా ఉంచడం కూడా కీలకం. సమాచార వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల భక్తులకు అవగాహన పెరుగుతుంది. స్పీకర్ల ద్వారా దిశానిర్దేశం చేసి గేట్లు తెరవడం లేదా క్యూలైన్ నియమాలు స్పష్టంగా తెలియజేయ వచ్చు. ప్రవాహ నియంత్రణలో భాగంగా, చిన్నచిన్న సమూహాలను మాత్రమే క్రమపద్ధతిలో అనుమతిస్తే, తొక్కిసలాట ముప్పు తక్కువ అవుతుంది. సంక్షిప్తంగా, భక్తుల సంఖ్య తగ్గించే ప్రయత్నాలు, భద్రతా సిబ్బంది మెరుగుదల, సాంకేతిక పరిష్కారాలు, స్పష్టమైన సమాచార మార్గాలు తీసుకుంటే ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా నియంత్రించవచ్చు. ●

# 111 మంది రైతుల ఆమరణ దీక్ష

## 101 మంది రైతుల ఢిల్లీ ఛలోమార్చ్



**ఛండీఘర్, జనవరి 16:** రైతు సమస్యలపై కేంద్రం ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరుతూ నిరవధిక నిరాహారదీక్ష చేపట్టినరైతునేత జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్‌కు మద్దతుగా హార్యానా సరిహద్దు ఖనౌరీలో 111 మందిరైతులు నిరవదిక దీక్షను చేపట్టిన సంగతి తెలిసిందే.మరోవైపు జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్ దీక్షను విరమింపచేసేందుకు కేంద్రం రైతులకిచ్చిన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని కోరుతూ మరో 101 మంది రైతులు ఢిల్లీకి శంభు సరిహద్దుల మీదుగా మార్చ్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈనెల 21వ తేదీ శంభు సరిహద్దునుంచి ఈ ర్యాలీ జరుగుతుంది, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తమ డిమాండ్లను నెరవేర్చుకునేందుకే ఈ ర్యాలీచేస్తున్నట్లు రైతులు తెలిపారు. కనీస మద్దతుధరకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. కిసాన్ మజ్దూర్ మోర్చా నాయకుడు కోఆర్డినేటర్ సర్వన్‌సింగ్ పాంధేర్ మాట్లాడుతూ 101 మంది రైతులు గతంలోమూడు పర్యాయాలు ఢిల్లీకి మార్చి నిర్వహించేందుకు సిద్ధం అయ్యారని డిసెంబరు ఆరు, ఎనిమిది, 14వ తేదీల్లో శంభు సరిహద్దునుంచి ఈ ర్యాలీ తీయాలని నిర్ణయించారని, అయితే హార్యానా పోలీసులు ఈర్యాలీని భగ్నం చేసారన్నారు. రైతుల డిమాండ్లను అంగీకరించకపోగా కేంద్రం కావాలనే తిరస్కరిస్తోందని, నిరంతర నిరసన ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. ఎస్‌కెఎం, కెఎంఎంలు రెండూ కూడా 101 మంది రైతులతో మార్చ్‌ను ఈ నెల 21వ తేదీ నిర్వహించాలని నిర్ణయించాయన్నారు. ప్రభుత్వం డిమాండ్లను పెడచెవిన పెడుతోందని చర్చలు జరిపేందుకు కూడా సిద్ధంగా లేదని ఆయన ఆరోపించారు. అందువల్లనే రెండు రైతు వేదికలుకూడా తమ నిరవధిక ఆందోళనను మరింత ఉధృతం చేయాలని నిర్ణయించినట్ల తెలిపారు. ఈనెల 15వ తేదీనే 111 మంది రైతులు ఆమరణదీక్షకు పూనుకున్నారు. తమ రైతునేత దల్లేవాల్‌కు మద్దతుగా ఈ దీక్షలుచేస్తున్నట్లు తెలిపారు. రైతు నాయకుడు జగ్‌జీత్ సింగ్ దల్లేవాల్ నిరవధిక దీక్ష గత ఏడాది నవంబరు 26వ తేదీ ఖనౌరి సరిహద్దు వద్ద ఆమరణదీక్షకు పూనుకున్నారు. నేటికి 52 రోజులుగా ఆయన దీక్షలోనే కొనసాగుతున్నారు. ఇదే దీక్షను కొనసాగిస్తే ఆయన కీలక అవయవాలు దెబ్బతినేప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరించినా ఆయన పెడచెవిన పెడుతున్నారు. దీనితో బిఎన్‌ఎస్‌ఎస్ సెక్షన్ 163 పరిదిలో హార్యానా పోలీసులు నిషేధాంక్షలు ప్రకటించారు. గతేడాది ఫిబ్రవరి 13వ తేదీనుంచి రైతులు పంజాబ్ హార్యానా సరిహద్దుల్లో దీక్షలుచేస్తున్న సంగతి తెలిసిందే. ఢిల్లీకి మార్చ్ చేయాలని నిర్ణయించినా పోలీసులు భగ్నంచేసారు. తమ పంటలకు గిట్టుబాటుధరలు లభించాలని, అలాగే కనీసమద్దతుధరలను చట్టబద్ధంచేయాలని కోరుతున్న సంగతి తెలిసిందే.




# దేశ చరిత్రను వక్రీకరిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్

## బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ధ్వజం

**కోల్‌కత్తా, జనవరి 16:** అయోధ్యలో రామ మందిరం ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఇటీవలచేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ దేశచరిత్రను వక్రీకరించడానికి ఆర్‌ఎస్‌ఎస్ పన్నుతున్న పథకమని విమర్శించారు. భగవత్ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నానని అవిభారత దేశ చరిత్రకు వ్యతిరేకమైనవని ఇటువంటి రాజ్యాంగ వ్యతిరేక అసంబద్ధమైన వ్యాఖ్యలతో దేశ చరిత్రను వక్రీకరించే ప్రయత్నంచేస్తున్నారు. దేశాన్ని మతం ఆధారంగా విభజించాలని చూస్తే మేం ఊరుకోమని దేశం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని మమతా అన్నారు.

ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్‌బాగెల్ మాట్లాడుతూ భగవత్ తన వ్యాఖ్యల ద్వారా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి అసంఖ్యాక త్యాగాలుచేసిన వారిని అవమానించారని దుయ్యబట్టారు. ఆయన ప్రకటనను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలను బిజెపి తప్పుగా వక్రీకరించి ప్రచారంచేస్తోందని విమర్శించారు. దేశానికి నిజమైన స్వాతంత్ర్యం రామమందిరప్రతిష్టాపన రోజునే వచ్చిందని ఇటీవల ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్‌మోహన్ భగవత్‌చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు.



# బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కు కత్తిపోట్లు

## ప్రాణాపాయం లేదన్న వైద్యులు

**ముంబయి, జనవరి 16:** బాలివుడ్ చిత్రపరిశ్రమ ఒక్కసారిగా ఖంగుతిన్నది. ప్రముఖనటుడు సైఫ్ ఆలీఖాన్‌పై చోరీకి వచ్చిన నిందితుడు కత్తిపోట్లకు గురిచేసాడన్న అంశం బాలివుడ్ మొత్తం తెల్లారేసరికి పాకిపోయింది.ముంబయిలోని బాంద్రాలో సైఫ్ ఆలీఖాన్ నివాసంలోనే గురువారం తెల్లవారుజామున 2.30 గంటలకు ఈ హీరోపై దాడిజరిగింది. సైఫ్ ఆతడి కుటుంబసభ్యులు మంచి నిద్రలో ఉండగా మెట్లమార్గం గుండా ఇంట్లోకి ప్రవేశించిన ఒక దుండగుడిని గుర్తించి సైఫ్ రెండో కుమారుడు జేహ్ కేర్‌టేకర్ అరుపులు కేకలు వేయడంతో సైఫ్ వెంటనే మేలుకొని వచ్చాడు. దుండగుడిని ప్రతిఘటించిన సైఫ్‌పై ఈ దుండగుడు తనవద్ద ఉన్న కత్తితో ఆరుసార్లు పొడిచాడు. ఈక్రమంలోనే సైఫ్ వెన్నుముకలో దుండగుడి కత్తిమొన అలాగే ఉండిపోయిందని వైద్యులు సైతం తెలిపారు. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి మొత్తం వివరాలను సేకరించారు.పక్కింటి సిసి ఫుటేజిని పరిశీలించినపోలీసులు ఒక ఆగంతకుడు మెట్లు దిగి వెళుతున్నట్లు గుర్తించారు. మెట్లమార్గంతోనే దుండగుడు ప్రవేశించి తిరిగి అలాగే పరారయినట్లు కూడా పోలీసులు గుర్తించారు.

ఏడు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి తక్షణమే గాలింపు చర్యలుచేపట్టారు. కాగా అగ్నిప్రమాదాలు సంభవించే సమయంలో వినియోగించే మెట్ల మార్గంలోనే దొంగ సైఫ్ ఇంట్లోకి ప్రవేశించాడని తేలింది. అయితే నిందితుడు దొంగతనం కోసమే వచ్చినట్లు భావిస్తున్నామని ఇప్పటికే నిందితుడిని గుర్తించారని, పదిబృందాలు ఈకేసు దర్యాప్తుకోసం పనిచేస్తునాననయని స్థానిక డిసిపి దీక్షిత్ గేడమ్ పేర్కొన్నారు.సైఫ్ కుటుంబంలో పనిచేసేఐదుగురు సిబ్బందిని ప్రశ్నించారు. నటుడుఉండే హౌసింగ్ సొసైటీలో కొన్ని ఇళ్లకు మరమ్మతులు జరుగుతున్నాయి. దీనితో బయటనుంచి పనివారు వచ్చిపోతున్నారు. కాగా ఆరు కత్తిగాయాలు తగలిన సైఫ్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించేందుకు కార్లు సిద్ధంగా లేకపోవడంతో పెద్దకుమారుడు ఇబ్రహీం ఆలీఖాన్ ఆటోలో ఆసుపత్రికి తీసుకువెళ్లాడు. లీలావతి ఆసుపత్రిలోచేరిన సైఫ్‌కు వైద్యులు వెన్నెముకలో దిగబడిన 2.5 అంగుళాల కత్తిముక్కను వెలికితీసి శస్త్రచికిత్స చేసి ద్రవాలు లీక్ కాకుండా కట్టడిచేసారు. అలాగే మణికట్టు ఇతర భాగాల్లో జరిగిన గాయాలకు కాస్మెటిక్ సర్జరీచేసి అప్పటికప్పుడు తక్షణ చికిత్సలుచేసారు.

అక్కడి ఇళ్లల్లో ఫ్లోర్ పాలిషింగ్‌చేసే కార్మికులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా సైఫ్ ఆలీఖాన్‌పై దాడి బిష్ణోయ్ గ్యాంగ్‌పనే అంటూ వస్తున్న వార్తలను పోలీసులు ఖండించారు. ఈ దాడికి బిష్ణోయ్ గ్యాంగ్‌కు ఎలాంటిసంబంధం లేదని తేల్చి చెప్పారు. నిందితుడు కేవలం సొమ్ములకోసమే ఇంటికి వచ్చినట్లు భావిస్తున్నామన్నారు. సిసిటివి ఫుటేజి ఆధారంగా నిందితుడి ఫోటోను కూడా విడుదలచేసారు.

కాగా బాలివుడ్ చిత్రపరిశ్రమలోని సీనియర్ నటుడిపై జరిగిన దాడి ఇపుడు రాజకీయ రంగు పులుముకుంది. సాక్షాత్తూ సంపన్నవర్గంలోని ప్రముఖ నటుడికే భద్రత కరువైతే ముంబయిలో సామాన్యమధ్యతరగతిప్రజల సంగతేమిటంటూ థాకరే శివసేన, ఆమ్ ఆద్మీపార్టీ కాంగ్రెస్‌లు బిజెపిపై దుమ్మెత్తిపోస్తున్నాయి. దీనిపై ముఖ్యమంత్రి ఫడ్నవిస్ స్వయంగా రంగంలోకి దిగి కౌంటర్లు ఇస్తుండటం గమనార్హం. యాక్టర్‌పై దాడిని శాంతిభద్రతల సమస్యకు ముడిపెట్టవద్దంటూ ఆయన హితవు పలికారు.

# హిండెన్‌బర్గ్ రిసెర్చి సంస్థకు మూత!

## కార్యకలాపాలు విరమిస్తున్నట్లు ప్రకటించిన నాథన్ ఆండర్సన్



**న్యూఢిల్లీ, జనవరి 16:** హిండెన్‌బర్గ్ రీసెర్చ్ అమెరికాకు చెందిన షార్ట్ సెల్లింగ్ సంస్థ. ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక ఏ స్థాయిలో ప్రకంపనల్ని సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. దేశ కార్పొరేట్ వర్గాల నుంచి రాజకీయ రంగం దాకా ఈ అంశం కుదిపేసిన విషయం తెలిసిందే. ఆ సంస్థ ఇచ్చిన రిపోర్ట్ దెబ్బకి అదానీ షేర్లు కుదేలయ్యాయి. ఈ సంస్థ రిపోర్ట్ భారత స్టాక్ మార్కెట్లనుకూడా వణికించింది.అయితే తాజాగా ఈ సంస్థ సంచలన నిర్ణయం ప్రకటించింది. కంపెనీ కార్యకలాపాలను మూసివేస్తున్నట్లు సంస్థవ్యవస్థాపకుడు నాథన్ ఆండర్సన్ తాజాగా ప్రకటించారు. సంస్థ మూసివేత గురించి కొంత కాలంగా తన ఆత్మీయులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులతో చర్చించినట్లు చెప్పారు. అనేక చర్చల అనంతరం సంస్థను మూసివేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత వెనుక ఎలాంటి బెదిరింపులు, భయాలు, ఆరోగ్య కారణాలు,వ్యక్తిగత అంశాలూ లేవని స్పష్టం చేశారు. తమ ప్రణాళికలు, ఐడియాలు ముగియడంతోనే ఈ నిర్ణయానికి వచ్చినట్లు వివరించారు.

హిండెన్‌బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే. సంస్థ స్థాపించినప్పుడు నన్ను నేను నిరూపించుకునేందుకు ఎంతో కష్టపడేవాడిని. అయితే ఇప్పుడు నేను కంఫర్ట్‌జోన్‌లో ఉన్నానని అనిపిస్తోంది. ఈ సంస్థ వల్ల ఎంతో సాహసం చేశాను. ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా. అయినప్పటికీ ఎంతో ఉత్సాహంగా పనిచేశా. ఇదంతా నాకో ప్రేమకథలా అనిపిస్తోంది. ఇకపై నా భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి పెడతాను అని నాథన్ అండర్సన్ పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.

అదానీ గ్రూప్‌పై 106 పేజీల రిపోర్ట్‌నురిలీజ్ చేసింది. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతున్నదని, స్టాక్ మార్కెట్లలో గ్రూప్ కంపెనీల షేర్ల విలువ పెరిగేలా అక్రమాలకు దిగుతున్నదని సంచలన ఆరోపణలు చేసింది. దీంతో అదానీగ్రూప్ మార్కెట్ విలువ ఏకంగా రూ.12 లక్షల కోట్లు హారించుకుపోయింది. అదానీ సంస్థల్లో ఆయా కంపెనీల పెట్టుబడులు, ముఖ్యంగా ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసి కొన్న వాటాలపై పెద్ద ఎత్తున దుమారం రేగింది. చివరకు అదానీ వ్యాపార విస్తరణకు కేంద్రంలోని నరేంద్రమోడీ సర్కార్ సహకరించిందని, దీనిపై లోతుగా దర్యాప్తు జరగాలని పార్లమెంట్‌లో విపక్షాలన్నీ పట్టుబట్టింది తెలిసిందే.

# కాశ్మీర్‌లో అంతుచిక్కని మరణాలు

## నెలన్నర వ్యవధిలో 15 మంది మృతి!




**శ్రీనగర్, జనవరి 16:** జమ్ముకశ్మీర్‌లోని రాజౌరీని అంతుచిక్కని మరణాలు వెంటాడుతున్నాయి. జిల్లాలోని బుధాల్ గ్రామంలో గడిచిన నెలన్నర వ్యవధిలో అనుమానాస్పద రీతిలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 15కు చేరుకుంది. మరో చిన్నారి పరిస్థితి విషమంగా ఉంది. అయితే ఈ మరణాలకు బ్యాక్టీరియా లేదా వైరస్ కారక సాంక్రమిక వ్యాధులు కారణం కాదని ప్రాథమికంగా తేలినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఇక్కడి పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పిన ప్రభుత్వం దర్యాప్తు కోసం 11 మందితో ప్రత్యేకబృందాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. రాజౌరీ జిల్లాలోని బుధాల్ గ్రామంలో గత డిసెంబర్ 7న సహపంక్తి భోజనం నిర్వహించారు. ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు ఇక్కడ భోజనం చేసిన అనంతరం అస్వస్థతకు గురికాగా వారిలో అయిదుగురు ప్రాణాలు కోల్పోయారు. డిసెంబర్ 12న మరో కార్యక్రమంలో విందు ఆరగించిన మరో కుటుంబంలోని తొమ్మిదిమంది అనారోగ్యం బారినపడ్డారు. అందులో ముగ్గురు చనిపోయారు. జనవరి మూడోఘటన చోటుచేసుకుంది. ఓ కుటుంబంలోని పదిమంది తీవ్ర అస్వస్థతకు గురికాగా ఆరుగురు చిన్నారులే. వీరిలో ఓ పదేళ్ల బాలిక చనిపోగా 15 ఏళ్ల అబ్బాయి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఇలా గడిచిన నెలన్నర వ్యవధిలోనే మొత్తంగా 15 మంది చనిపోవడం ఆ గ్రామంలో భయాందోళనలకు కారణమైంది. ఈ అంతుచిక్కని మరణాలకు గల కారణాలను గుర్తించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ముమ్మర ప్రయత్నాలు చేసింది. బాధితుల నుంచి నమూనాలను సేకరించి దేశవ్యాప్తంగా ఉన్న అత్యున్నత ల్యాబ్‌లకు పంపించింది. ఎన్ఐవి, ఎన్‌సిడిసి, ఎన్ఐటిఆర్, డిఆర్‌డిఇతో పాటు చండీగఢ్, జమ్మూలలో ఉన్న పరిశోధక ల్యాబ్‌లలో పరీక్షించినప్పటికీ వైరస్ లేదా బ్యాక్టీరియా కారకాలు లేవని తేలింది. ఐటిఆర్ నిర్వహించిన విశ్లేషణలో మాత్రం ఆ నమూనాల్లో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు గుర్తించింది. దీంతో మరింత అప్రమత్తమైన ప్రభుత్వం అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని వివిధ శాఖలను ఆదేశించింది. తొలి ఘటన వెలుగు చూసిన మరుసటి రోజే అక్కడి ఆహార, నీటి నమూనాలను సేకరించేందుకు వైద్య బృందాన్ని రంగంలోకి దింపినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. సీనియర్ వైద్యులు, పరిశోధకులు తాజా పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపింది. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవసరమైన చర్యలన్నీ తీసుకుంటోందని జమ్మూ కశ్మీర్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సకీనా ఇటూ పేర్కొన్నారు.

# ఎన్నికల్లో కృత్రిమ మేధ వినియోగంపై ఇసి నజర్

**న్యూఢిల్లీ, జనవరి 16:** అన్నిరంగాల్లోను కృత్రిమమేధ వినియోగం భారీ ఎత్తున పెరుగుతున్న సంగతి తెలిసిందే. ఇపుడు ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో కూడా ఆయా పార్టీలు దీన్ని వినియోగిస్తున్నాయి. కొన్నిపర్యాయాలు పార్టీలు సృష్టించే తప్పుడు కంటెంట్ ఓటర్ల అభిప్రాయాలను మార్చే అవకాశం ఉన్నందున ఎన్నికల కమిషన్ అప్రమత్తం అయింది. ఈ క్రమంలోనే అన్ని పార్టీలకు సూచనలు జారీ చేసింది. ఎన్నికల ప్రచారంలో ఎఐని వినియోగిస్తున్న పార్టీలు వారు సృష్టించే కంటెంట్ పారదర్శకంగా ఉండాలని ఇసి సూచించింది. అభ్యర్థులు వాటిపై జవాబుదారీతనంతో వ్యవహరించాలని అడ్వయిజరీలో పేర్కొంది. ఈ టెక్నాలజీ ద్వారా క్రియేట్‌చేసిన ఆడియో, విడియోలు చిత్రాలపై ఎఐ జనరేటెడ్, సింథటిక్ కంటెంట్ వంటి సంకేతాల లేబుళ్ల ఉండాలి. ప్రచార ప్రకటనలను వ్యాప్తిచేసే సమయంలో సింథటిక్ కంటెంట్ వినియోగించినా దానికి డిస్‌క్లెయిమర్స్ ఇవ్వాల్సి ఉంటుంది. కాగా ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీలు ఎఐని వినియోగిస్తున్నాయి. దీనితో నకిలీ కంటెంట్ ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలవేళ బాధ్యతాయుతంగా వ్యవహరించేందుకు కీలక నిర్ణయం తీసుకున్న ఈసీ కొత్త నిబంధనలతో అడ్వయిజరీ జారీచేసింది. అయితే సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లు వేదికగా నైతికత బాధ్యతాయుతంగా నడుచుకోవాలని గత ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ ఇసి మార్గదర్శకాలు జారీచేసింది.

# ట్రంప్ బెదరింపులపై ఎదురుదాడికి కెనడా పిఎం యత్నం



**ఒట్టావా, జనవరి 16:** భరించలేని స్థాయిలో టారిఫ్‌లు విధిస్తానని అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదరిస్తున్న నేపథ్యంలో కెనడా ప్రధాని ట్రూడో మరోసారి స్పందించారు. తాము వాణిజ్య యుద్ధాన్ని కోరుకోవడం లేదని.. అవసరమైతే మాత్రం దానికి ప్రతిస్పందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. దేశ రాజధానిలో ఆయన ప్రావిన్షియల్, టెరిటోరియల్ నాయకులతో సమావేశమై అమెరికా నుంచి పొంచి ఉన్న టారిఫ్‌ల ముప్పుపై చర్చించారు. ప్రతిస్పందన విషయంలో ఉన్న ప్రతి అవకాశాన్ని చర్చించినట్లు ట్రూడో పేర్కొన్నారు. దీని వల్ల వచ్చే భారాన్ని కెనడాలోని అన్ని ప్రాంతాలు సమానంగా పంచుకోవాలని.. ఏదో ఒక ప్రాంతంపై మాత్రమే మోపకూడదని నిర్ణయించుకొన్నట్లు చెప్పారు. అమెరికా నుంచి జరిగే దిగుమతి చేసుకొనే స్టీల్, గాజు ఉత్పత్తులపై, ఫ్లోరిడా ఆరెంజ్ జ్యూస్‌పైనా టారిఫ్‌లు విధించాలని నిర్ణయించారు. మరోవైపు అల్బార్టా ప్రావిన్స్ ప్రీమియర్ డేనియల్ స్మిత్ స్పందిస్తూ.. అమెరికాకు చమురు, విద్యుత్తు ఉత్పత్తి తగ్గిపోతే ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కెనడాలోని ఆ ప్రావిన్స్‌నుంచే అత్యధికంగా చమురు అమెరికాకు ఎగుమతి అవుతుంది. కానీ, ఒంటారియో ప్రీమియర్ మాత్రం దేశం మొత్తం ఒక్కటిగా ట్రంప్‌ను ఎదుర్కోవాలని పేర్కొన్నారు. ఇక అమెరికా-కెనడాలు కీలక వ్యాపార భాగస్వాములు. అమెరికాలోని 36 రాష్ట్రాలకు అత్యధిక ఎగుమతుల కేంద్రంగా కెనడా నిలిచింది. నిత్యం 3.6 బిలియన్ డాలర్ల విలువైన వస్తుసేవలు సరిహద్దులు దాడి వెళుతుంటాయి. ఇప్పటికే కెనడా ప్రభుత్వం సరిహద్దు భద్రతకు బిలియన్ డాలర్లు వెచ్చించాలని నిర్ణయించింది. ముఖ్యంగా మాదకద్రవ్యాలు, మానవ అక్రమ రవాణాను కట్టడి చేయడానికి ఈ మొత్తం వినియోగించనుంది. ట్రంప్ సోమవారం అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.



## కాల్పుల విరమణ ఒప్పందం వేళ..

# గాజాపై విరుచుకుపడిన ఇజ్రాయెల్

**జెరూసలేం, జనవరి 16:** పదిహేను నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలుకుతూ బుధవారం ఇజ్రాయెల్-హమాస్ ఓ అంగీకారానికి వచ్చినట్లు అధికారిక వర్గాలు వెల్లడించిన కొన్ని గంటల్లోనే ఇజ్రాయెల్ గాజాపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. గాజా కాల్పుల విరమణ ఒప్పందం ఆదివారం నుంచి అమలులోకి రానున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ గాజాపై పెద్దఎత్తున విరుచుకుపడింది. ఈ చర్యలతో స్థానికులు భయభ్రాంతులకు గురయినట్లు సివిల్ ఎమర్జెన్సీ సర్వీస్ వెల్లడించింది. దాడిలో పదుల సంఖ్యలో భవనాలు కుప్పకూలగా.. పలువురు గాయపడినట్లు పేర్కొంది.

అక్టోబరు 7, 2023న సరిహద్దులు దాటి ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించి 1200 మంది ఇజ్రాయెల్ పౌరులను హతమార్చి, 250 మందిని బందీలుగా చేసుకోవడంద్వారా హమాస్ మధ్య ఆసియాలోయుద్ధానికి బీజంవేసింది. హమాస్‌కు మద్దతుగా హెజ్‌బొల్లా, హూతీ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై దాడులకు దిగాయి. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పరస్పర క్షిపణి దాడులకు పాల్పడ్డాయి. 46 వేల మంది పాలస్తీనియన్లు ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందారు. ఈ యుద్ధాన్ని నివారించడానికి ప్రపంచ దేశాలు కృషిచేస్తున్నాయి. ఈనేపథ్యంలో కొన్ని నెలలుగా కాల్పుల విరమణ కోసం ఈజిప్టు, ఖతార్ ఇరు పక్షాలతో చర్చలు జరుపుతూ వచ్చాయి.

ఈ ఒప్పందానికి అమెరికా మొదటి నుంచి మద్దతుగా ఉంది. ప్రస్తుతం జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఖతార్ మధ్యవర్తిత్వం వహించింది. ఎట్టకేలకు కాల్పుల విరమణ ప్రతిపాదనకు అంగీకరించినట్లు హమాస్ తెలిపింది. అయితే ఒప్పందం తుది ముసా యిదాపై ఇంకా కసరత్తు జరుగుతోందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం పేర్కొంది. మరోవైపు తాజా ఒడంబడికకు నెతన్యాహు కేబినెట్ ఆమోదం తెలపాల్సి ఉంది. కొద్ది రోజుల్లోనే ఈ లాంఛనం పూర్తి కావచ్చుని భావిస్తున్నారు. ఈ ఒప్పందం ఆదివారం నుంచి అమలులోకి వస్తుందని ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్ రహ్మాన్ అల్‌థానీ ప్రకటించారు.





# సమాధిని తవ్వి మృతదేహం వెలికితీత

## కేరళలో ఉద్రిక్తంగా మారిన స్వామి జీవసమాధి

**తిరువనంతపురం, జనవరి 16:** రాష్ట్రరాజధాని తిరువనంతపురంలో గోపన్‌స్వామి అనే వ్యక్తి జీవసమాధి అంశం వివాదాస్పదంగా మారింది. ఆ సమాధిని తవ్వాలని హైకోర్టు ఉత్తర్వులు జారీచేయడంతోపోలీసులు సమాధిని తవ్వి ఆయన మృతదేహాన్ని వెలికితీసారు. సమాధి వద్దకు ఉదయం ఏడు గంటల సమయంలో చేరుకున్నామని దానిని తవ్వడాన్ని కుటుంబ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించడంతో భారీ భద్రత నడుమ కాంక్రీటుతో నిర్మించిన గోపన్ స్వామి సమాధిని తవ్వామని పోలీసులు పేర్కొన్నారు. లోపల ఆయన మృతదేహం ధ్యాన స్థితిలో ఉందని,ఛాతివరకూ పూజాసామగ్రి నింపి ఉందని తెలిపారు. మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం తిరువనంతపురంలోని మెడికల్ కళాశాలకు తరలించినట్లు వెల్లడించారు. గోపన్‌స్వామి అలియాస్ మణ్యన్ జీవసమాధి అయ్యారని కొన్ని రోజుల క్రితం ఆయన కుటుంబీకులు పోస్టర్లు ప్రచురించారు. బంధువులు స్థానికులకు తెలియకుండా ఆతడిని నెయ్యటింకర లోని ఓ దేవాలయం సమీపంలో పూడ్చిపెట్టడంతో ఆయన మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే ఎవరూ చూడకుండా తనను సమాధి చేయాలని గోపన్ చెప్పినట్లు ఆయన కుమారులు సనందన్; రాజేశన్ పేర్కొన్నారు.

ఈ విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో సబ్ కలెక్టర్ ఆల్ఫ్రెడ్ ఓవీ తన సిబ్బందితో వెళ్లి సమాధిని తవ్వాలని ఆదేశించారు. ఈ చర్యను గోపన్‌స్వామి భార్య కుమారులు అడ్డుకున్నారు. దీనితో అధికారులు న్యాయపరంగా ముందుకు వెళ్లారు. సమాధిని తవ్వాలని హైకోర్టు ఆదేశించడంతో మరోసారి ఆప్రాంతంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ ఘటనపై విచారణ జరిపిన హైకోర్టు సమాధిని తవ్వి తీరాల్సిందేనని ఆదేశించింది.

# నేనేమీ నవాజ్‌షరీఫ్‌ను కాదు!

## మాజీ ప్రధానిపై ఇమ్రాన్ సంచలన వ్యాఖ్యలు

**కరాచి, జనవరి 16:** సైన్యంతో ఒప్పందంచేసుకుని జైలునుంచి బయటకు వచ్చేందుకు తానేమీ నవాజ్‌షరీఫ్‌ను కాదని పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ అన్నారు. ఎటువంటి వ్యూహాలు పన్నినా సైన్యంతో అంగీకారానికి వచ్చే ప్రసక్తేలేదన్నారు. జైళ్లలో ఉన్న పిటిఐ పార్టీకార్యకర్తలపట్ల అమానవీయంగా ప్రవర్తిస్తున్నారని సైన్యం, ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. పిటిఐ పార్టీకి సైనిక మద్దతుగల షెహబాజ్‌షరీఫ్ సర్కారుకు మధ్య సయోధ్య చర్చలుజరుగుతున్న వేళ ఆయన ఈమేరకు ట్వీట్‌చేసారు. పాకిస్థాన్‌లో రాజకీయ ఖైదీలపట్ల అమానవీయంగా ప్రవరిస్తున్నారు.

సైనిక కస్టడీలో ఉన్న మా పార్టీ కార్యకర్తలను తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారు. నేను కూడా వేధింపులకు లోనయ్యానని మా పార్టీని అణిచివేసేనక్రమంలో మొత్తం వ్యవస్థనే ఉల్లంఘించారని ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు, ఇతర న్యాయస్థానాలను ఆశ్రయించినా విచారణకు అనుమతించడంలేదన్నారు. అంతర్జాతీయ వేదికలపై గొంతు వినిపించడంతప్ప వేరే మార్గం లేకుండా పోయిందన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వంలో పల్లెసీమలు రూపురేఖలు మారుతున్నాయి.

**అభివృద్ధి,సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్ళు.**
**మూడు చిన్న గ్రామాల్లో ఒకే రోజు రూ 3.30 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం.**
**రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు ...**



**పాలకొల్లు: ప్రభాతవార్త :**ఎన్డీఏ ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళు అని, పల్లెసీమలు రూపురేఖలను మార్చి ప్రజల్లో ఆనందాన్ని చూడాలన్నదే ప్రభుత్వ ఆశయం అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.గురువారం పాలకొల్లు మండలం వెలివెల, చింతపర్రు, వడ్లవానిపాలెం గ్రామాల్లో రూ 3.30 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు మంత్రి రామానాయుడు శ్రీకారం చుట్టారు.మంత్రి రామానాయుడు స్వయంగా మోటరు సైకిల్ నడుపుతూ ప్రజలకు అభివాదాలు చేస్తూ,యోగ క్షేమాలను అడిగి తెలుసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.గ్రామాలలో ప్రజలు అడుగడుగునా మంత్రికి ఘన స్వాగతం పలికారు.మంగళ హారతులను ఇచ్చి నుదుటన కుంకుమ తిలకందిద్ది మంత్రి రామానాయుడుకి మహిళలు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ ఇవ్వాలంటూ గత ప్రభుత్వ ఐదేళ్ల అరాచక పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు.పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లిపోయారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్య పవన్ కళ్యాణ్ చొరవతో తిరిగి పరిశ్రమలను, పారిశ్రామిక వేత్తలను తీసుకువచ్చి పరిశ్రమలు నెలకొల్పి యువతీ యువకులకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. రాష్ట్రం 14 లక్షల కోట్లు అప్పు ఉన్నను సంక్షేమం అభివృద్ధికి నిధులు కొరత లేకుండా చూస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో పర్యటించినప్పుడు త్రాగునీరు సరిగా వచ్చుటలేదని వచ్చిన నీళు కల్లాపుకు మొక్కలకు పోసుకుంటున్నామని మహిళలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గ్రామంలో 60 శాతం నిధులు మంచినీళ్లు కొరకు వెచ్చిస్తున్నామని, ప్రతి ఇంటికి కుళాయి, పైప్ లైన్లు, మైక్రో ఫిల్టర్ బెడ్లు నిర్మించి ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరును రెండు పూటలూ పుష్కలంగా అందిస్తామని తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారం విడతల వారీగా కాకుండా ఒకేసారి పెన్షన్లను పెంచి ఒకటవ తారీఖునే ప్రతిగడపకి వెళ్లి అందజేస్తున్నామన్నారు.ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాసు సిలిండర్లు, నిరుద్యోగ యువతకు డీఎస్సీ ద్వారా 16500 పోస్టులు,ఒక హెక్టారుకు ఇన్పుట్స్ సబ్సిడీ 16 వేలు నుండి 25 వరకు పెంచామని అన్నారు.గత ప్రభుత్వం రద్దు చేసిన అన్నా క్యాంటీన్లు తిరిగి ప్రారంభించి, పేదవానికి రూ 15 రూపాయలకే మూడు పూటలు భోజనాలు, ప్రజలు ఆస్తులు కాపాడటానికి ల్యాండు టైటిలింగు యాక్టును రద్దు చేశామన్నారు. దశలు వారీగా ఇచ్చిన హామీలన్ని నెరవేర్చి, గుంతలు లేని రహదారుల ఆంధ్రప్రదేశ్ ను ప్రజలకు చూపిస్తామని మంత్రి తెలిపారు. 2047 నాటికి ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధిలో మొదటి స్థానంలోకి తీసుకెళ్లాలనే విజన్ తో చంద్రబాబు ఎంతో శ్రమించి పనిచేస్తున్నారని రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- ఏలూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికతనిఖీ.**
**-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్..**







**ఏలూరు టౌన్,జనవరి16,ప్రభాత వార్త :** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో టీం స్పిరిట్ తో పనిచేసి పేదలకు వైద్యసేవలు అందించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని నిర్వహించే డిఆర్సి సమావేశానికి హాజరయ్యే ముందు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ తనిఖీలో భాగంగా రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులను కలిసి ఆరా తీశారు. ఎముకల విభాగంలో ఎముకలకు సంబంధించిన చికిత్స నిమిత్తం వచ్చిన వ్యక్తితో మంత్రి మాట్లాడుతూ ఉదయం ఆసుపత్రికి ఎన్నిగంటలకు వచ్చారని మంత్రి అడుగగా 9 గంటలకు వచ్చానాని మంత్రికి తెలిపారు. తొమ్మిది గంటలకు వచ్చిన రోగులను ఇంతవరకు చూడకపోవడంపై మంత్రి డాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి రోగులకు సేవలు అందించాలని తెలిపారు. అదే విధంగా ఓపి కి సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకొని రోజువారీ ఓపిలు ఎంత వచ్చేది, వాటికి సంబంధించిన కంప్యూటర్ లో నమోదు చేసిన నివేదికను మంత్రి పరిశీలించారు. బ్లడ్ బ్యాంక్ ను పరిశీలించి బోర్డులో వివరించిన వివరాలు తప్పుగా ఉండడం గమనించి సంబంధిత సెంటర్ ఇన్ ఛార్జిని మంత్రి నిలదీశారు. డ్రైయినేజీ, సిసి రోడ్లు, పంపు లీకేజి లకు సంబంధించి ఫిబ్రవరి 28వ తేదీ లోగా డ్రైయిన్ లు, సిసి రోడ్లు, పూర్తిచెయ్యాలని వైద్య విధాన పరిషత్ ఇఇ ని మంత్రి ఆదేశించారు. లేని పక్షంలో చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు.కంటి విభాగాన్ని, ఐసియు, అభా రిజిస్టర్ ని మంత్రి తనిఖీ చేశారు. ఐసిలో వైద్య సేవలు పొందుతున్న రోగులను పరామర్శించి వారియొక్క ఆరోగ్య స్థితిగతులను, వైద్య సేవలను గురించి ఐసియు లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ల వివరాలను అధిగి తెలుసుకున్నారు. శ్యామ్ అనే వ్యక్తి మంత్రిని కలిసి తన భార్యా అంగవైకల్యంతో మంచానపడి జీవిస్తుందని 6 వేల రూపాయలు దివ్యాంగుల పెన్షన్ పొందుతున్నామని ,దీని స్థానంలో 15 వేలు రూపాయలు పించను మంజూరు చేయించమని మంత్రిని కోరగా మంత్రి ఆమెకు సంబంధించిన అర్జీని తీసుకొని విచారణ చేయిస్థామని తెలిపారు. ఆసుపత్రి తనిఖీ అనంతరం పాత్రికేయుల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరు జనరల్ ఆసుపత్రికి వైద్య సేవలు అందించడంలో మంచి పేరువుందని, జిల్లాలు విడిపోయినతర్వాత ఏలూరు జిల్లాలో జనరల్ ఆసుపత్రి ఉండటం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. 600 పడకలు గల ఈ ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సిగ్ సిబ్బంది సమన్వయంతో టీం స్పిరిట్ తో రోగులకు వైద్య సేలవలు అందించలో సమాయత్తం చేయడానికి కృషిచేస్తాని తెలిపారు. ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సింగ్ డిపార్ట్ పెంట్ వారీగా ఖాళీలు ఉన్నాయని, పేషెంట్ తరపున వీల్ చైర్స్ , పరికరాలు, యంత్రాలు, తర్వాత డిఆర్ సిలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆధ్వర్యంలో శాసన సభ్యులతో ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన చర్యలను తీసుకోవడానికి కృషిచేస్తామని చెప్పారు. గుండెకు సంబంధించిన వైద్యులు ఈ ఆసుపత్రికి అవసరమని పార్లమెంట్ సభ్యులు, దాతల సహాయాన్ని కోరతామని, అలాగే రాబోయే రోజుల్లో అన్ని ప్రాధమిక వైద్య సేవలుతోపాటు స్పెషాలిటీ చికిత్స ఉండేలాగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తనిఖీలో మంత్రి వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. యం.ఏస్.రాజు, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు, పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు మాజీ శాసన సభ్యులు గన్ని వీరాంజనేయులు, ఘంటా మురళి ,ఆసుపత్రి డాక్టర్లు, నర్సులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# బెల్ట్ షాపు నిర్వాహకుడికి పదివేల రూపాయలు జరిమానా




**తణుకు జనవరి 16 (ప్రభాతవార్త,) :**తణుకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఇరగవరం మండలం కత్తవపాడు గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న మురాల చిన్ని అనే వ్యక్తికి ఇరగవరం తాహసిల్దార్ మరియు మండల ఎగ్జిక్యూటివ్ పదివేల రూపాయల జరిమానా విధించారు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే ఇరగవరం మండలం కత్తవపాడు గ్రామంలో అనధికారికంగా మద్యం బాటిల్స్ విక్రయిస్తూ గతంలో పట్టుబడిన మురాల చిన్ని(54) అనే వ్యక్తిని ఇరగవరం తహసిల్దార్ మరియు మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో హాజరపరచగా అతని నుండి ఒక సంవత్సర కాలానికి బెల్ట్ షాపులు నిర్వహణ తదితర నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో ఉంటానని సత్ప్రవర్తన కోసం 1 సంవత్సర కాలానికి బాండ్ తీసుకోవడం జరిగింది. అయితే అతను రాసిచ్చిన సత్ప్రవర్తన బాండును ఉల్లంఘిస్తూ ఈ నెల రెండవ తారీఖున అనధికారికంగా మద్యం విక్రయిస్తూ 6 మద్యం బాటిల్స్ తో తిరిగి తణుకు ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడ్డాడు. దీనితో నిండితుడు మురాల చిన్ని నీ ఇరగవరం తాహసిల్దార్ మరియు మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి వద్ద హాజరుపరచగా , సత్ప్రవర్తన బాండ్లను ఉల్లంఘించి అనధికారికంగా బెల్ట్ షాపులు నిర్వహించినందు వలన పదివేల రూపాయల జరిమానా విధించారు. మరియు సదరు జరిమానాను నిందితుడు అలాగే ఈరోజు పదివేల రూపాయలను చలానా రూపంలో జరిమానాను చెల్లించాడు. అనధికారికంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మరియు తణుకు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో తరచుగా నేరములకు పాల్పడే వారిపై సంబంధిత తాహసిల్దారు వారి కోర్టు లో బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామని, వాటిలో వారు వ్రాసిచ్చిన సత్ప్రవర్తన బాండ్లను ఉల్లంఘించి తిరిగి నేరాలకు పాల్పడితే భారీ ఎత్తున జరిమానా లేదా జైలు శిక్ష తప్పదని ఈ సందర్భంగా తణుకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ .మణికంఠ రెడ్డి హెచ్చరించారు.

# పారిశుద్ధ్య కార్మికులకు నూతన వాహనాలు అందజేసిన ఎమ్మెల్యే ఆరిమిల్లి

**తణుకు జనవరి 16 (ప్రభాతవార్త):** తణుకు మున్సిపాల్టీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందికి చెత్తను సేకరించే పుష్ కట్స్ వాహనాలను తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద విడుదల చేశారు. పట్టణంలో గల 34 వార్డులలో చెత్తను సేకరించే నిమిత్తం పుష్ కట్స్ (పారిశుధ్య బండ్లు ప్రారంభించి అనంతరం పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆరమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ.తణుకు పట్టణంలో 34 వార్డులలో చెత్త సేకరణకు సంబంధించి మార్పులు తీసుకొచ్చి సక్రమంగా ప్రతి ఇంటి వద్ద నుండి చెత్తను సేకరించే విధంగా తణుకు మున్సిపాలిటీ ద్వారా దాదాపు 35 పుష్ కాట్స్ ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ 35 పుష్ కార్ట్స్ ద్వారా సిబ్బంది ఆయా వార్డులో ఉన్న ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి చెత్తని సేకరించి ఒక పాయింట్ లో పెట్టి ఆ పాయింట్ నుంచి డంపింగ్ యార్డ్ తరలిస్తారని అన్నారు.చెత్త సేకరణ ద్వారా పారిశుధ్యం చేసే విధంగా విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం చెత్త సేకరణకు ఆటోల ద్వారా కోటి 70 లక్షలు ఖర్చు పెడుతున్నారని దాన్లో సగభాగంతో ఈ యొక్క పుష్ కార్ట్స్ తో ఈ యొక్క పారిశుద్ధ్యన్ని పెంపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. దీనిలో భాగంగా ఇంకొక 14 మందిని అదనంగా పారిశుద్ధ కార్మికులను తీసుకోవడం కూడా జరిగిందని అన్నారు. మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు సుమారు రెండు లక్షలతో మగవారికి ఆడవారికి బట్టలు పంపిణీ చేశామని తణుకు మున్సిపాలిటీకి సంబంధించి పుష్ కార్డు ల కు సుమారు పది లక్షల వ్యయం




అయిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,మున్సిపల్ అధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొలిక్కిరాని సహకార సంఘ అధ్యక్షుల ఎంపిక కసరత్తు

**చాట్రాయి, జనవరి16, ప్రభాతవార్త :** చాట్రాయి మండలంలో సకార సంఘ అధ్యక్షుల ఎంపిక నేటి వరకు కొలిక్కి రాలేదు. మండలంలో ఏడు సహకార సంఘాలు ఉండగా ఇప్పటివరకు రెండు సహకార సంఘాలకు అధ్యక్షులు ఎన్నిక పూర్తి అయినట్టు తెలుస్తోంది. మిగిలిన నాలుగు సహకార సంఘాల ఎన్నికల్లో విపరీతమైన పోటీ ఉండటంతో మంత్రి వద్ద పంచాయతీ జరుగుతున్నట్టు తెలుస్తోంది. నరసింహారావు పాలెం సహకార సంఘానికి వైసిపి కి చెందిన తిని ఎంపిక చేస్తున్నారని అలకపాన్పు ఎక్కిన తెలుగుదేశం రాజీనామాల పర్వం కొనసాగుతోంది. నిన్నటి వరకు వైసిపి లో ఉండే కర్ర పెత్తనం చేసిన వారికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ వారికే పెద్దపీట వేస్తున్నారని దీనికి మంత్రి పార్థసారథి వత్తాసు పలుకుతున్నారని ఆరోపిస్తున్నారు. స్థానికంగా ఉన్న నాయకులను సంప్రదించకుండా ఏక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలుగుదేశం కార్యకర్తలు ఆవేశంతో ఊగిపోతున్నారు. అదేవిధంగా చనుబండ సహకార సంఘానికి కూడా అధ్యక్షునిగా ఒక కొలిక్కి రాలేదు. ఇక చిన్నంపేట సహకార సంఘానికి విషయానికి వస్తే మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు బొట్టు వరలక్ష్మికి కేటాయించాలని మంత్రిని అడగ్గా ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన దాఖలాలు కనపడలేదు. బురుగును సహకార సంఘానికి కూడా తీవ్రంగా కసరత్తు జరుగుతుంది. ఇక చాట్రాయి విషయానికొస్తే తెలుగుదేశం పార్టీలో రెండు వర్గాలు మాకు కావాలంటూ మాకు కావాలని పోటీ పడుతుండటంతో మంత్రి పార్థసారథి చాట్రాయి సహకార సంఘం అధ్యక్ష పదవిని జనసేనకు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఒక్కసారిగా పరిస్థితి తారుమారు అయింది. అయితే జనసేనకు చెందిన తుమ్మల జగన్ కు కేటాయించాలని ఒక వర్గం ముందుకు రాగా దీనికి ససేమేరా అని కొందరు అడ్డుపడటంతో తీవ్రస్థాయిలో కసరత్తు జరుగుతోంది. అయితే తుమ్మల జగన్ ను తెలుగుదేశం పార్టీలో బలమైన వర్గం కూడా వ్యతిరేకించటంతో మరో ఇద్దరు పేర్లు పరిశీలనలోకి వచ్చినట్టు తెలుస్తోంది. జనసేన పార్టీకి చెందిన సవరం రామారావు పేరును అధిష్టానం దాదాపుగా ఖరారు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఏది ఏమైనా సహకార సంఘ ఎన్నికలలో మంత్రి సారథి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శలు సర్వత్రా వినపడుతున్నాయి. తెలుగుదేశం పార్టీ కోసం గత 30 ఏళ్లుగా కష్టపడిన నాయకులకు గుర్తింపు ఇవ్వకుండా మంత్రిగా అనుకూలంగా ఉండే రోజు బాగా ఊదేవారికి ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శలు వినవస్తున్నాయి.



దీనివల్ల తెలుగుదేశం పార్టీకి చాట్రాయి మండలంలో నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. మంత్రి పార్థసారథి మండల స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి అభ్యర్థులు ఎంపిక చేసినట్లు అయితే బాగుండేదని గ్రామస్థాయిలో ఎవరి అభిప్రాయం లేకుండా ఇష్టానుసారంగా పేర్లు సిఫార్ చేయడంపై సర్వత్రా అసంతృప్తి వ్యక్తం అవుతోంది. ఏది ఏమైనా మంత్రి సారథి మండలంలో జరిగే పరిస్థితులపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## ప్రధానమంత్రి ఇంటర్ షిప్ యువతవినియోగించుకోవాలి

### కలెక్టర్ నాగరాణి



భీమవరం జనవరి 16 ప్రభాతవార్త :రానున్న ఐదేళ్లలో ఇంటర్ షిప్' పేరిట అవకాశం కలగనున్నదని జిల్లా నైపుణ్యాభివృద్ధిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఈ పథకం ద్వారా యువతకు అవకాశాలు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని, ఈ నెల 21వ టాప్-500కంపెనీల్లో ఇంటర్ షిప్ కు అవకాశం ఎంపికైన వారికి నెలకు రూ.5 వేలు చొప్పున ఏడాదికి అంతేకాకుండా ఏదైనా కంపెనీలో చేరే ముందు అందజేసే సుమారు కోటి మందికిపైగా యువతకు 'పీఎం కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. యువతలో చేపట్టడం జరిగిందని, టాప్-500 కంపెనీల్లో కలగనున్నాయన్నారు. జనవరి 14 నుంచి తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. కల్పించడం జరుగుతుందని, ఈ ప్రోగ్రాంకు రూ.60 వేల ఉపకార వేతనం లభిస్తుందని, రూ.6 వేలు (వన్ టైం గ్రాంట్) కూడా యువతకు అందుతుందన్నారు. పీఎం ఇంటర్ షిప్ లో చేరే వారికి వ్యక్తిగత బీమా కూడా ఉంటుందని, పి.ఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పి.ఎం సురక్షా బీమా యోజన వంటి కేంద్ర ప్రభుత్వ బీమా పథకాల ద్వారా ఇన్సూరెన్స్ కల్పిస్తారని, దీనికి కావాల్సిన ప్రీమియం సొమ్మును ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు https:pminter nship.mca.gov.in/login అనే వెబ్ సైట్ నందు లాగిన్ అయ్యి రిజిస్టర్ అవ్వాలన్నారు. ఈ స్కీంలో భాగస్వామ్యమయ్యే కంపెనీలు ఏడాది పాటు ఇంటర్ షిప్ అందిస్తాయని, గడువు సగం కాలం క్లాసులో, మిగతా సగం వాస్తవ ఉద్యోగ వాతావరణంలో అభ్యర్థులు గడపాల్సి ఉంటుందని తెలిపారు. 21-24 మధ్య వయస్సున్న యువత అర్హులన్నారు. ఎస్ ఎస్ సి పాసైన అభ్యర్థులతో పాటు పాలిటెక్నిక్, ఐటీఐ, బిఇ, బీఎస్సీ, బీఫార్మసీ, బీబీఏ వంటి డిగ్రీ ఉన్న వారెవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9988853335, 8712655686 సెల్ నంబర్ల నందు సంప్రదించాలన్నారు.

## గత ఐదేళ్లలో ఇరిగేషన్ వ్యవస్థను జగన్ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది

### - ఆచంట ఎమ్మెల్యే పితాని



పెనుమంట్ర, జనవరి-16, ప్రభాతవార్త: గత ఐదేళ్లలో ఇరిగేషన్ వ్యవస్థను వైయస్ జగన్మోహన్ రెడ్డి భ్రష్టు పట్టించారని, దానిని నీటి సంఘాల ద్వారా ఇరిగేషన్ వ్యవస్థలో జలసత్వాలను నింపాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. గురువారం పెనుమంట్ర మండలం మార్టేరు లోని శ్రీ వేణుగోపాల స్వామి ఆడిటోరియంలో నీటి సంఘాలు వాటర్ డిస్ట్రిబ్యూటర్ సంఘాల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘాల ప్రతినిధులు సమన్వయంతో శివారు భూములకు ప్రణాళికాబద్ధంగా సాగునీరు అందించాలని కోరారు. రైతాంగ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. డ్రైనేజీ, కాలువల పూడికతీత పనులు, అవుట్లెట్, ఇన్ లెట్, పనులు అవసరాలను బట్టి సిద్ధం చేయాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వ రైతు పక్షపాతి ప్రభుత్వం అని మరోసారి నిరూపించుకుందని అన్నారు. సార్వ పంటకు ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో డబ్బు జమ చేసిన ప్రభుత్వం ఏదైనా ఉంటే కూటమి ప్రభుత్వం ఒక్కటేనని అన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రైతాంగ సమస్యలు పరిష్కరించి రైతు పక్షపాతి ప్రభుత్వంగా రైతుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకునే ప్రభుత్వంగా ఉంటుందన్నారు. నూతనంగా ఎంపికైన పెనుమంట్ర వాటర్ డిస్ట్రిబ్యూటరీ సంఘం, సిద్ధాంతం వాటర్ డిస్ట్రిబ్యూటర్ సంఘం, కవిటం వాటర్ డిస్ట్రిబ్యూటర్ సంఘం పరిధిలోని నీటి సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు డైరెక్టర్లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్టేరు క్లస్టర్ ఇంచార్జ్ కర్రి అచ్యుతరామ రెడ్డి, ఆచంట మండలం పార్టీ అధ్యక్షులు కేత మీరయ్య, పెనుగొండ మండలం పార్టీ అధ్యక్షులు వెలిచేటి బాబు రాజేంద్రప్రసాద్, మార్టేరు డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు జక్కంశెట్టి సత్యనారాయణ, పెనుమంట్ర డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి, సిద్ధాంతం డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు తమ్మినీడి రామకృష్ణ వరప్రసాద్, ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, క్లస్టర్స్ ఇంచార్జ్ గణపతినీడి రామమోహన్ (రాంబాబు), పోడూరు మండల క్లస్టర్ ఇన్చార్జ్ రుద్రరాజు రమేష్ బాబు, జనసేన నాయకులు షేక్ మహమ్మద్ అలీ మార్టేరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోనాల శ్రీనివాసరెడ్డి, నెగ్గిపూడి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిర్లా బాలాజీ రెడ్డి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ



**తణుకు, జనవరి 17(ప్రభాత వార్త):** తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తన మానవత్వాన్ని చాటుకున్నారు. తణుకు పట్టణ పరిధిలోని బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులను దగ్గరుండి ఆసుపత్రికి తరలించడంలో సాయపడ్డారు. బుధవారం ఉదయం కూటమి నాయకులతో కలిసి కారులో అత్తిలి వెళుతుండగా వెంకట్రాయపురం అక్కమాంబ టెక్స్టైల్స్ వద్ద రెండు మోటారు సైకిళ్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికి గాయాలు కాగా అటుగా వెళుతున్న ఎమ్మెల్యే రాధాకృష్ణ కారుదిగి క్షతగాత్రుల యోగక్షేమాలు తెలుసుకుని తక్షణ సాయం కోసం తన సిబ్బందిని ఆదేశించారు. బాధితులకు సాయంగా నాయకులను తోడుగా చికిత్స నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీంతో ఎమ్మెల్యే రాధాకృష్ణ స్పందించిన తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ



చాట్రాయి, జనవరి 16,, ప్రభాతవార్త : రోటరీ క్లబ్ అఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో చాట్రాయి మండలం చనుబండ శివారు ,సి.గుడిపాడు గ్రామానికి చెందిన118 మంది నిరుపేద మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు బాలకోటిరెడ్డి, ప్రాజెక్టు కోఆర్డినేటర్ లక్ష్మి, ఆర్గనైజర్ వజ్రాల రాజ గోపాల్ చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలకోటిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన చెప్పారు. మహిళలు స్వయం సంపాదన పై మక్కువ చూపించాలని ఇందుకోసం స్వచ్ఛంద సంస్థలు అండగా ఉండేందుకు ముందుకు వస్తాయని చెప్పారు. ప్రతి కుటుంబంలో మహిళ ఆర్థికంగా బలపడితే ఆ కుటుంబంలో పిల్లలను కూడా విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు అవకాశాలు ఉన్నాయని చెప్పారు. వెనుకబడిన చాట్రాయి మండలంలో అనేకమంది నిరుపేద కుటుంబీకులు కాయకష్టం చేసుకుని జీవనం సాగిస్తున్నారని స్వయం సంపాదన అలవర్చుకుంటే ఇంట్లోనే సంపాదన చేసుకోవచ్చని చెప్పారు. అందుకోసమే రోటరీ క్లబ్ ముందుకు వచ్చి సి.గుడిపాడులో కుట్టుమిషన్లు పంపిణీకి శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి పోస్టుమాస్టర్ అత్తునూరి సత్యనారాయణ రెడ్డి, వజ్రాల రాజ గోపాల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాచేనమ్మ అమ్మవారిని దర్శించుకున్న విదేశీభక్తులు



పెనుమంట్ర, జనవరి-16, ప్రభాతవార్త: ఆచంట మండలం శ్రీ మాచేనమ్మ అమ్మవారిని సంక్రాంతి పండుగ పురస్కరించుకొని హైదరాబాద్, బెంగళూరు లో స్థిరపడిన ఆచంట పరిసర ప్రాంతాల ఉద్యోగ వ్యాపారస్తులు పెద్ద ఎత్తున దర్శనానికి వస్తున్నారు. ఇదే క్రమంలో స్వీడన్ లో ఉద్యోగం చేస్తున్న రాజమండ్రి కి చెందిన మహిళా భక్తురాలు అమ్మవారి దర్శనానికి మంగళవారం హంగేరీ, స్వీడన్ కు చెందిన మహిళలతో వచ్చారు. ఆలయ అర్చకులు మడిచర్ల శ్రీనివాస్, అయిలూరి వీరభద్రరావులు వీరికి ప్రత్యేక దర్శనం చేయించి పూజలు నిర్వహించారు. అమ్మవారి చిత్రపటాన్ని వారికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయం విచిత్రంగా ఉందని, దేశంలో అనేక ప్రదేశాలు తిరిగామని ఇలాంటి ఆలయం ఎక్కడా చూడలేదని సంతోషం వ్యక్తం చేశారు.

## విజేతలకు బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్ దంపతులు



లింగపాలెం జనవరి 16 ప్రభాతవార్త :సంబరాల్లో భాగంగా చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులకు ఎంపికైన వారి ఇంటి వద్దకు వెళ్లి బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే దంపతులు రోషన్ కుమార్, విజయ మరియు చింతలపూడి పట్టణ నాయకులు చిట్లూరు ధర్మరాజు. కొత్తపూడి శేషగిరి. తిరు మిల్లి రామారావు. చిట్లూరి రాజా. తదితరులు పాల్గొన్నారు

# 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15వతేదీ వరకు

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు నిర్వహించాలి



భీమవరం జనవరి 16 ప్రభాతవార్త : రహదారి ప్రమాదాలను జీరో శాతంకు తగ్గించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.. దీనికి సంబంధించిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు – 2025 గోడపత్రికలను, కరపత్రాలను, బ్యానర్లను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాల వల్ల ఒక ప్రాణాన్ని పోగొట్టుకున్నా తిరిగిరాని పరిస్థితి ఉందని, ఇతరుల పొరపాటు వల్ల ప్రాణాలు కోల్పోవచ్చని, ఎలా భద్రతగా ఉండవచ్చు అనేదానిపై అందరికీ విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. అజాగ్రత్తగా వాహనాన్ని నడపడం వల్లే 90 శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని, నిబంధనలను పాటించడం ద్వారా వీటిని నివారించవచ్చునని సూచించారు. తమ కుటుంబాలను, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొనైనా, భద్రతా నియమాలను పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. రహదారి భద్రతా నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ వర్గాల ప్రజలకు, వాహన డ్రైవర్లకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో జనవరి 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు నిర్వహించే జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా వివిధ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈనెల 17వ తేదీన రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు, డ్రైవింగ్ స్కూల్ ఇన్స్ట్రక్టర్స్, రిటైర్డ్ ఏపీఎస్ఆర్టీసీ సిబ్బందిలతో వాలంటీర్లను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఈనెల 18వ తేదీన డ్రైవర్లందరికీ ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించాలని, ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్, డ్రైవర్స్ అసోసియేషన్లను భాగస్వామ్యులను చేయాలన్నారు. 19వ తేదీన రహదారుల భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, 20, 21 తేదీల్లో జిల్లా రహదారుల భద్రత కమిటీ సమావేశం నిర్వహించి రహదారుల భద్రతపై సమీక్షించాలన్నారు. 22, 23 తేదీలలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి వాకథాన్ లు నిర్వహించడం, 24, 25 తేదీల్లో విద్యాసంస్థల్లో పనిచేస్తున్న డ్రైవర్స్, హెల్పర్స్, సూపర్వైజర్స్, యాజమాన్యం తో కలిపి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. 26వ రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలు, 27, 28తేదీలలో బైక్ ర్యాలీలు నిర్వహించడం లాంటి యాక్టివిటీలు చేపట్టాలన్నారు. 29, 30 తేదీల్లో హెల్మెట్ ధరించిన మహిళా ద్విచక్ర వాహనచోధకులతో ర్యాలీని, ఇలా వచ్చే నెల 15వ తేదీ వరకు రహదారి భద్రత మాసోత్సవాలలో పలు కార్యక్రమాలను నిర్వహించి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి టి.ఉమామహేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కే.ఎస్.ఎన్ ప్రసాద్, భీమవరం ఆర్టీసీ డిపో మేనేజర్ పి.ఎన్.వి.ఏం. సత్యనారాయణమూర్తి, ఏఎంవిఐలు ఎం.రవికుమార్, సత్యనారాయణ, ఫణి తేజ, ఆర్ అండ్ బి డిఇలు కుమార్, ప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ గగారియా, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాష ఔన్నత్యం అద్భుతమైనది



భీమవరం జనవరి 16 ప్రభాతవార్త :తెలుగు భాష ఔన్నత్యం అద్భుతమైనదని, తేనె లోలుకు తెలుగు భాషలో మహాకవులు రచించిన గ్రంథాలు యుగాంతం వరకు నిలుస్తాయని, గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు భాషాభివృద్ధికి విశేష సేవలందించారని ప్రముఖ తెలుగు పండితులు కలిగొట్ల గోపాల శర్మ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో వీరమ్మ పార్క్ లోని తెలుగు తల్లి విగ్రహం వద్ద గిడుగు రామ్మూర్తి పంతులు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగు భాషాభివృద్ధి సంఘం నాయకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ లు తెలుగు భాషకు అతి ప్రాముఖ్యత కల్పించి తెలుగు భాషకు న్యాయం చేయడం రామ్మూర్తి పంతులు లకు నిజమైన నివాళి అని అన్నారు. కళా రంజని నాటక పరిషత్ అకాడమీ సభ్యులు జవ్వాది శ్రీనివాస్, చైతన్య భారతి నాటక పరిషత్ సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ దిగ్గజాలైన తెలుగు కవులు కలం నుంచి జాలు వారిన గ్రంథాలు యుగాంతం వరకు ధరిత్రపై నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో కోయ రాంబాబు, ఏం సీతారామ ప్రసాద్, గాంధీ, భగత్ సింగ్, లక్ష్మణ్, ఎస్ కే చాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి అతిపెద్ద పండుగ

## జనసేన రాష్ట్ర ప్రోటోకాల్ ఇంచార్జ్ మల్లినీడి తిరుమలరావు




భీమవరం జనవరి 16 ప్రభాతవార్త :హిందూ సనాతన ధర్మంలో సంక్రాంతి అతి పెద్ద పండుగఅని గొబ్బెమ్మలు హరిదాసులు, గంగిరెద్దులు ముత్యాల రంగవల్లులు రైతులు భోగభాగ్యాలతో సమతూగి పల్లె పల్లెలో నిండు వెలుగు వెలుగుతూ కుటుంబ సమేతంగా బంధుమిత్రులతో శ్రేయోభిలాషులతో జరుపుకునే ఏకైక పండుగ సంక్రాంతి పండుగ అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రోటోకాల్ చైర్మన్ మల్లినీడి తిరుమలరావు (బాబీ) అన్నారు. ఆయన స్వగృహంలో సాంప్రదాయపద్ధంగా సంక్రాంతి పండుగ నిర్వహించారు. ప్రజలకు నిరంతరం ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ పాయింట్లు ల్లో విధి నిర్వహణ నిర్వహిస్తూ నిరంతర ప్రజాసేవ చేసే పోలీసులకు, లా అండ్ ఆర్డర్ లో నిరంతరం సేవ చేసే వారికి అలాగే వివిధ సంస్థల ద్వారా సేవలందించే వారికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రోటోకాల్ చైర్మన్ మల్లినీడి తిరుమలరావు (బాబీ) స్వీట్ బాక్సో అందిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సేవా తత్పరులను గౌరవించుకోవడం జరుగుతుందని ప్రస్తుతం కుటమి ప్రభుత్వం ప్రజలకు మంచి పరిపాలన అందిస్తూ ఎంతో సంతోషాలతో కూడిన సంక్రాంతి మీ పండుగను అందించారని అన్నారు. ఈ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చల్లా రాము పిల్లా నారాయణ మూర్తి నాగిడి శ్యామ్ యడ్లపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 500 ఆపిల్స్ తో బాల త్రిపుర సుందరికి అలంకరణ



భీమవరం జనవరి 16 ప్రభాతవార్త : ధనుర్మాసం సందర్భంగా భీమవరం మెంటేవారి తోటలోని విజయ కనకదుర్గ శ్రీచక్ర సహిత బాల త్రిపుర సుందరి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారికి సుమారు 500 ఆపిల్స్ తో ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ ఆలయ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో అకన రాంబాబు, నాగలక్ష్మి దంపతులచే అర్చకులు కొమ్ము శ్రీనివాస్ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం 500 యాపిల్స్ తో పూజ చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, బాల త్రిపుర సుందరి మహిళ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతన మానవ జన్మ సార్ధకతకు మార్గం - మంత్రి కొండపల్లి



భీమవరం జనవరి 16 ప్రభాతవార్త : ఆధ్యాత్మిక చింతనతో సత్యం ధర్మంతో గడపడం మానవ జన్మ సార్ధకతకు మార్గ దర్శకాలని ఆంధ్ర ప్రదేశ్ ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీపద్మావతి సమేత వెంకటేశ్వర స్వయ వారిని మంత్రి శ్రీనివాస్ దంపతులు దర్శించుకున్నారు. మందిర అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణ కుంభంతో స్వగతం పలికి ప్రత్యేక పూజలను నిర్వహించి ఆశీర్వచనం అందించి ఆలయ మర్యాదలతో వారిని సత్కరించారు. మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీ వాసులు ఆధ్యాత్మిక సామాజిక సాంస్కృతిక రంగాలకు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, సరిపిడకల రామారావు, జానపాటి మధుసూదన్ రావు, కుక్కల బాల తదితరులు పాల్గొన్నారు.

# మావుళ్ళమ్మను దర్శించుకున్న క్రికెటర్ నితిష్ కుమార్ రెడ్డి, పులపర్తి ప్రశాంత్



భీమవరం జనవరి 16 ప్రభాతవార్త :శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని ఇండియన్ క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి, భీమవరం శాసన సభ్యులు పులపర్తి రామాంజనేయులు తనయుడు పులపర్తి ప్రశాంత్ బుధవారం దర్శించుకున్నారు.వీరికి ఆలయ అర్చకులు పూజలు నిర్వహించినారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం, ప్రసాదాలు,అమ్మవారి ఫోటో అందచేసారు.

# కొమ్మర దేవాలయం రోడ్డు కు శంఖుస్థాపన .



అత్తిలి ల)– జనవరి 15 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం కొమ్మర గ్రామంలో నూతనంగా నిర్మించే రోడ్డు కు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధ కృష్ణ మాట్లాడుతూ ఎంతో మహిమ కలిగిన పల్లాలమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లే రోడ్డు నిమిత్తం గ్రామానికి చెందిన కోసూరి రామలింగరాజు కుటుంబ సభ్యులు ప్రైవేట్ స్థలం కొని అందజేయటం అభినందనీయమన్నారు. గ్రామస్తులు దేవాలయ అభివృద్ధికి సహకరించటం అభినందనీయమన్నారు. అనంతరం గ్రామ నాయకులు ఎమ్మెల్యే ఆరిమిల్లి ని సత్కరించారు. అనంతరం పాలూరు గ్రామంలో గల గ్రామ దేవతను సందర్శించి పూజలు చేసారు. అత్తిలి మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు , కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ , బోడపాటి సూర్యచంద్రరావు , దాసం బాబ్జి , పోలిశెట్టి చంటి , అల్లూరి ధనరాజు , ఉప సర్పంచ్ మన్యం దానరావు తదితరులు పాల్గొన్నారు.

# గవర్లపాలెం లో సంక్రాంతి సంబరాలు .



అత్తిలి – జనవరి 15 ( ప్రభాత వార్త ): ఇరగవరం మండలం రేలంగి శివారు గవర్లపాలెం ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతుల నిమిత్తం గవర్లపాలెం కు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు మళ్ల కామేశ్వరరావు కుమారుడు రాంబాబు లక్ష రూపాయలు విరాళంగా అందచేశారు. మండల విద్యాధికారి వి . శ్రీనివాసరావు , పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్ .డి .నూర్జహాన్ దాత రాంబాబును అభినందించారు . దాత రాంబాబు దంపతులను సత్కరించారు.

# మూడో రోజూ కొనసాగిన కోడిపందాలు.



అత్తిలి – జనవరి 15 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలంలో మూడో రోజు కూడా యధావిధిగా కోడిపందాలు జరిగాయి . అత్తిలి , కేఎస్ గట్టు , గుమ్మంపాడు , కొమ్మర తదితర గ్రామాలలో కోడిపందాలు నిర్వహించారు. అత్తిలి సూరపరాజు మిల్లు ఆవరణ లో నిర్వహించిన కోడిపందాలలు వీక్షకుల కోసం ప్రత్యేకంగా గ్యాలరీలు ఏర్పాటు చేసారు. కోడిపందాలతో పాటు పేకాట , గుండాట వంటి జూద క్రీడలు నిర్వహించారు. మాంసాహార ప్రియులకు ప్రత్యేకంగా దుకాణాలు వెలిసాయి . పందాలు జరిగే మిల్లు ప్రాంతం వాహనాలతో నిండిపోయింది. బరులవద్దకు పోలీస్ , రెవిన్యూ యంత్రాంగం కన్నెత్తి చూడలేదు.

# అయ్యప్ప స్వామి మకర జ్యోతి దర్శనం .



అత్తిలి – జనవరి 15 ( ప్రభాత వార్త ):అత్తిలి రైల్వే స్టేషన్ రోడ్ లో వేంచేసి ఉన్న బాలాజీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఉన్న అయ్యప్ప స్వామి వారి మకర జ్యోతి దర్శనం కార్యక్రమాన్ని కన్నుల పండుగ గా నిర్వహించారుఅయ్యప్ప మందిరంలో ప్రత్యేక అభిషేకం అర్చనలు నిర్వహించిన అనంతరం మకర జ్యోతి దర్శనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ , సూర్య తేజా ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు .

# దశలవారీ ప్లాస్టిక్ నిర్మూలనకు చేయి చేయి కలుపుదాం..



**- మన పశ్చిమగోదావరి జిల్లాను పచ్చగా నిర్మించుకుందాం**
**-తొలి దశలో క్యారీ బ్యాగులు, టీ గ్లాసులు నిషేధం.**
**-మలి విడతగా మరిన్ని ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణకు కృషి..**
**-జిల్లా కలెక్టర్ నాగరాణి.**

భీమవరం జనవరి 16 ప్రభాతావార్త : ఒకనాటి పచ్చని పశ్చిమగోదావరిని ప్లాస్టిక్ రహిత జిల్లాగా పునర్ నిర్మించుకోవలసిన బాధ్యత మన అందరిపైన ఉందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దశల వారి ప్లాస్టిక్ నిషేధం కార్యాచరణపై డి.ఆర్.డి ఎ, డి పి ఆర్ ఓ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో నానాటికి ఇబ్బిడి ముబ్బిడిగా పెరిగిపోతున్న ప్లాస్టిక్ ను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగం కారణంగా త్రాగునీరు, ఆహారం కలుషితమై అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నామన్నారు. ఇప్పటికే ఎన్నో ప్రయత్నాలు చేసి, ప్రజలకు అవగాహన కల్పించడంలో చాలా కొద్ది మొత్తంలోనే ప్లాస్టిక్ ను నియంత్రించగలిగారన్నారు. ప్లాస్టిక్ ను నిరోధించడంలో ఎవరో వస్తారనేది కాకుండా మన వంతుగా మనం ఏం చేయగలుగుతాం అని స్ఫూర్తినిచ్చే తొలి అడుగు ప్రతి ఒక్కరూ వేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తొలి దశలో క్యారీ బ్యాగ్ లు, టీ గ్లాసులు నిరోధానికి చర్యలు తీసుకుంటూ, అన్ని విధాల ప్లాస్టిక్ నియంత్రణకు దశలవారీ చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో రానున్న సోమవారం నుండి అమలుకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ పై ప్రతి ఒక్కరూ ఒక్క క్షణం ఆలోచించాలని, ప్లాస్టిక్ నియంత్రణకు ఎవరికి వారు బాధ్యతగా చేస్తేనే అనుకున్న లక్ష్యాలను సాధించగలమన్నారు. ప్రతి ఇంటి నుండి పాల కవర్ల సేకరణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ కవర్ల స్థానంలో గుడ్డ సంచులను విరివిగా అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ముఖ్య ప్రాంతాల్లో గుడ్డ సంచులు, గాజు గ్లాసులు అమ్మకాలకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ నియంత్రణ అనేది మాటలు వరకే అనే ఆలోచన విడనాడి, వాస్తవ అమలులో భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహణకు అధికారులను ఆదేశించారు.సమావేశంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు పాల్గొన్నారు.

# లింగపాలెం మండలంలో కోట్ల రూపాయల్లో కోడిపందాల

## నిర్వాహకుల చేతులు మారాయి..

.. లింగపాలెం ప్రభాత వార్త....లింగపాలెం జనవరి 16 ప్రభాతవార్త.... లింగపాలెం మండలంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గత మూడు రోజుల నుంచి వి చ్చల విడిగా కోడి పందాలు నిర్వహించారు. లింగపాలెం మండలంలోని కలరా యనగూడెం, ములగలంపాడు, సింగగుడెం గోకవరం, గ్రామాల్లో గ్రామాల్లో పెద్ద ఎత్తున పందాలు కోడిపందాల నిర్వాహకులు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో చిన్న పందాలు పెద్ద సంఖ్యలో నిర్వహించారు. మల్లేశ్వరంలో జరిగిన కోడిపందాలు విజయం సాధించిన నిర్వాహక్కులకు బుల్లెట్ ని నిర్వాహకులు అందించారు. ఈ పందాలలో కోతాట, గుండాట, పలావ్ సెంటర్లు వైన్ షాపులు వి చ్చలవిడిగా దర్శనమిచ్చాయి. ఈ కోడి పందాలకు దూర తీర ప్రాంతాలు అయినా కృష్ణ ఖమ్మం అనంతపురం దుబాయ్



ఉబయ గోదావరి జిల్లా నుండి పెద్ద ఎత్తున పందాల రాయుళ్లు పాల్గొన్నారు. ఈ పందాలలో లక్షలాది రూపాయలు చేతులు మారాయి. ఈ మండలంలో నిర్వహించిన పందాలలో విఐపి గ్యాలరీ తో సహా ఓ మినీ సెట్టింగ్ హంగులతో ఆర్భాటాలతో ముసుగు పందాలు నిర్వహించారు.

# సంక్రాంతి పేరుతో ఆగని జూద క్రీడలు

## ఆలమూరులో విచ్చల విడిగా కోడి పందాలు

పెనుమంట్ర, జనవరి–16, ప్రభాతవార్త: సంక్రాంతి సంబరాలు పేరిట బోర్డులు పెట్టి, మండలంలోని ఆలమూరు గ్రామంలో సంక్రాంతి పండుగ చాటున విచ్చలవిడిగా కోడి పందాలు, అంతకు మించి గుండాటలు జోరుగా జరుగుతున్నాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో రహదారి ప్రక్కనే జూద క్రీడలు నిర్వహించడం గమనార్హం. ఈ జూదానికి అనేకమందిని ఆకర్షస్తూ వారి జేబుల్ని ఖాళీ చేస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా అనుమతి లేకుండా బరిలో బెల్టు షాపుల్లో మద్యం విచ్చల విడిగా అమ్మకాలు చేపట్టడంతో యువత పెడత్రోవ పడుతోందని వారు వాపోతున్నారు. భోగి రోజు ఉదయం ప్రారంభించిన కోడి పందాలు, గుండాటలు గత మూడు రోజులుగా ఇక్కడ జరుగుతున్నాయి. గురువారం కూడా ఈ ఆటలు జరగవచ్చని ప్రజలు ఆరోపిస్తున్నారు.




# ఆరవల్లి లో యోగివేమన శత జయంతి ఉత్సవాలు .

అత్తిలి – జనవరి 15 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఆరవల్లి లో యోగివేమన శత జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి . ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ వెలగల అమ్మిరెడ్డి , కార్యదర్శి కర్రి శ్రీనివాసరెడ్డి తెలిపారు . 16 న రాష్ట్ర స్థాయి 70 వ స్త్రీల కబడ్డీ పోటీలను రెడ్డి అండ్ రెడ్డి గ్రూప్ కంపెనీ చైర్మన్ గొలుగూరి నాగేరెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో పేద వృద్దులకు వస్త్రదానం చేస్తారు. 18 న యోగివేమన శత జయంతిని నిర్వహిస్తారు .ఈ సందర్భంగా వేమన పల్లకి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. పలు ప్రదర్శనలతో పాటు బ్యాండు వాయిద్యాలతో పల్లకి ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తారు. గ్రామ సింహాలు కుక్కలకు సైతం అన్నదానం చేస్తారు. మంచిలి రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన యోగివేమన విగ్రహాన్ని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆవిష్కరిస్తారు . సాయంత్రం జరిగే బహుమతి ప్రదానోత్సవానికి కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ , తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ , సినీ డైరెక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి , నిర్మాత కొవ్వూరి అచ్చిరెడ్డి , రెడ్డి అండ్ రెడ్డి గ్రూప్ చైర్మన్ గొలుగూరి నాగిరెడ్డి , సర్పంచ్ వెలగల సుష్మిత తదితరులు పాల్గొంటారు . 20 వరకు ఉత్సవాలు నిర్వహిస్తారు.

# ఫిబ్రవరి 17, 18 తేదీల్లో భీమవరం

## ఎస్.ఆర్.కే.ఆర్‌లో హ్యాకథాన్ పోటీ!



భీమవరం, జనవరి 16 ప్రభాతవార్త ఎస్.ఆర్.కే.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 17, 18 తేదీల్లో జాతీయ స్థాయి ప్రజ్వలన్ 2కే25 పేరిట హ్యాకథాన్ పోటీ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి. మురళీకృష్ణ రాజు తెలిపారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కళాశాల సెక్రటరీ కం కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ గురువారం కళాశాలలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ బి హెచ్ వి ఎస్ రామకృష్ణంరాజు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ వి చంద్రశేఖర్ లు మాట్లాడుతూ, ప్రజ్వలన్ 2కే25 హ్యాకథాన్ పోటీకి విద్యార్థుల రిజిస్ట్రేషన్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ పోటీలో విజేతలకు రూ. 50,000 విలువైన బహుమతులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల వలన విద్యార్థులు సొసైటీ కి ఉపయోగపడే అనేక సమస్యల సాధనకు పరిష్కారం చూపే విధంగా తమ నూతన ఆవిష్కరణ లు ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులు ఈ పోటీని చాలెంజిగా తీసుకొని పాల్గొనాలని కోరారు. నూతన ఆవిష్కరణలు, సమస్యల పరిష్కారానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం జరుగుతుందన్నారు. సి ఎస్ ఈ అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీమతి డి. హేమలత కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తున్నారని తెలిపారు.

**భీమవరం లో సాంప్రదాయ కోడిపందాలు.**
**బోహుమతులందించిన కోళ్ల నాగేశ్వరావు**
**భీమవరం నియోజకవర్గంలో కూటమి నాయకులతో కలిపి సంప్రదాయబద్ధంగా కోడి పందాలు ప్రారంభించి బహుమతులు అందజేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు.**
**భీమవరం ప్రభాతవార్త**



# 'సంతాన ప్రాప్తిరస్తు' నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా సంతాన ప్రాప్తిరస్తు. ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్‌పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా ఏబీసీడీ సినిమా, రాజ్ తరుణ్‌తో అహ నా పెళ్లంట అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా సంతాన ప్రాప్తిరస్తు సినిమా తెరకెక్కుతోంది. మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రేక్షకులకు శుభాకాంక్షలు తెలియ జేస్తూ సంతాన ప్రాప్తిరస్తు సినిమా నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో హీరో విక్రాంత్, హీరోయిన్ చాందినీ ఆకట్టుకుంటున్నారు. పోస్టర్‌లో ప్రెగ్నెన్సీ కిట్ ఉండటం ఆసక్తికరంగా ఉంది. ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా సంతాన ప్రాప్తిరస్తు సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. నటీనటులు విక్రాంత్, చాందినీ చౌదరి, వెన్నెల కిషోర్, అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్, జీవన్ కుమార్, తాగుబోతు రమేష్, రచ్చ రవి తదితరులు, టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్ డిజైనర్స్: అశ్వత్ భైరి, కె ప్రతిభ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: శివకుమార్ మచ్చ, సినిమాటోగ్రఫీ: మహి రెడ్డి పండుగుల మ్యూజిక్ డైరెక్టర్: సునీల్ కశ్యప్, డైలాగ్స్: కళ్యాణ్ రాఘవ్.




# 'ఆర్‌సి 16'లో రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ బుచ్చిబాబు సానా కలయికలో భారీ బడ్జెట్ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న సంగతి తెలిసిందే. ఉప్పెన వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బుచ్చిబాబు డైరెక్ట్ చేస్తోన్న సినిమా ఇది. ఆర్‌సి 16గా రూపొందుతోన్న ఈ సినిమా కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఆర్‌సి16లో రామ్‌చరణ్‌కు జోడీగా బాలీవుడ్ బ్యూటీ డాల్ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కరుణడ చక్రవర్తి శివరాజ్‌కుమార్, విలక్షణ నటుడు జగపతి బాబు, మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మరింత పెంచుతూ జగపతిబాబు ఆసక్తికరమైన విషయాన్ని తెలియజేశారు. తన పాత్రకు సంబంధించి బిహైండ్ ది సీన్ వీడియోను ఆయన షేర్ చేశారు. అంకిత భావంతో తనకిచ్చిన పాత్రలో ఒదిగిపోయే నటుడిగా జగపతిబాబుకి పెట్టింది పేరు. జగపతి బాబు షేర్ చేసిన వీడియో ఇప్పటికే అందరినీ



ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ 'చాలా కాలం తర్వాత ఆర్‌సి 16కోసం బుచ్చిబాబు సానా చాలా మంచి పాత్రనిచ్చారు. ఈ సినిమాలో నా లుక్ చూసి నాకెంతో సంతృప్తి కలిగింది' అన్నారు. తాజాగా ఈ వెర్సటైల్ యాక్టర్ సినిమాలో తన లుక్ గురించి చేసిన వ్యాఖ్యలతో అందరిలో మరింత ఆసక్తి, అంచనాలు పెరిగాయి. జగపతిబాబు ఇప్పటి వరకు చూడనటువంటి సరికొత్త అవతార్‌లో మనకు కనిపించబోతున్నారు. ఆర్‌సి 16కు ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎ.ఆర్.రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రత్నవేలు సినిమాటోగ్రఫీని, ప్రొడక్షన్ డిజైనర్‌గా అవినాష్ కొల్ల వర్క్ చేస్తున్నారు. సరికొత్త కథ, కథనాలతో అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇచ్చేలా ఆర్‌సి 16ను రూపొందిస్తున్నారు. సినిమా షూటింగ్, నటీనటులు, సాంకేతిక నిపుణులకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని చిత్ర యూనిట్ ప్రకటించింది.



# 'ప్రొడక్షన్ నం.1'లో పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్ర

ఆర్‌ఎక్స్ 100 మూవీతో తెలుగు యూత్ గుండెల్లో బాణాలు దింపింది పాయల్ రాజ్‌పుత్. పంజాబి నుంచి వచ్చిన ఈ ముద్దుగుమ్మ తొలి సినిమాతోనే ఇక్కడ రచ్చ రచ్చ చేసింది. అమ్మడు అందాల ఆరబోతతో స్క్రీన్ అంతా షేక్ అయిపోయింది. ఆ తర్వాత "మంగళవారం" మూవీ సూపర్ హిట్‌తో పాయల్ కు ఇండస్ట్రీలో స్పెషల్ క్రేజీ ఏర్పడింది. కుర్రాళ్లకు హాట్ ఫెవరెట్‌గా మారిపోయింది. ఈక్రమంలో మరో పాన్ ఇండియా మూవీతో వస్తోంది ఈ బ్యూటీ. ఈ సారి ఎవ్వరూ ఎక్స్‌పెక్ట్ చేయలేనంత ఫర్ఫామేన్స్‌తో పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో సినిమా టికెట్ ఎంటర్టైన్‌మెంట్స్ అండ్ అర్జున్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ప్రొడక్షన్ నం. 1 చిత్రం సిద్ధం కాబోతుంది. డైరెక్టర్ ముని కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అందిస్తున్న ఈ మూవీ జనవరి 24న హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ప్రారంభం కానుంది. ఈ చిత్రంలో పాయల్ రాజ్‌పుత్ పాత్ర చాలా ఎమోషనల్‌గా ఉండబోతోంది. ఈ మూవీ ప్రారంభోత్సవానికి పలువురు సినీ ప్రముఖులు హాజరు కానున్నారు. సినిమాకు సంబంధించిన పూర్తివివరాలు ప్రారంభం రోజు మూవీ మేకర్స్ ప్రకటిస్తారు.

# 'బ్రహ్మా ఆనందం' టీజర్ లాంచ్ ఈవెంట్

మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి సూపర్ డూపర్ హిట్ చిత్రాలతో 100శాతం సక్సెస్ రేటుని సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ ఈ ప్రొడక్షన్ నుంచి నుంచి రానున్న నాలుగో సినిమా 'బ్రహ్మా ఆనందం'. హాస్య బ్రహ్మా పద్మశ్రీ అవార్డ్ గ్రహీత బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ ప్రధానపాత్రల్లో నటించిన ఈ చిత్రంలో ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ హీరోయిన్స్‌గా నటించారు. శ్రీమతి సావిత్రి, శ్రీ ఉమేష్ కుమార్ సమర్పకులుగా డెబ్యూ డైరెక్టర్ ఆర్.వి.ఎస్.నిఖిల్ దర్శకత్వంలో రాహుల్ యాదవ్ నక్కా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 14న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో తాజాగా ఈ మూవీకి సంబంధించిన టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ మేరకు గురువారం నాడు నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో.. 'పద్మశ్రీ' బ్రహ్మానందం మాట్లాడుతూ.. 'బ్రహ్మా ఆనందం చిత్రానికి నిర్మాత రాహుల్ మెయిన్ పిల్లర్. వరుసగా మూడు హిట్లు ఇవ్వడం అంటే మామూలు విషయం కాదు. సెట్‌లో ప్రతీ పని దగ్గరుండి చేసుకుంటారు. నిఖిల్ వచ్చీ రావడంతోనే టెన్షన్ పడుతూ కాస్త తేడాగా కనిపించాడు. మీ కోసం, మీ పేరు మీదే సినిమా కథను రాసుకున్నాను అని, మీరు ఒప్పుకోకపోతే సినిమాను చేయను అని కాస్త తడబడుతూ చెప్పాడు. హీరో ఎవరు? అని అడిగా. రాజా గౌతమ్ అని చెప్పారు. ఆ తరువాత వెన్నెల కిషోర్ నుంచి ఫోన్ వచ్చింది. సరదాగా, నవ్వుతూ షూటింగ్ చేశాం. మితేష్ ఫోటోగ్రఫీ అద్భుతంగా ఉంటుంది. శాండిల్య మ్యూజిక్ ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. వెన్నెల కిషోర్ అద్భుతంగా నటించారు. సెట్‌లో యాక్టింగ్ చేసేటప్పుడే నాకు నవ్వొచ్చేది. ఈ చిత్రంలో అందరూ గొప్పగా నటించారు. నా లెగసీని కంటిన్యూ చేసే వారిలో కిషోర్ ఒకరు. దివిజ ఎంతో సహజంగా నటించింది. ఈ సినిమాకు ఒరూపం రావడానికే ఎన్నెన్నో ట్విస్టులు వచ్చాయి. వాటిపైనే ఓ సినిమా చేయొచ్చు. టీం అందరికీ ఆల్ ది బెస్ట్' అని అన్నారు. వెన్నెల కిషోర్ మాట్లాడుతూ, 'బ్రహ్మా ఆనందం వంటి మంచి చిత్రంలో మంచి పాత్రను నాకు ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. బ్రహ్మానందం అంటేనే కింగ్ ఆఫ్ కామెడీ. గాడ్‌ఆఫ్ కామెడీ. అన్నం ఉడికిందో లేదో ఒక్క మెతుకు చూస్తే చాలన్నట్టు.. ఈ మూవీ ఎలా ఉంటుందో చెప్పడానికి ఈ టైటిల్ చాలు. బ్రహ్మానందంతో షూటింగ్ అంటే.. ఎంతో సరదాగా ఉంటుంది అన్నారు. రాజా గౌతమ్ మాట్లాడుతూ, 'బ్రహ్మా ఆనందం టీజర్‌లోని లాస్ట్ షాట్ ఒక్కటి చూస్తే ఈ సినిమా నాకు ఎందుకు అంత స్పెషల్ అన్నది అందరికీ అర్థం అవుతుంది. మా నాన్నతో ఇలా ఈ సినిమాతో స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. మా నాన్న, వెన్నెల కిషోర్‌తో చాలా కంఫర్టబుల్‌గా పని చేశాను. నేను ఈ పాత్రను చేయగలను అని నమ్మకంతో అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్ అన్నారు. డైరెక్టర్ ఆర్వీఎస్ నిఖిల్ మాట్లాడుతూ, 'బ్రహ్మా ఆనందం కథను పట్టుకుని తిరుగుతున్న టైంలో రాహుల్ దొరకడం నా అదృష్టం. నా డైరెక్షన్ టీం ఎంతో సపోర్ట్‌గా నిలిచింది. హీరోయిన్లంతా కూడా చక్కగా నటించారు. వెన్నెల కిషోర్ ఈ చిత్రానికి బ్యాక్ బోన్‌లా నిలిచారు. హీరో రాజా గౌతమ్ అద్భుతంగా నటించారు అన్నారు. ప్రియా వడ్లమాని మాట్లాడుతూ, 'ఇంత మంచిచిత్రంలో నేను నటించినందుకు చాలా ఆనందంగా అనిపిస్తుంది. ఈ మూవీ డెస్టినీ వల్లే నాకు వచ్చింది. ఈ చిత్రం మీ అందరి ఆశీస్సులతో పెద్ద విజయం సాధించాలి' అని అన్నారు.







# 'కిల్లర్' మూడో షెడ్యూల్ షూటింగ్

శుక్ర, మాటరాని మోనమిది, ఏ మాస్టర్ పీస్ వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీలవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ కిల్లర్ అనే సెన్సేషనల్ సైఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా పాత్రలో నటిస్తుండటం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మరో ఇద్దరు హీరోలుగా విశాల్ రాజ్, గౌతమ్ యాక్ట్ చేస్తున్నారు. ఏయు అండ్‌ఐ మరియు మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్‌లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. కిల్లర్ పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్‌లో ఉంది. ఈ సినిమా మూడో షెడ్యూల్ షూటింగ్ జరుపుకుంటోంది. ఈ షెడ్యూల్‌లో లీడ్ ఆర్టిస్టులంతా పాల్గొంటున్నారు. సినిమాలోని కీలక సన్నివేశాలను ఈ తాజా షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నారు. లవ్,రొమాన్స్, రివేంజ్, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, థ్రిల్లర్ అంశాలతో కిల్లర్ పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ సినిమాను రూపొందుతోంది. సరికొత్త సైఫై యాక్షన్ థ్రిల్లర్‌గా కిల్లర్ పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ సినిమా ప్రేక్షకులకు మెమొరబుల్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వనుంది. నటీనటులు జ్యోతి పూర్వజ్, పూర్వాజ్, విశాల్ రాజ్, గౌతమ్, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: జగదీశ్ బొమ్మిశెట్టి, మ్యూజిక్ అషీర్ ల్యూక్, సుమన్ జీవరత్నం, వీఎఫ్ఎక్స్, వర్చువల్ ప్రొడక్షన్ మెర్జ్ ఎక్స్‌ఆర్, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), బ్యానర్స్: థింక్ సినిమా, మెర్జ్ ఎక్స్‌ఆర్, ఏయు అండ్ ఐ. నిర్మాతలు: పూర్వాజ్, ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభ రెడ్డి.



# ఫిబ్రవరి 26న 'రాక్షస' విడుదల

కన్నడ డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం రాక్షస. ఈ చిత్రాన్ని శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఒరిజినల్ వెర్షన్ కన్నడతో పాటు తెలుగులోనూ రిలీజ్ చేయనున్నారు. గతంలో శివరాజ్ కుమార్ నటించిన వేద చిత్రాన్ని విడుదల చేసిన ఎంవీఆర్ కృష్ణ రాక్షస ట్రైలర్ నచ్చి తెలుగు రైట్స్‌ను దక్కించుకున్నారు. కంచి కామాక్షికోల్‌కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్‌పై రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా హీరో ఫస్ట్ లుక్‌ను పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో ప్రజ్వల్ దేవరాజ్ డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తూ ఆకట్టుకున్నారు. లోహిత్ హెచ్ దర్శకత్వం వహించిన ఈ టైమ్ లూప్ హారర్ చిత్రం నుంచి విడుదలైన ఫస్ట్ లుక్ సినిమాపై ఆసక్తిని పెంచింది.



ఈ సందర్భంగా నిర్మాత ఎంవిఆర్ కృష్ణ మాట్లాడుతూ, ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్లింగ్ ఎక్స్పీరియన్స్‌ను అందిస్తుంది. సంక్రాంతి సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. త్వరలోనే టీజర్ ట్రైలర్‌ను కూడా రిలీజ్ చేస్తాం. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. బాగా ఈ చిత్రానికి కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కుతుందని నమ్మకం ఉంది" అని చెప్పారు. ఈ చిత్రంలో అరుణ్ రాథోడ్, శ్రీధర్, గౌతమ్, సోమశేఖర్, విహాన్ కృష్ణ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: నోబిన్ పాల్, సినిమాటోగ్రఫీ: జైబిన్ పి జాకబ్.

చిత్రం: రాక్షస
నటీనటులు: డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్, అరుణ్ రాథోడ్, శ్రీధర్, గౌతమ్, సోమశేఖర్, విహాన్ కృష్ణ, జయంత్ తదితరులు.
బ్యానర్: కంచి కామాక్షి కోల్‌కతా కాళి క్రియేషన్స్
నిర్మాత: ఎం వి ఆర్ కృష్ణ
సినిమాటోగ్రఫీ: జైబిన్ పి జాకబ్,
సంగీత దర్శకుడు: నోబిన్ పాల్
దర్శకుడు: లోహిత్ హెచ్,
పీఆర్వో: హర్ష.

# 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' నుంచి మెలోడీ సాంగ్

దక్షిణాది సినీరంగంలోని ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటిగా ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ వరుసగా బ్లాక్ బస్టర్ చిత్రాలను నిర్మిస్తోంది. ఇక వీరి నిర్మాణంలో వచ్చిన 'లవ్ టుడే'తో దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ హీరోగా పరిచయం అయిన సంగతి తెలిసిందే. తాజాగా మరోసారి ఈ హిట్ కాంబినేషన్ చేతులు కలిపి రూపొందిస్తోన్న చిత్రమే 'రైజ్ ఆఫ్ ది డ్రాగన్'. ఈ చిత్రానికి కల్పాతి ఎస్.అఘోరం, కల్పాతి ఎస్.గణేష్, కల్పాతి ఎస్.సురేష్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తోన్న ఈ మూవీని 'ఓరి దేవుడా' ఫేమ్ అశ్వత్ మారిముత్తు డైరెక్ట్ చేస్తున్నారు. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో 26వ సినిమాగా 'రైజ్ ఆఫ్ ది డ్రాగన్' రూపొందుతోంది. ఇంతకు ముందు రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమా అనౌన్స్‌మెంట్‌కు సంబంధించిన వీడియో, రీసెంట్‌గా రిలీజ్ చేసిన రైజ్ ఆఫ్ డ్రాగన్ అనే ఎనర్జిటిక్ సాంగ్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి ఓ మెలోడీ గీతాన్ని విడుదల చేశారు. లియోన్ జేమ్స్ అందించిన బాణీ, రామజోగయ్య శాస్త్రి సాహిత్యం, శరత్ సంతోష్, శ్రినిష జయసీలన్ గాత్రం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ పాటను యూరోప్‌లో షూట్ చేసినట్టుగా లిరికల్ వీడియోని చూస్తే అర్థం అవుతోంది. ఇక ఈ పాట వినడానికే కాకుండా చూడటానికి కూడా ఎంతో ప్లెజెంట్‌గా కనిపిస్తోంది. ఈ ఎమోషనల్ మూవీకి అర్చనా కల్పాతి క్రియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తుంటే ఐశ్వర్యా కల్పాతి అసోసియేట్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. లియోన్ జేమ్స్ సంగీతాన్ని అందిస్తున్నారు. నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ప్రదీప్ ఇ.రాఘవ్ ఎడిటర్‌గా, ఎస్.ఎం.వెంకట్ మాణిక్యం ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తోన్న ఈ చిత్రంలో కె.ఎస్.రవికుమార్, మిస్కిన్, వి.జె.సిద్ధు, హర్షత్ ఖాన్, అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహర్, మరియం జార్జ్, ఇందుమతి మణికందన్, తేనప్పన్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో మెప్పించనున్నారు.



# 'డియర్ కృష్ణ' ట్రైలర్ లాంచ్

పి.ఎన్.బి సినిమాస్ బ్యానర్‌పై రూపొందిన యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ డియర్ కృష్ణ చిత్రం ట్రైలర్‌ను తాజాగా రైటర్ అండ్ డైరెక్టర్ విజయేంద్ర ప్రసాద్, హీరో శ్రీకాంత్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ ట్రైలర్‌కు సర్వత్ర మంచి స్పందన వస్తుంది. పీఎన్ బలరామ్ రచయిత, నిర్మాతగా, దినేష్ బాబు డైలాగ్స్, స్క్రీన్ ప్లే మరియు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం జనవరి 24న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రంగం సిద్ధం అయింది. అక్షయ్ హీరోగా నటించిన ఈ చిత్రంలో ప్రేమలు చిత్రంతో తెలుగు వారి హృదయాన్ని కొల్లగొట్టిన బ్యూటీ మమిత బైజు కీలక పాత్రలో నటిస్తుండగా మరో బ్యూటీ ఐశ్వర్య హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, డియర్ కృష్ణ ట్రైలర్ చాలా బాగుందన్నారు. ట్రైలర్‌లో ప్రతి షాట్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తుందని అని పేర్కొన్నారు. ఈ సినిమాలో ప్రేమలు హీరోయిన్ మమతా బైజు హీరోయిన్‌గా నటించడంతో మంచి అంచనాలు ఏర్పడ్డాయి అన్నారు. ఈ సినిమా కచ్చితంగా ఘన విజయం సాధించాలని దర్శక నిర్మాతలకు శుభాకాంక్షలు తెలిపారు. సినీ నటుడు శ్రీకాంత్ మాట్లాడుతూ, డియర్ కృష్ణ ట్రైలర్ చాలా బాగుందని, వినూత్నమైన కథతో, వినూత్నమైన రీతిలో ప్రమోషన్స్ చేయడం నచ్చింది అని అన్నారు. రియల్ ఇన్సూరెన్స్ ఆధారంగా ఈ చిత్రాన్ని తలకెక్కించడం మెచ్చుకోదగ్గ విషయం అన్నారు. ఈ చిత్రం మలయాళం తెలుగులో ఒకేసారి విడుదల చేస్తున్నారని ఇలాంటి చిత్రాలు మరెన్నో చేయాలని చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు విశ్వ హిందూ పరిశత్ వాళ్లు కూడా ట్రైలర్ చూసీ మేకర్స్‌ను కొనియాడరు. ఇలాంటి కథలు చాలా అరుదుగా వస్తాయని, కచ్చితంగా డియర్ కృష్ణ చిత్రాన్ని ప్రేక్షకులు విజయవంతం చేస్తారని చెప్పారు. కథాకథనాలలో మాత్రమే కాకుండా, ప్రచార కార్యక్రమాల్లోనూ కొత్తదనాన్ని చూపిస్తోంది టీమ్. తాజాగా మరోక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించింది. సినిమా టికెట్ బుకింగ్ చేస్తే అక్షరాల పదివేలు గెలుచుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. మొదటి 100 టికెట్ల బుకింగ్‌లో ఒక టికెట్‌ను ఎంపిక చేసి ఆ టికెట్ దారుడికి రూ. 10000 క్యాష్ బ్యాక్ కింద బహుమతిగా అందించనున్నట్ల చిత్ర యూనిట్ వెల్లడించింది. ఈ ప్రక్రియను వారం రోజుల పాటు కొనసాగించనున్నట్లు చెప్పారు. యధార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంపై మంచి అంచనాలు ఉన్నాయి. శ్రీ కృష్ణుడికి, కృష్ణ భక్తుడికి మధ్య జరిగిన ఒక మిరాకిల్ సంఘటనను ప్రేరణగా తీసుకొని ఈ చిత్రాన్ని రూపొందించారు. నిర్మాణంతర పనులు పూర్తి చేసుకున్న డియర్ కృష్ణ జనవరి24న ప్రేక్షకుల ముందుకు వస్తుంది. సినిమా టికెట్లను బుక్ చేసుకొని మీ అదృష్టాన్ని పరీక్షించుకుంటారని మేకర్స్ అభిప్రాయపడుతున్నారు. చిత్రం: డియర్ కృష్ణ, నటీనటులు: అక్షయ్, మమిత బైజు, ఐశ్వర్య, రచయిత, నిర్మాత: పి.ఎన్. బలరామ్, డైలాగ్స్, స్క్రీన్ ప్లే, డైరెక్షన్: దినేష్ బాబు, సినిమాటోగ్రఫీ: దినేష్ బాబు ఎడిటర్: రాజీవ్ రామచంద్రన్, సంగీతం: హరి ప్రసాద్, లిరిక్స్: గిరిపట్ల, చీఫ్ అసోసియేట్ అండ్ అడిషనల్ డైలాగ్స్: నాగ నందేశ్వర్ గిదుతురి (నందు).



# ఆడపిల్లలకు ఆత్మస్థైర్యం నేర్పుతూ..



గీతిక తల్లి చనిపోయింది. నాన్న మద్యానికి బానిసయ్యాడు. మురికివాడలో నివాసం. ఆమె నిస్సహాయతను ఆసరాగా తీసుకుని పక్కింటి వ్యక్తి తనతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. దీంతో చలాకీగా ఉండే గీతిక ముభావంగా ఉండటానికి కారణాలు తెలుసుకున్నారు ఆమె స్నేహితు రాళ్లు. ధైర్యం చేసి అతడి దుర్బుద్ధిని అందరికీ తెలిసేలా చేశారు.

ఈ అమ్మాయిలంతా ముంబయి, థానే పరిసర ప్రాంతాల మురికివాడల పిల్లలు. అయితేనేం, అన్యాయం జరిగితే ప్రశ్నిస్తారు. ఆడపిల్లల హక్కులకోసం అనర్గళంగా మాట్లాడతారు. తోటి ఆడపిల్లల ఆత్మాభిమానం దెబ్బ తింటే ఆడ పులులైపోతారు. ఇంత ధైర్యం వీరికెక్కడిది అంటారా?. ముంబయిలోని అంధేరీ ప్రాంతంలో ఉన్న "వచా" ట్రస్ట్ ఇచ్చిన భరోసా ఇది.1980లో మహిళల హక్కుల ఉద్యమంలో చురుకుగా ఉన్న కొందరు ఉద్యమకారిణులు కలిసి 'వచా'ను ఏర్పాటు చేశారు.

ఈ బృందానికి సోనాల్ శుక్లా నాయకత్వం వహించారు. 1990లో ఇది ట్రస్ట్ మారింది. అది మొదలు 3 దశాబ్దాలుగా బాలికల హక్కులకు గొంతుక విద్య, ఆరోగ్యం వంటి విషయాలపై పనిచేస్తోంది. నిజానికి ఇది మొదట ఓ గ్రంథాలయం. దీన్నే సాంస్కృతిక కేంద్రంగా, చర్చలు, ఉపన్యాసాలు నిర్వహించుకునే హాలుగానూ ఉపయోగించుకునేవారు. ఇప్పుడదే అనేకమంది మహిళలు, బాలికలకు పునరావాస కేంద్రంగా మారింది.

**సురక్షిత ప్రదేశాల ఏర్పాటుతో...** దోపిడీ, అణచివేత, వివక్షలేని సమాజం... ఏర్పాటు చేయాలనేదే మా లక్ష్యం. అవిద్య, ఆర్థిక స్వేచ్ఛ లేకపోవడమే ఆడపిల్లల వెనుకబాటుకి కారణమని గుర్తించి వారికి చదువు చెప్పాలనుకుంది. ఇందుకోసం ధారావీతో పాటు మరికొన్ని బస్తీల్లో పనిచేయడం ఆరంభించారు. మహిళలు ఒకరికొకరు చేయూతనిచ్చుకునేందుకు నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసింది సంస్థ. ఓ పక్క స్త్రీ హక్కులకోసం పోరాడు తూనే, మరోపక్క వారికి జీవననైపుణ్యాలు నేర్పుతోంది. ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. ఎదిగే ఆడపిల్లల భవిష్యత్తుకి బంగారు బాటు వేసేందుకు చదువులు చెప్పిస్తోంది. ఈ క్రమంలోనే వారికి ఎన్నో సమస్యలు కనిపించాయి. ఇరుకు గదుల్లో లెక్కకు మించి నివసించడం, పోషకాహార లేమి, లైంగికహింస వంటి సమస్యలను తీర్చేందుకు తన వంతుగా పరిష్కారాలను వెతికింది. అంగన్వాడీలతో పనిచేయడంతోపాటు స్థానిక కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ భవనాలను అద్దెకు తీసుకుని బస్తీల్లోని కొన్ని ప్రదేశాలను సేఫ్ హౌస్‌గా తీర్చిదిద్దింది. కష్టంలో ఉన్న ఏ మహిళైనా ఇక్కడికి నిర్భయంగా రాగలిగే పరిస్థితులను కల్పించింది. ముంబయి, థానేలతో సహా 18 రిసోర్స్ సెంటర్లు నిర్వహిస్తున్నారు మొబైల్ లైబ్రరీ ఏర్పాటు చేసి హిందీ.. ఇంగ్లీష్, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, తమిళ్, తెలుగు భాషల్లో 3380కి పైగా పిల్లల పుస్తకాలను అందుబాటులో ఉంచారు.

# మీరు సరైన నీళ్లే తాగుతున్నారా ?



**డీహైడ్రేషన్... పరిగా నీళ్లు తాగట్లేదు! చాలామంది మహిళల విషయంలో వినిపించే ఫిర్యాదే ఇది. కానీ రజతీ కాలిముత్తని 'మీరు సరైన నీళ్లు తాగలేదు' అన్నారు వైద్యులు. ఆ మాటే ఆశ్చర్యం కలిగించిందావిడకి. అదేంటో తెలుసుకుందామని పరిశోధన మొదలు పెట్టిన ఆమె. నీటి ఆంత్రప్రెన్యూర్ అయ్యారు..**

దీంతో ఆ కాస్మెటాలజిస్ట్‌లో చేతులు కలిపాను. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు సహా దక్షిణ భారతదేశంలోని ప్రధాన నగరాలన్నింటిలో శాఖలు ఏర్పాటు చేయబడ్డాయి. చర్మసంబంధిత అంశాల్లో సాయం చేస్తుంది. ఇదే కాదు నిరుపేద అమ్మాయిల చదువుకు సాయపడటం, ఉద్యోగాల కల్పన వంటివీ చేసేవారు. వీటన్నింటితో రజతీ తీరిక లేకుండా గడిపేవారు. కోరుకున్న పనిలో ఎంత తీరిక లేకుండా గడిపినా అది కష్టమనిపించదు. అందుకే అలుపే లేకుండా పనిచేసేవారు. కానీ తట్టుకోవడానికి శరీరమేమీ మెషీన్ కాదు కదా! మొరాయించింది. వైద్యుల సూచన మేరకు పరీక్షలు చేయించుకున్నారు. అప్పుడు 'మీ వయసు కంటే మీ బయలాజికల్ ఏజ్ రెండింతలు ఎక్కువగా ఉన్నాయి' అన్నారట వైద్యులు. అంతే కాదు, డీహైడ్రేషన్ ఎక్కువగా ఉందనీ చెప్పారట. మంచినీళ్లు సరిగ్గా తాగితే చాలనుకునేలోపే... సరిగ్గా కాదు, సరైన నీటిని తీసుకోవాలి అనడంతో షాకయ్యారు. నిపుణులతో మాట్లాడాక అసలు విషయం అర్థమైందామెకు. దీనితో నీటిపై ఆసక్తి కలిగి పరిశోధనలు చేయాలనుకున్నారు. దీనికి సంబంధించి కోర్సులేమైనా ఉన్నాయా అని జర్మనీలో పూర్తి చేశారు. 'వాటర్ సమలీయర్'గా మారారు.

**ఏమిటీ కెరియర్?** నీళ్ల రుచి అంటే ఏం చెబుతాం? మహా అయితే తీపి, ఉప్పు అంతే కదా! కానీ ఇంకా చాలా రుచులే ఉంటాయి. వాటిలో ఉన్న మినరల్ శాతం, అవి లభించే ప్రదేశం, కార్బోనేషన్... ఇలా చాలా వస్తువులను బట్టి అది మారుతుంటుంది. విదేశాల్లో ఏ వంటకానికి జోడీగా ఏ నీళ్లు సరి పోతా యో చెప్పడానికి ప్రత్యేక నిపుణులు ఉంటారు. వాళ్లనే వాటర్ సమలీయంగా పిలుస్తారు. అయితే నేను ఎంచుకున్న మార్గం వేరు. నీళ్లు లభించే ప్రదేశాన్ని బట్టి కూడా ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. ఎవరికి ఏవి మంచివో సూచించాలనుకున్నా అంటారు రజతీ. అందుకే హిమాలయాల్లో దొరికే నీటిని అందరికీ చేరువ చేయాలనుకున్నారు. 'రిథమ్' పేరుతో వాటిని మార్కెట్లోకి తీసుకొచ్చారు. దీనికోసం నాలుగేళ్లపాటు పరిశోధనలు జరిపారు. ఏడు దేశాల్లో 36 వేలకుపైగా కి.మీ.లు ఉన్నారు. పదుల నిపుణులను కలిశారు. బ్యాక్టీరియా వృద్ధి ఉండకూడదు. హైడ్రేషన్‌ని అంద జేయడంతోపాటు సహజ మినరల్స్ కలిగిన నీటిని తీసు కుంటే ఆరోగ్యం. ఇవి కృత్రిమ పద్ధతిలో దొరకవు. అందుకే సహజ ఫిల్టరేషన్ అయిన, కాల్షియం, పొటాషియం, సోడియం వంటి మినరల్స్ ఉన్న నీటిని అందరికీ అందుబాటులోకి తేవాలనుకున్నా. ఆ గుణాలన్నీ హిమాలయాల్లో ప్రవహించే గంగ నీటిలో కనిపించాయి. భూమిమీద మూడొంతులు నీళ్లే కానీ తాగగలిగినవి 1.2 శాతమే. సమలీయర్ అంటే నీటిని తాగి రుచిని చెప్పలేదు. నీళ్లు ఎక్కడినుంచి వస్తున్నాయి. వాటినెలా శుద్ధి చేసుకోవాలి, వనరులను ఎలా కాపాడుకోవాలి వంటివీ చెప్పాలి. అందుకే వీటిపైనా దృష్టి పెడుతున్నా అం టోన్న రాజతి మార్వెల్లే పేరుతో స్కిన్, హెల్త్‌కేర్ సంస్థనీ ఉన్నారు. కెరియర్, లక్ష్యాలంటూ పరుగెడతాం. వాటి మధ్య మన మనసునీ, శరీరాన్ని పట్టించుకోవాలి. వాటి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి. అప్పుడే మన విజయాలకీ విలువ. వాటినీ మనస్ఫూర్తిగానూ ఆస్వాదించగలం అన్న సలహా ఇస్తున్నారు దేశం.

# చర్మాన్ని మెరిపించుకోవడానికి..



ముఖానికి ప్యాక్ వేసుకోవడం మనకు అలవాటే అయితే వాటితో పాటు అప్పుడప్పుడూ ఫేస్ పీల్స్ కూడా మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను ఉపయోగించే పీల్స్‌తోనూ ముఖాన్ని మెరిపించుకోవచ్చంటున్నారు. ఆమెంటో తెలుసుకుందాం రండి.. అరకప్పు కీరాదోస గుజ్జు తీసుకుని అందులో గుడ్డులోని తెల్లసొన, చెంచా నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్ వేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి, తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇందులో ఉన్న కీరాదోస. పిగ్మెంటేషన్ సమస్యను తగ్గించడంతో పాటు ముడతలు, గీతల్ని కూడా దూరం చేస్తుంది. పైనాపిల్ బొప్పాయిఅరకప్పు పైనాపిల్ ముక్కలు, పావు కప్పు బొప్పాయి ముక్కలు తీసుకుని మెత్తని పేస్టులా చేసుకోవాలి. అందులో అరచెంచా తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మాస్క్ వేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ఓసారి, చల్లని నీటితో మరోసారి ముఖాన్ని శుభ్రం చేసుకుని పొడి వస్త్రంతో తుడుచు కోవాలి. ఇలా చేస్తుంటే ఫలితం ఉంటుంది. పాలల్లో కొద్దిగా ఓట్స్ వేసి ఉడికించాలి. తర్వాత ఇందులో కాస్త పెరుగు, తేనె వేసి బాగా కలపాలి. మిశ్రమం కాస్త చల్లబడిన తర్వాత బ్లాక్స్ ఉన్నచోట అప్లై చేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత మీ చర్మానికి నప్పే క్లెన్సర్తో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఈ పీల్ మాస్క్ వేసుకోవడం వల్ల చర్మంపై ఉంటే బ్లాక్స్ సులభంగా తొలగి పోతాయి. బాగా గిలక్కొట్టిన కోడిగుడ్డులోని తెల్లసొనలో మెత్తగా చేసుకున్న అరచెంచా అవకాడో గుజ్జు, రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్ అప్లై చేయాలి. 30 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ ముసుగు చర్మంలోని తేమను అధిక సమయం ఉంచేందుకు తోడ్పడుతుంది. ఫేస్ పీల్స్ వేసుకున్న తర్వాత ఎండలోకి వెళ్లే ముందు సన్ స్క్రీన్ లోషన్ తప్పనిసరిగా రాసుకోవాలి. లేదంటే ట్యాన్ ఏర్పడే ప్రమాదం ఉంటుందం టున్నారు నిపుణులు.





# చలిని తగ్గించేవి..



చలికాలంలో వెచ్చదనాన్ని పెంచే పరిష్కారాల కోసం ఎప్పటికప్పుడు కొత్తగా వెతుకుతుంటాం అలాంటి వారికోసమే ఇవి..

చలి పెరిగిపోయింది. ఎంత ముసుగు కప్పి పడుకున్నా... అటూ ఇటూ కదిలేసరికి దుప్పటి కాస్త పక్కకెళ్లిపోతుంది. ఒంట్లోకి చలి చేరి వణుకు పుట్టిస్తుంది. దీనికి తోడు నిద్రమత్తులో ఉన్న శ్రీవారు... మధ్యలో ఆ దుప్పటిని తన వైపునకు లాక్కొని కబ్జా చేస్తున్నారు. దీనితో అసలే అంతంత మాత్రంగా పట్టిన నిద్ర నుంచి మెలకువ వచ్చేస్తుంది. ఈ పరిస్థితి లేకుండా ఉండేందుకు చిన్నా, పెద్దా అందరికీ వేరబుల్ బ్లాంకెట్స్ వచ్చేశాయి. ఎంచక్కా దాన్ని డ్రెస్‌లో తొడుక్కుంటే చాలు హాయిగా నిద్ర పోవచ్చు. సోఫాలో కూర్చుని టీవీ చూస్తున్నా, కుర్చీలో కూర్చుని పని చేస్తున్నా కూడా ఇవి అనుకూలంగా ఉంటాయి. ఇదంతా విన్నాక వెంటనే ఒకటి కొని తెచ్చుకోవాలనిపిస్తోంది కదూ! ఈ సమయంలో వేడి నీళ్లతో స్నానం చేసినా, టవల్ చుట్టుకునే సరికి చలిగా అనిపిస్తుంది. దీనికి పరిష్కారంగా టవల్ వార్మర్ అక్కడకి వచ్చే సింది. లో కార్బ న్ స్టీల్‌తో వీటిని తయారు చేయడం వల్ల షాక్ కొట్టదు. అవసర మైనప్పుడు టవల్‌ని వార్మర్ పై వేసి, టెంప రేచర్ని ఎంపిక చేసుకుని ఆన్ చేసుకుంటే చాలు. స్నానం పూర్తయ్యేప్పటికి అవి వెచ్చగా అయి పోతాయి. వీటిలో వాయిస్ కంట్రోల్, వైఫై సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.



# 'పాసివ్ అగ్రెసివ్' ప్రవర్తన ..

**వైవాహిక జీవితంలో గత పదేళ్లగా భర్తను సింధు అర్థం చేసుకోలేకపోతోంది. కోపాన్ని తనలో దాచుకుని మాటలతో వ్యంగ్యాన్ని ప్రదర్శించే భర్తతో వేగలేక సతమత మవుతోంది. ఇలా పిండి ఎదుటి వారిపై కోపం ఉంటే దాన్ని చూపించకుండా మరో మార్గంలో ప్రదర్శించ డాన్నే... 'పాసివ్ అగ్రెసివ్' ప్రవర్తన అంటున్నారు నిపుణులు. ఇటువంటి వారితో ఎలా నడుచుకోవాలో చెబుతున్నారిలా...**

జీవితభాగస్వామిపట్ల కొన్నిసార్లు ఎదుటి వారికి కోపం, ప్రతికూలత వస్తుంటాయి. కానీ వాటిని పైకి వ్యక్తీకరించరు. అలాగని కోప్పడరు. తమకు నచ్చిన పరోక్ష విధానాన్ని ఎంచుకుంటారు. వ్యంగ్య సంభాషణ, అవతలి వారిని నిర్లక్ష్యంగా చూడటంతోపాటు తమ ఆలోచనలను పైకి చెప్పరు. పూర్తిగా నిశ్శబ్దాన్ని ఆశ్రయిస్తారు. పైగా తమకు నచ్చినట్లుగా ఎదుటివారు ఉండటం లేదనుకుంటూ లోలోపల వాళ్లపై ద్వేషాన్ని పెంచుకుంటారు. సందర్భం కోసం ఎదురుచూసి మరీ విమర్శిస్తారు. ఈ ' పాసివ్ అగ్రెసివ్ బిహేవియర్ దంపతుల్లో ఏ ఒక్కరికున్నా ఎదుటివారికి అది తీవ్ర ఇబ్బంది కలిగిస్తుంది. సంసారంలో ఎప్పు డైనా ఏదైనా సమస్య వచ్చిన ప్పుడు ఈ ప్రవర్తన ఉన్నవాళ్లు పరిష్కారాన్ని ఆలోచించడానికి కూడా ముందుకురారు. అయితే సమస్య పెద్దదై నష్టం వస్తే మాత్రం ఎదుటి వారే కారణ మని విమర్శించ డానికి వెనకా డరు. పైగా ఈ బిహేవియర్ ఉన్నవాళ్లు సంతోషంగానూ ఉండలేరు. తమలో తాము ఒంటరి తనాన్ని అనుభవిస్తూ, తీవ్ర కుంగుబాటుకు లోనవుతారు. ఇవన్నీ దాంపత్య బంధాన్ని బీటలు వారేలా చేస్తాయి. ఇటువంటి వారిపట్ల ఎలా వ్యవహరించాలంటే, ముందుగా వారి ప్రవర్తనా విధానం, దాని వెనక ఉన్న కారణాలను తెలుసుకోవాలి. వారి చర్యల వెనక ఉన్న ఆలోచనలనూ అర్థం చేసుకోవాలి. ఆయా సమ యాల్లో ఆలస్యం చేయకుండా వాళ్ల ప్రవర్తన గురించి వాళ్లతోనే సున్నితంగా వివరించాలి. వాదన లేదా కోపం వ్యక్తం చేయడానికి భయపడు తున్నారేమో తెలుసుకోవాలి. ఏం కావాలను కుంటున్నారు, భాగ స్వామి ఎలా ఉండాలని కోరుకుంటారు వంటివాటితోవాళ్ల అవసరాలేంటో కూడా అడగాలి. అభిప్రాయ భేదాలెన్ని ఉన్నాయో చర్చించడానికి అవతలి వారిని సిద్ధం చేయాలి. దంపతులిద్దరూ తమ కోసం కొంత సమ యాన్ని కేటాయించుకోవడం, ఎదుటివారు చెప్పేది పూర్తిగా వినడం భాగస్వామిలో భరోసా నింపుతాయి. వాళ్ల మనసులో ఏముందో స్పష్టంగా తెలుసుకోవచ్చు. ఈ రకమైన ప్రవర్తనను తగ్గించొచ్చు.



# ఆఫీస్‌లో ఫ్రెండ్లీగా, సంతోషంగా..



**మనలో చాలామందికి రోజులో సగం కంటే ఎక్కువ సమయం ఆఫీస్‌లోనే గడిచి పోతుంది. అలాంట ప్పుడు ప్రదేశాన్ని ఆనందంగా, ఆనందంగా మార్చుకుంటేనే ప్రశాంతంగా పనిచేసుకోగలుగుతాం.. పనిలో నాణ్యత, ఉత్పాదకతను అందించగలుగు తాం. ఆఫీస్‌లో సహోద్యోగులతో స్నేహం పెంచుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు. మరి, అదెలాగో తెలుసు కుందాంరండి..**

✦ కొంతమంది మన పనేదో మనది.. ఇతరులతో అవసరం లేదన్నట్లుగా వ్యవహరిస్తారు. కానీ కొన్ని పనులకు ఇతరుల సహాయం అవసరం ఉన్నా, లేకపోయినా.. ఆ పనుల బృందంతో కలిసి చేయాల్సి వస్తుంది. ఇలాంటప్పుడు సహోద్యోగులతో సులభంగాపోతేనే పనులు విజయవంతంగా పూర్తవుతాయి. కాబట్టి అందరితో కలిసిపోతూ మీకు సందేహం ఉన్న విషయాల్లో సహోద్యోగుల సలహాలు తీసుకోవడం మంచిది. వాళ్లతో చెలిమి పెరుగుతుంది. పనిలో అనుభవమూ గడిస్తారు.

✦ ఆఫీస్ పనుల్లో కొంతమంది ఉద్యోగులు చురుగ్గా ఉన్నారు. యాజ మాన్యం నిర్వహించే కొన్ని రకాల యాక్టివిటీల్లో మాత్రం పాల్గొనడానికి ఆసక్తి చూపారు. కానీ సహోద్యోగుల మధ్య స్నేహం పెరగాలంటే అవి ముఖ్యమే అంటున్నారు నిపుణులు. ఈ నెలకోసారి బృంద సభ్యులంతా కలిసి లంచ్/డిన్నార్కి వెళ్లడం, క్యాజువల్గా నిర్వహించే డిబేట్స్‌లో పాల్గొనడం, ఆటలు వ్యాయామాల్లో పాల్గొనడం.. అక్కడ చేయాలి. అప్పుడే సహోద్యోగుల మధ్య కమ్యూనికేషన్ పెరిగి స్నేహ బంధం ఏర్పడుతుంది. ఆఫీస్‌లో వివిధ విభాగాలుంటాయి. కొన్నిసార్లు వాళ్లతోనూ కలిసి పని చేయాలి. కాబట్టి వాళ్ల ఈ కార్యక్రమాలను నిర్వహించడం వల్ల మీరు హాజరు కావడం, మీ బృందం ఏదైనా హాలిడే పార్టీ చేసుకున్నా వాళ్లను ఆహ్వానించడం.. నగరంలో చేస్తే ఆయా విభా గాలకు చెందిన ఉద్యో గులనూ స్నేహం పెంచుకోవచ్చు. !! ఆటలు, వినోదం, వంట చేయడం, పుస్త కపఠనం.. ఇలా ఇద్దరు వ్యక్తుల మధ్య ఏదో ఒక ఉమ్మడి ఆసక్తి ఉంటుంది. లేదంటే బృంద సభ్యుల్లో ఉన్న ఉమ్మడి ఆసక్తేంటో గుర్తించాలి. దీని గురించి పదే పదే సహోద్యోగులతో చర్చించడం, ఒకరి అభిప్రాయాలు మరొకరు పంచుకోవడం.. నిలదీస్తే వాళ్లతో బంధం మరింతగా బలపడుతుంది.

**చేసే పనిలో కావచ్చు..** లేదంటే వ్యక్తిగతంగా కావచ్చు.. కొంతమంది సహోద్యోగులు ఇబ్బంది పడడం గమనిస్తుంటాం. అలాంటప్పుడు చూసీ చూడనట్లుగా కాకుండా.. మీకు చేతనైనంత సహాయం చేయండి. వాళ్ల ఆ సమస్య నుంచి బయటపడే మార్గం చూపండి ఇలా మీరు చేసిన సహాయాన్ని వాళ్ళు తప్పకుండా గుర్తుపెట్టుకుంటారు. ఇద్దరి మధ్య స్నేహం పెరగడానికి ఇదీ ఓ మార్గమే!

✦ టీమ్‌తో కలిసి బయటికి డిన్నర్/లంచ్‌కి వెళ్లడమే కాకుండా.. మీరూ మీ ఇంట్లో అకేషనల్‌గా ఓ చిన్న పార్టీ ఏర్పాటుచేయచ్చు.. లేదంటే అందరూ కలిసి పాట్లక్ పార్టీ ప్లాన్ చేసుకోవచ్చు. దీనికి కాస్త వినోదాన్ని జోడిస్తే సహోద్యోగుల మధ్య దూరాలన్నీ తొలగిపోయి స్నేహం పెరుగుతుంది. ✦ ఇంట్లో ప్రత్యేక వంటకాలు, స్నాక్స్ ఆఫీస్కు తెచ్చుకుంటారు కొందరు. అయితే అందరి ముందు తినడానికి మొహమాటపడుతుంటారు. అదే వాటిని తలా కొంచెం సహోద్యోగులతో పంచుకుంటే ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు.. అప్పుడు ఒక రకమైన ఆహ్లాద కరమైన వాతావరణం ఏర్పడుతుంది. అలాగే దానివల్ల సహోద్యోగులతో స్నేహం కూడా పెరుగుతుంది. ✦ ఒకరు అందంగా తయారై ఆఫీసక్కు రావచ్చు.. మరొకరు ఫ్యాషనబుల్ డ్రస్ వేసుకొని రావచ్చు.. ఇంకొకరు పనిలో చక్కటి ప్రతిభ కనబర్చచ్చు.. ఇలాంటి వాళ్లను చూసి ఈర్ష్య పడ కుండా.. చక్కటి కాంప్లిమెంట్ ఇవ్వండి. వాళ్లూ హ్యాపీగా ఫీలవుతారు. మీతో సులభంగా కలిసి పోతారు. 1 కొన్ని సంస్థలు 'ఓపెన్ ఆఫీస్ వర్క్ స్పేస్ పద్ధతి'ని పాటిస్తుంటాయి. అంటే, హోదా లతో సంబంధం లేకుండా అందరూ కలిసి ఒకే చోట కూర్చొని పనిచేయడమన్న మా! దీనివల్ల కూడా ఉద్యోగుల మధ్య వాతావరణం పెరుగుతుందంటున్నారు నిపుణులు. అలాగే చేసే పనుల్లో వచ్చిన ఆలోచనల్ని అప్పటికప్పుడే పంచుకోవచ్చు. సందేహాల్ని వెంటనే నివృత్తి చేసుకోవచ్చు. ఇలాంటి స్నేహపూర్వక వాతావరణం మన చుట్టూ ఉంటే ప్రశాంతంగా పని చేసుకోగలుగుతాం. వచ్చే పనిలో నాణ్యత, ఉత్పాదకత పెరుగుతాయి. కెరీర్‌లోనూ ఉన్నత స్థానానికి చేరుకోగలుగుతాం.



# ఆచార, సంప్రదాయాలు

సంక్రాంతి పండుగను ఒక్కో ప్రాంతంలో ఒక్కో ఆచార, సంప్రదాయ రీతుల్లో జరుపు కొంటారు. తమిళనాడులోని శివగంగై జిల్లా సలుగైపురం గ్రామంలో మాత్రం కాస్త వైవిధ్యంగా చేసుకుంటారు. అక్కడ ఒక వర్గం ప్రజలు పచ్చైనాచ్చి చిటారి, పొన్నగి అమ్మవార్లను కులదైవాలుగా భావిస్తున్నారు. ఇక్కడి మహిళలు కనుమ రోజున మెట్టెలు, గాజులు... ఇలా ఏ ఆభరణాలు ధరించకుండా కేవలం తెల్లచీర కట్టుకొని, కుండలు తలపై పెట్టుకొని ఆ అమ్మవారి ఆలయాల ముందు పొంగళ్లు డతారు. దేవతల ముందు ధనిక, పేద తేడా లేదు, అందరూ సమానమే అని చాటడమే ఈ ఆచారం వెనక ఉద్దేశమట. అంతే కాదు, ఇక్కడ గుడి ముందు చెరకుతో ఊయల కట్టి అందులో నిమ్మ కాయలు పెట్టి మొక్కులు చెల్లిస్తారు. ఆ తర్వాత వాటిని అక్కడే వేలం వేస్తారు. ఆ కాయలు కొంటే అనుకున్న పనులు జరుగుతాయని ఇక్కడివారి నమ్మకం. దీనితో ఒక్కో నిమ్మకాయ సుమారు రూ. 40 వేలు, చెరకుగడ సుమారు రూ.16 వేలు పలుకుతాయట. అదేవిధంగా సేలం జిల్లా నత్తకరై గ్రామంలో 300ఏళ్ల పురాతన నల్లసేవన్ ఆలయంలో ఐదేళ్లకోసారి పొంగల్ పండుగ రోజున చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వివాహిత స్త్రీలు... వింత వేషంలో సూర్యోదయానికి ముందు పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకుంటారు. ఆడపిల్లలతో కుమ్మీకూడి ఆడిస్తారు పుదుకోట్టై జిల్లా సెరియలూరు గ్రామంలో ఉన్న ఆడపిల్లలు... బతుకమ్మ తరహా 'కుమ్మీ' అనే జానపద నృత్యాన్ని ఆడతారు. రజస్వల కానీ ఆడపిల్లలు ముందుగా వ్రతం చేసి... సంక్రాంతి రోజున పొంగళ్లు వండి, వాటితో పాటు పువ్వులు, వేప, చెరకు, బెల్లం తదితర పదార్థాలను పెట్టిన వెదురు బుట్టను తలపై పెట్టుకొని ఊరేగింపుగావెళ్లి... సమీప ప్రాంతంలో ఉన్న రాకాచ్చి అమ్మవారి వద్ద పెట్టి కుమ్మీ ఆడతారు. ఆపై పొంగలి తప్ప మిగిలిన వస్తువులను గొయ్యి తీసి పూడ్చి పెడతారు.

ఆధ్యాత్మికం


# సేమియా బొబ్బట్లు



**కావలసినవి:** సేమియా, గోధుమపిండి కప్పుల చొప్పున, పంచదార, కొబ్బరి తురుము ముప్పావు కప్పు చొప్పున, నూనె రెండు స్పూన్లు, నెయ్యి తగినంత, ఉప్పు రుచికి సరిపడా, బాదం, జీడిపప్పు రెండు టేబుల్స్పూన్ల చొప్పున, యాలకుల పొడి అర చెంచా.

**తయారీ** ఒక గిన్నెలో గోధుమపిండి, తగినన్ని నీళ్లు, ఉప్పు, నూనె వేసి కలిపిన పిండి మెత్తగా అయ్యిందనుకున్నాక పక్కన పెట్టండి బాదం, జీడిపప్పులను గ్రైండ్ చేయండి కడాయిలో నెయ్యి వేడయ్యాక.. సేమియాను వేయించి.. లేతరంగులలోకి మారాక పళ్లెంలోకి తీయండి. అదే కడాయిలో రెండు కప్పుల నీళ్లను మరిగించి.. అందులో వేయించిన సేమియా, పంచదార వేసి దగ్గర వరకు ఉడికించండి. సెగ తగించి.. కొబ్బరి తురుము, బాదం, జీడిపప్పుల పొడి, యాలకుల పొడి వేసి కలియబెట్టి. నిమిషం తర్వాత సెగ తీసేయండి. సేమియా మిశ్రమం చల్లారాక.. చిన్న బాల్స్ చేయండి గోధుమపిండితో చపాతీ చేసి.. మధ్యలో సేమియా ముద్ద ఉంచి మరోసారి రోల్ చేయండి అన్నీ అయ్యాక.. నేతితో రెండు వైపులా కాల్చుకోండి. అంతే టెస్ట్ సేమియా బొబ్బట్లు తయారై పోతాయి. వీటి మీద కాస్త నెయ్యి రాసుకొని తింటే.. మరింత రుచిగా ఉంటాయి. పంచదార వద్దనుకుంటే బెల్లం వేయొచ్చు. ఒకసారి చేసి చూడండి.. మీకు తప్పకుండా నచ్చుతాయి.

# అరటితో బిపికి చెక్



ఆధునిక జీవనశైలి కారణంగా చాలామంది నడివయసుకు చేరుకునే సరికే అధిక రక్తపోటు (బీపీ) బారినపడుతున్నారు. అయితే, ఫ్రాంటియర్స్ న్యూట్రిషన్ అనే జర్నల్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం ప్రకారం అరటి, యాపిల్ పండ్లు తినేవారిలో ఏ కారణంతోనైనా మరణించే ముప్పు దాదాపు 40 శాతం తక్కువని తేలింది. వారంలో మూడు నుంచి ఆరుసార్లు అరటి, యాపిల్ తింటే మంచిదని ఈ అధ్యయనంలో వెల్లడైంది. అరటిపండ్లలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది కాబట్టి బీపీ నియంత్రణకు దోహదపడుతుండవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. కానీ పియర్స్, ద్రాక్ష, పైనాపిల్ పండ్ల నుంచి మాత్రం ఇలాంటి ప్రయోజనాలు ఆశించలేమని పరిశోధకులు తెలిపారు.



## విజయ్ హజారే ట్రోఫీలో
# ఫైనల్‌కు కర్ణాటక

**ఢిల్లీ:** విజయ్ హజారే ట్రోఫీ 2024-25లో కర్ణాటక ఫైనల్‌కు చేరింది. తొలి సెమీ ఫైనల్లో ఆ జట్టు హర్యానాపై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హర్యానా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 237 పరుగులు చేసింది. హర్యానా ఇన్నింగ్స్‌లో ఎవరూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. కెప్టెన్ అంకిత్ కుమార్ (48) టాప్ స్కోరర్‌గా నిలువగా, హిమాన్షు రాణా (44), అనుజ్ థక్రాల్ (23 నాటౌట్), రాహుల్ తెవాటియా (22), సుమిత్ కుమార్ (21),దినేశ్‌బనా(20),అమిత్‌రాణా(15 నాటౌట్), ఆర్ష్‌రంగా (10), నిషాంత్ సంధు (10) రెండంకెల స్కోర్లు చేశారు. కర్ణాటక బౌలర్లలో అభిలాష్ శెట్టి 4 వికెట్లు పడగొట్టగా, ప్రసిద్ధ్ కృష్ణ, శ్రేయస్ గోపాల్ తలో 2 వికెట్లు,హార్దిక్ రాజ్1వికెట్ దక్కించుకున్నారు. 238 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన కర్ణాటక, 47.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. దేవదత్ పడిక్కల్ బ్యాటింగ్‌లోనూ సత్తా చాటాడు. పడిక్కల్ 113 బంతుల్లో 8 ఫోర్లు, సిక్సర్ సాయంతో 86 పరుగులు చేశాడు. పడిక్కల్‌కు జతగా స్మరణ్ రవిచంద్రన్ కూడా రాణించాడు. స్మరణ్ 94 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్ల సా యంతో 76 పరుగులు చేశాడు. కర్నాటక కెప్టెన్ మయాంక్ అగర్వాల్ ఈ మ్యాచ్‌లో డకౌటయ్యాడు. అనీశ్ 22, కృష్ణణ్ శ్రీజిత్ 3 పరుగులు చేసి ఔట్ కాగా, శ్రేయస్ గోపాల్ 23 నాటౌట్‌గా, అభినవ్ మనోహర్ 2 నాటౌట్‌గా కర్నాకటను విజయతీరాలకు చేర్చారు. హర్యానా బౌలర్లలో నిషాంత్ సంధు 2 వికెట్లు పడగొట్టగా, అన్షుల్ కంబోజ్, అమిత్ రాణా, పార్త్ వట్స్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

# టీమిండియాకు ఏమైంది?

## స్టార్ల ఫ్లాప్ వెనుక కారణాలు
## హెడ్ కోచ్, బౌలింగ్ కోచ్ ప్లేయర్ల మధ్య గ్యాప్
## భారత్ క్రికెట్ బోర్డు పోస్టుమార్టం

**ఢిల్లీ:** ఆటీమ్ ఇండియాకు అసలేమైంది? ఏరికోరి తెచ్చుకున్నోడే ఎసరు పెట్టేస్తున్నాడా? సమ్‌థింగ్ ఈజ్ గోయింగ్‌రాంగ్. టీం ఇండియాలో ఏదో జరుగుతోంది. ఆసీస్‌తో ఘోర పరాజయం కారణం పేలవమైన ఆట తీరునా? జట్టు రాజుకున్న జగడమా? వీటిపై ఇప్పుడు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ)పోస్టుమార్టమ్ చేపట్టింది.ఆస్ట్రేలియాలో ఘోర పరాజయానికి సెంచరీలు సరే టీమ్ స్పిరిట్ లోపంగా గుర్తించింది. స్టారాధిస్టార్ క్రికెటర్ల ఫ్లాప్ షోకు కారణాలేంటనేదానిపై లోతుగా అధ్యయనం జరుగుతోంది. బోర్డ్ గవాస్కర్ ట్రోఫీ ఆసీసు కైవసం చేసుకుంది. రికార్డుల రారాజులున్న టీమ్ ఇండియాకు ఇంత పేలవ పరిస్థితి ఎందుకని దాపురించిందనేదానిపై ఇప్పటికే సీరియస్‌గా ఉంది. అంతకు ముందు కివిస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లోనూ అదే టీమిండియా ఫెయిల్ తీరు. బౌండరీలు, సిక్సర్లు బాదుతూ సెంచరీలు కొట్టే హేమాహేమాలున్నా సరే సిరీస్ న్యూజీలాండ్ పరం కావడం, టీం ఇండియా పరాజయంలో ఎందుకు ఉందనేది ఇప్పుడు బీసీసీఐ ముందున్న పెద్ద ప్రశ్న. వీటన్నింటికి కారణం టీమిండియా హెడ్ కోచ్‌కు ప్లేయర్లకు మధ్య గ్యాప్ అనేది గుర్తించింది. రోహిత్‌శర్మ, విరాట్ కోహ్లీ వైఖరితో పాటు,గంభీర్ మోనార్క్‌లా వ్యవహరించడం ఇలా భారత్ క్రికెట్ బోర్డు లోతుగా పరిశీలన చేస్తోంది. అంతేకాకుండా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్‌తో గంభీర్‌కు విభేదాలు తలెత్తినట్లు వెల్లడవుతోంది. ఆస్ట్రేలియా పర్యటనలో ఓ ప్రాక్టీస్ సెషన్‌కు మోర్నీ మోర్కెల్ లేటుగా రావడం గంభీర్‌కు నచ్చలేదట. దీంతో మైదానంలోనే దక్షిణాఫ్రికా పాస్ట్ బౌలర్‌ను గంభీర్ మందలించాడట. గంభీర్ ప్రవర్తనతో మోర్నీ మనస్థాపం చెందాడని, ఈ క్రమంలో అతడు మిగిలిన సిరీస్‌లో టీమ్‌తో అట్టీ ముట్టనట్లుగా ఉన్నాడు. ఇక సీనియర్లు కొత్త వాళ్లతో కలిసిపోవడం లేదని, స్టార్ ప్లేయర్స్ తమకు ఫలనా హోటల్‌లోనే బస ఏర్పాటు చేయాలని పట్టుపట్టారని, కొందరు ఆటగాళ్ల గొంతెమ్మ డిమాండ్లు హెడ్ వెయిట్ వైఖరితో హెడ్ కోచ్ గంభీర్‌కు చిర్రెత్తిందనే వాదన ఉంది. డ్రెస్సింగ్ రూమ్‌లోకి ఫ్యామిలీ మెంబర్స్‌ను అనుమతించకపోవడం వల్లే సీనియర్లకు కోపం తెప్పించిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇలాంటి టీమ్‌ను ఇచ్చేదని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌కు, గంభీర్‌కు మధ్య అంతర్యుద్ధం రాజుకుందని ఇలా వివిధ అంశాలు, విమర్శలు, వారి పనితీరుపై ఫోకస్ పెట్టినట్లు సమాచారం. టీమ్ ఇండియాలో సఖ్యత కొరవడటంతోనే ఆస్ట్రేలియా టూర్‌లో చెత్తగా ఆడారనేది బీసీసీఐ నిర్వహించిన రివ్యూలో బలంగా విశ్వాసం వ్యక్తమ ఐంది. దాంతో టీం ఇండియాలో స్పిరిట్ కొరవడిందనే లుకలుకలు ఉన్నాయనే క్లారిటీకి వచ్చింది. ఇదే సమయంలో కొందరు సీనియర్లు కావాలని తనకు సహకరించడంలేదని గంభీర్ బీసీసీఐ వద్ద వాపోయినట్టు తెలుస్తోంది. ఎట్ ది సేమ్ టైమ్ గంభీర్ వ్యవహార శైలిపై సీనియర్లు గుర్రుగా వున్నారట. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ-గంభీర్‌కు కొరకాని కొయ్యలుగా మారినట్లు, ఫలితంగా టీమ్‌ను నడిపించడంలో గంభీర్ ఆశించినంత సక్సెస్ కాలేదనేది తెరముందుకు వచ్చింది. ఇవన్నీ కాదన్నట్టు మరో రకమైన చర్చ రచ్చగా మారింది. ప్రతిభ వున్న సరే అంబటి రాయుడిలాంటి వాళ్లకు టీమ్‌లో చోటు దక్కకపోవడానికి కారణం కొందరు సీనియర్లు, వాళ్లకు వంతపాడే సెలక్టర్లే అనే విమర్శలు రావడంతో ఆ దిశగా కూడా అధ్యయనం చేస్తోంది.









## ఖో ఖో ప్రపంచ కప్‌లో..
# భారత్ మహిళల జట్టు విక్టరీ
## పురుషుల జట్టు హ్యాట్రిక్ విజయం

**ఢిల్లీ:** ఖోఖో ప్రపంచ కప్-2025 లో భారత మహిళల, పురుషుల జట్లు జైత్ర యాత్ర కొనసాగిస్తున్నాయి. న్యూఢిల్లీలో ఇరాన్‌పై భారత మహిళల జట్టు అద్భుత ప్రదర్శనతో మరో విజయం సాధించింది. ప్రియాంక ఇంగ్లే నేతృత్వంలోని భారత జట్టు దక్షిణ కొరియాపై ఘన విజయంతో ప్రారంభించింది. తదుపరి భారత మహిళల జట్టు ఆధిపత్యం ఇరాన్‌పై కూడా కొనసాగింది. టాస్ గెలిచిన తర్వాత టర్న్ 1లో భారత్ అటాక్ చేయాలని నిర్ణయించుకుంది. భారత అటాకర్స్ అద్భుతంగా ఆడి 15 మంది ఇరానియన్ డిఫెండర్లను ఔట్ చేసి 48 పాయింట్లు సాధించారు. ఇరాన్ టర్న్ 2లో కేవలం 10 పాయింట్లు మాత్రమే సాధించగలిగింది. భారత్ డిఫెండింగ్‌తో ఇరానియన్ అటాకర్స్‌కు ఎలాంటి ఛాన్స్ ఇవ్వలేదు. టర్న్ 2 ముగిసే సమయానికి, భారత్ ఇరాన్‌పై 52-10 ఆధిక్యంలో ఉంది. మొదటి అర్ధభాగంలో 42 పాయింట్ల ఆధిక్యం సంపాదించింది. రెండో అర్ధభాగం ప్రారంభమైన టర్న్ 3లో, భారత్ మళ్లీ అటాక్‌కు దిగి ఇరానియన్ డిఫెండర్లను దిక్కుతోచని స్థితిలోకి నెట్టివేసింది. భారత్ అదనంగా 44 పాయింట్లు సాధించి, టర్న్ 3 ముగిసే సమయానికి తమ ఆధిక్యాన్ని 92-10కి పెంచుకుంది. టర్న్ 4లో, ఇరాన్ తమ మొత్తం 16 పాయింట్లతో కేవలం ఆరు పాయింట్లు మాత్రమే జోడించగలిగింది. భారత మహిళల జట్టు వరుసగా రెండో మ్యాచ్‌లో 100 పాయింట్లు సాధించింది. అంతకు ముందు జరిగిన తొలి మ్యాచ్‌లో దక్షిణ కొరియాను 157 పాయింట్ల తేడాతో ఓడించింది. టోర్నమెంట్‌లో వరుసగా రెండో విజయంతో భారత మహిళల జట్టు గ్రూప్ ఎ లో ఆరు పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. ఇక భారత పరుషుల జట్టు గ్రూప్ ఎ లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. 9 పాయింట్లతో నాకౌట్ దశకు దాదాపుగా అర్హత సాధించింది. భారత్ పెరూపై వరుసగా మూడో విజయం సాధించింది. గ్రూప్ దశలో నేపాల్, బ్రెజిల్‌పై గెలిచింది. ఇప్పటివరకు మూడు మ్యాచ్‌లలో భారత్ అంచనాలకు తగ్గట్టుగా ఆటను కొనసాగిస్తోంది. పెరూతో జరిగిన గ్రూప్ ఎ మ్యాచ్‌లో ప్రతీక్ వైకర్ నాయకత్వంలోని భారత జట్టు ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన భారత్ మొదటి టర్న్‌లో అటాకింగ్ ను ఎంచుకుంది. భారత అటాకర్స్ ఏడు నిమిషాలలో 15 పెరూ డిఫెండర్లను ఔట్ చేశారు. ఆ తర్వాత కూడా మొదటి టర్న్ ముగిసే సమయానికి భారత్ 36 పాయింట్లు సాధించింది. రెండో సగం ముగిసే సమయానికి భారత్ తన ఆధిక్యాన్ని 20 నుంచి 32 పాయింట్లకు పెంచుకుంది. వరుస విజయాలతో భారత్ గ్రూప్ ఎ లో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

## మహిళల టెన్నిస్ టోర్నీలో..
# భాటియా శుభారంభం





**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) డబ్ల్యూ 50 మహిళల టోర్నమెంట్లో ఒక్కరు మినహా మిగిలిన భారత క్రీడాకారిణులకు నిరాశ ఎదురైంది. తొలి రౌండ్‌లోనే ప్రత్యర్థుల చేతుల్లో ఓటమి పాలయ్యారు. సింగిల్స్ విభాగంలో భారత్ నుంచి ఏడుగురు బరిలోకి దిగగా రియా భాటియా మినహా, మిగతా ఆరుగురు భమిడిపాటి శ్రీవల్లి రష్మిక, అంకితా రైనా, కర్మన్ కౌర్, ఆకాంక్ష, వైదేహి, వైష్ణవి తొలి రౌండ్లోనే నిష్క్రమించారు. తొలి రౌండ్ మ్యాచ్లో హైదరాబాద్ ప్లేయర్ రష్మిక 1-6, 3-6తో రష్యాకు చెందిన మరియా కొజిరెవా చేతిలో, అంకిత రైనా 1-6, 3-6తో చెక్ రిపబ్లిక్‌కు చెందిన లౌరా సామ్సన్ చేతిలో, కర్మన్ కౌర్ 4-6, 1-6తో హంగేరికి చెందిన పన్నా ఉద్వార్డి చేతిలో, వైదేహి 4-6, 4-6తో రష్యాకు చెందిన తాతియానా ప్రొజోరోవా చేతిలో, వైష్ణవి 6-7 (3/7), 2-6తో స్లొవేనియాకు చెందిన డాలియా జకుపోవిచ్ చేతిలో, ఆకాంక్ష 0-6, 1-6తో చైనాకు చెందిన ఫాన్గ్రాన్ టియాన్ చేతిలో ఓటమి చవిచూశారు. రియా భాటియా 7-6 (7/3), 2-6, 7-5తో జపాన్‌కు చెందిన ఎరి షిమిజుపై విజయం సాధించింది.

## ఓపెన్ వరల్డ్ బ్యాడ్మింటన్ టోర్నీ ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో
# సింధు, అనుపమ





**ఢిల్లీ:** ఇండియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత స్టార్ షట్లర్లు పీవీ సింధు, అనుపమ ఉపాధ్యాయ్‌లు ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించి ముందంజలో కొనసాగుతున్నారు. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో మాజీ ఛాంపియన్ సింధు 21-12, 22-20తో చైనీస్ తైపీకి చెందిన షువో యున్ సుంగ్‌పై గెలిచింది. ఇక భారత్‌కే చెందిన అనుపమ ఉపాధ్యాయ్ ముందంజ వేయగా, మాళవిక బన్సోద్, ఆకర్షి కశ్యప్ తొలి రౌండ్లోనే ఓటమిపాలయ్యారు. అనుపమ 21-17, 21-18తో భారత్‌కే చెందిన రక్షిత శ్రీ పై నెగ్గి ప్రిక్వార్టర్ ఫైనల్ చేరుకుంది. ఇక మాళవిక బన్సోద్ 22-20, 16-21, 11-21తో చైనాకు చెందిన హాన్ యువె చేతిలో, ఆకర్షి కశ్యప్ 17-21, 13-21తో థాయ్‌లాండ్‌కు చెందిన పోర్న్‌పవీ చోచువోంగ్ చేతిలో ఓటమి చవిచూశారు. కాగా పురుషుల సింగిల్స్ విభాగంలో భారత స్టార్స్ లక్ష్య సేన్, హెచ్‌ఎస్ ప్రణయ్, ప్రియాన్షు రజావత్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించగా, కిరణ్ జార్జి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టాడు. తొలి రౌండ్ మ్యాచ్‌లో లక్ష్యసేన్ 15-21, 10-21తో చైనీస్ తైపీకి చెందిన చున్ యి లిన్ చేతిలో, ప్రణయ్ 21-16, 18-21, 12-21తో చైనీస్ తైపీకి చెందిన లీ యాంగ్ సు చేతిలో, ప్రియాన్షు 16-21, 22-20, 13-21తో జపాన్‌కు చెందిన కొడాయ్ నరోకా చేతిలో పరాజయం పాలయ్యారు. కిరణ్ జార్జి 21-19, 14-21, 27-25తో జపాన్‌కు చెందిన యుషీ తనాకాపై గెలిచాడు. కాగా పురుషుల డబుల్స్ విభాగంలో భారత్‌కు చెందిన సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ద్వయం ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరింది. తొలి రౌండ్‌లో సాత్విక్-చిరాగ్ జంట 23-21, 19-21, 21-16తో మలేషియాకు చెందిన వె చోంగ్ మాన్-కాయ్ వున్ తీ జోడీపై నెగ్గారు. అలాగే మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్‌కు చెందిన ఐదో సీడ్ పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ జోడీ 21-23, 19-21తో జపాన్‌కు చెందిన అరిసా ఇగారిషి-అయాకో సకురామోటో ద్వయం చేతిలో ఓటమిపాలైంది.

# 20% పెరగనున్న రైల్వే బడ్జెట్!


**న్యూఢిల్లీ, జనవరి 16:** 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ ఫిబ్రవరి 1న బడ్జెట్ (యూనియన్ బడ్జెట్ 2024) ప్రవేశపెట్టబడుతుంది. ఇప్పటికే బడ్జెట్‌లో ఏయే రంగాల్లో కేటాయింపులు పెరుగుతున్నాయి, సువేటికి ప్రోత్సాహకాలు లభించే అవకాశం ఉందనే విషయంపై చర్చలు మొదలయ్యాయి. ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా రైల్వే అభివృద్ధికి సహకరించేలా బడ్జెట్ రూపకల్పన ఉండనుందని అంచనాలు ఉన్నాయి.

భద్రత, రైళ్ల సామర్థ్యం పెంపుపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, ఈసారి బడ్జెట్ భారతీయ రైల్వే కేటాయింపుల్లో పెంపు ఉండొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. భారతీయ రైల్వేకు సంబంధించి రానున్న బడ్జెట్‌లో ప్రత్యేక ప్రకటనలు ఉండే అవకాశం ఉంది. మూలధన వ్యయం కేటాయింపులో 15 20 శాతం పెరగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అందించిన రూ.2,65 లక్షల కోట్ల నుంచి రూ.3 లక్షల కోట్లకు పెరగొచ్చని తెలుస్తోంది. రైల్వే స్టేషన్‌లను ఆధునికీకరించడం, రైళ్లను ప్రవేశపెట్టడం వంటి అంశాలను తీసుకోవద్దు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వేకు కేటాయించిన రూ.2.65 లక్షల కోట్లలో రూ.2 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశాం. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా మిగిలిన మొత్తం ఖర్చు చేస్తాం అని రైల్వే అధికారి తెలిపినట్లు సమాచారం. కొత్త ట్రాక్‌ల నిర్మాణం, ఇప్పటికే ఉన్న వాటిని అప్ చేయడం కోసం అధిక కేటాయింపులు జరుగుతాయి. లోకోమోటివులు, వ్యాగన్లు, కోచ్‌లతో పాటు ముంబయి-అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్ కారిడార్, బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ కోసం ప్రత్యేక కేటాయింపులు ఉంటాయని, దేశీయ ఆర్థికవృద్ధి 2024 ఆర్థిక సంవత్సరంలో 8.2 శాతం ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.4 పరిమితి కావొచ్చని అంచనాలు ఉన్నాయి.



# ఏడేళ్లలో 7 సంస్థలను టార్గెట్ చేసిన హిండెన్‌బర్గ్

**వాషింగ్టన్, జనవరి 16:** అమెరికాకు చెందిన పెట్టు బడి, రీసెర్చ్ సంస్థ హిండెన్ బర్గ్ ప్రస్తుతం క్లోజ్ చేయాలని నిర్ణయించబడింది. సంస్థ వ్యవస్థాపకుడు నాటె యాండర్సన్ దీనికి సంబంధించిన ప్రకటనను వెలువరించారు. ప్రస్తుతం తాము పనిచేస్తున్న ప్రాజెక్టులు ముగిసిన తరుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. కేవలం 10మంది ఉద్యోగులతో 2012లో స్థాపించబడిన ఈ సంస్థ అనేక కంపెనీలు అకౌంటింగ్ లోపాలు లేదా చేస్తున్న తప్పులను బయటపెట్టింది. ఈ క్రమంలో టార్గెట్ చేయబడిన అనేక కంపెనీల మార్కెట్ విలువను కరిగించేంది. 1937లో జర్మనీకి చెందిన హిండెన్‌బర్గ్ ఎయిర్‌షిప్ న్యూజెర్సీలోకి ఎగురుతున్నప్పుడు మండిన హైప్రొఫైల్ ప్రమాదం పేరు మీద హిండెన్‌బర్గ్ అనే పేరు పెట్టారు. హిండెన్‌బర్గ్ కంపెనీ టార్గెట్ చేసిన 7పెద్ద కేసుల వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.. ముందుగా 2023 జనవరి చివరిలో భారతీయ వ్యాపార దిగ్గజం అదానీ గ్రూప్ కంపెనీల వ్యాపారాలపై హిండెన్ బర్గ్ తీవ్ర ఆరోపణలు చేసింది. ఇది అదానీ కంపెనీల మార్కెట్ విలువను వేల కోట్ల మేర కరిగించేసింది. అయితే తర్వాతికాలంలో పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని నింపటంతో స్టాక్స్ తిరిగి నష్టాల నుంచి





పుంజుకోగలిగాయి. అలాగే భారతీయ స్టాక్ మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబీ చీఫ్ మాదబీ పూరీబుచ్, ఆమె భర్త దవెల్ బుచ్ అదానీకి సహకరించారంటూ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే.2020లో నికోలాకంపెనీ ఎలక్ట్రిక్ ట్రక్కుల తయారీలో తన వద్ద టెక్నాలజీ ఉందని పెట్టుబడిదారులను మోసం చేసినట్లు హిండెన్ బర్గ్ బయటపెట్టడంతో సఫలమైంది. కంపెనీ విడుదల చేసిన వీడియోలో అధిక వేగం సాధించి నట్లు చూపటాన్ని అబద్ధంగా రుజువు చేసింది. అలాగే 2023లో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఇకాన్ ఎంటర్‌ప్రైజెస్ ఆర్థికనివేదికలపై విమర్శించింది. కంపెనీ తన పెట్టుబడిదారులకు అతిగా అంచనా వేసి డివిడెండ్‌లను చెల్లించడానికి పోంజీ లాంటి నిర్మాణంపై ఆధారపడిందని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. దీంతో కంపెనీ షేర్ల పతనం దాదాపు 3 బిలియన్ డాలర్ల మేర ఇకాన్ నికర విలువ తగ్గటానికి దారి తీసింది. 2023లో కంపెనీ బ్లాక్ ఇంక్ కంపెనీలో కలిగి ఉన్న షార్ట్ పొజిషన్లను బహిర్గతం చేసింది. ట్విట్టర్ సహ వ్యవస్థాపకుడు జాక్ డోర్సే నేతృత్వంలోని చెల్లింపుల సంస్థ తన వినియోగదారుల సంఖ్యను ఎక్కువగా చూపించిందని, కస్టమర్‌అక్విజిషన ఖర్చులను తక్కువగా చూపించిందని ఆరోపించింది. క్రెడిట్ కార్డ్ పరిశ్రమను కదిలించే లక్ష్యంతో 2009లో తన శాన్‌ఫ్రాన్సిస్కో అపార్ట్‌మెంట్‌లో బ్లాక్‌ను సహ స్థాపించిన డోర్సేకి ఈ చర్య ఒక సవాలుగా భావించబడింది. 2022లో హిండెన్‌బర్గ్ ట్విట్టర్ ఇంక్‌లో షార్ట్, లాంగ్ పొజిషన్లను కలిగి ఉంది.

# వాణిజ్యం

## పాత పన్ను విధానం తొలగింపు?


**ముంబై, జనవరి 16:** కేంద్ర ప్రభుత్వం 2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫిబ్రవరిలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో పాత వ్యక్తిగత ఆదాయపు పన్ను విధానంపై కీలక నిర్ణయాలు తీసుకోనుందని సమాచారం. క్రమంగా ఈ పాత పన్ను తొలగించే ప్రకటనలు ప్రభుత్వం యోచిస్తోంది. కొత్త పన్ను విధానాన్ని ఆర్థిక పన్ను దారుల ఎంపికగా మార్చే లక్ష్యంతో మంత్రి నిర్మలా సీతారామన్ రోడ్ మ్యాప్‌ను ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటివరకు పన్నుదారులు పాత, కొత్త విధానాల్లో ఏదైనా పెంచుకునే వీలుంది. ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే ఇకపై వెసులుబాటు ఉండదని నిపుణులు చెబుతున్నారు. 2021 ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టిన కొత్త పన్ను విధానం తక్కువ పన్ను రేట్లను అందిస్తుంది. కానీ పాత పన్ను విధానంలో ఉన్నన్ని మినహాయింపులు మాత్రం కొత్త విధానంలో లేవని కొందరు అభిప్రాయపడుతున్నారు.





ఈ విధానంలో ప్రభుత్వం తీసుకొచ్చిన తక్కువ రేట్లకు పన్నుదారులు ఆకర్షితులయ్యారు. వీరిని మరింత ప్రోత్సహించడానికి కొత్త శ్లాబ్‌లను తీసుకురావాలని ప్రభుత్వం వద్ద ప్రతిపాదనలు ఉన్నాయి. ప్రస్తుత విధానంలో ఏడాదికి రూ.3 లక్షల వరకు ఆదాయంపై పన్ను మినహాయింపు ఉంది. ఈ పరిమితిని రూ.4లక్షలకు పెంచే అవకాశంఉంది. మొదటి శ్లాబుగా ఉన్న రూ.3లక్షల నుంచి రూ.6 లక్షల పరిధిని రూ.4 లక్షల నుంచి రూ.7 లక్షలకు సర్దుబాటు చేయవచ్చు. కొత్త విధానం చాలా మందికి అనుకూలంగా ఉంటుంది, ఇంటి అద్దె భత్యం, పెట్టుబడులు, గృహ రుణ వడ్డీ వంటి వివిధ మినహాయింపు లు, వాటి వల్ల కలిగే ప్రయోజనం పొందే అవకాశం పాత విధానంలో మెరుగ్గా ఉండేదనే వాదనలు ఉన్నాయి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు





**ముంబై, జనవరి 16:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో సానుకూలసంకేతాల మధ్య ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. ముఖ్యంగా పవర్, మెటల్ షేర్లలో కొనుగోళ్లతో సూచీలు రాణించాయి. చివరికి సెన్సెక్స్ 318 పాయింట్లు పెరిగి 77,042.82 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 98.60 పాయింట్లు లాభపడి 23,311.80 పాయింట్ల వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్, ఎస్‌బిఐ, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు లాభపడ్డాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, టిసిఎస్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 81.86 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2,735.40 డాలర్ల వద్ద కొనసాగింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.86.56 వద్ద స్థిరపడింది.


# ఒక్క రోజులో వేల కోట్లు పోగొట్టుకున్న శివ్ నాడార్

**ముంబై, జనవరి 16:** భారత దేశంలో ముఖేష్ అంబానీ, గౌతమ్ అదానీ వంటి చాలా మంది బిలియనీర్లు ప్రపంచపు అత్యంత సంపన్నుల లిస్టులో చోటు దక్కించుకున్నారు. అయితే శివ్ నాడార్ మాత్రం దాతృత్వానికి అతీతంగా నిలిచే వ్యాపారవేత్త. శివ్ నాడార్ హెచ్‌సిఎల్ టెక్ ఛైర్మన్. తాజాగా హెచ్‌సిఎల్ టెక్ కంపెనీ షేరు ధర పడిపోవడంతో శివ నాడార్ మొత్తం సంపద విలువ కూడా భారీగా క్షీణించింది. దీంతో 14 జనవరి మంగళవారం రోజున అతని సంపద విలువ రూ.46,485 కోట్లకు తగ్గింది. హెచ్‌సిఎల్ టెక్ షేరు ధర 9శాతం తగ్గడంతో శివ్ నాడార్ సంపద విలువ కూడా భారీగా క్షీ ణించింది. దేశంలోని అతిపెద్ద ఐటీ కంపెనీల్లో ఒకటైన హెచ్‌సిఎల్ టెక్ డిసెంబర్ 2024 త్రైమాసికఫలితాలను ప్రకటించిన తర్వాత షేర్లు పడిపోయాయి. షేర్‌మార్కెట్ ఆశించిన స్థాయిలో బిజినెస్ గ్రోత్ లేకపోవడమే ఇందుకు ప్రధానకారణం. బిఎస్‌ఇలో షేరు ధర 8.63శాతం తగ్గి రూ.1,813.95కి చేరుకుంది. నేషనల్ స్టాక్‌ఎక్స్ఛేంజీలో ఈ షేరు 8.51శాతం పడి పోయి రూ.1,819.95 వద్ద ముగిసింది. దీనితో బిఎస్‌ఇని అండ్ ఎన్‌ఎస్‌ఇలలో లిస్టెడ్ కంపెనీలలో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ అతిపెద్ద క్షీ ణత నమోదు చేసింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.4,92,245.28 కోట్లకు పడిపోయింది. హెచ్‌సిఎల్ మార్కెట్ క్యాప్ రూ.4,92,475 కోట్లకు పెరిగింది. ఇంత భారీ తగ్గుదల ఉన్నప్పటికీ ఫోర్బ్స్ నివేదిక ప్రకారం శివ నాడార్ రియల్ టైం మొత్తం సంపద విలువ 39.4 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 3,40,793 కోట్లు. 79 సంవత్సరాల వయస్సుగల శివ్ నాడార్ కేవలం టెక్ మాగ్నెట్ మాత్రమే కాదు, భారతదేశ అత్యంత ఉదారమైన పరోపకారి కూడా. నవంబర్‌లో విడుదల చేసిన నివేదికప్రకారం అతను 2024లో ప్రతి రోజు రూ.5.9కోట్లకు సమానమైన రూ.2,153 కోట్లను విరాళంగా ఇచ్చాడు. అతను భారతదేశ అత్యంత ఉదారమైన పరోప కారిగా గుర్తింపు పొందడం ఐదేళ్లలో ఇదిమూడోసారి. స్టాక్‌మార్కెట్ అస్థిరత ఫలితంగా హెచ్‌సిఎల్ టెక్ వాల్యుయేషన్‌లో తాత్కాలికంగా తగ్గుదల ఏర్పడినప్పటికీ, భారతదేశ ఐటి రంగానికి శివ్ నాడార్ చేసిన కృషి ఇంకా అతని దాతృత్వ సేవల కారణంగా అతనిని నిజమైన మార్గదర్శకుడిగా అలాగే భవిష్యత్ తరాలకు రోల్ మోడల్‌గా నిలిపింది.



# సియట్, నెట్‌వర్క్ 18 లాభాలు డౌన్

**ముంబై, జనవరి 16:** టైర్ల తయారీ దిగ్గజం సియట్ (సీట్) లిమిటెడ్ ఈ ఆర్థిక సంవత్సరం(202425) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు వెల్లడయ్యాయి. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన అక్టోబర్‌డిసెంబర్(క్యూ3)లో నికర లాభం 46 శాతంపైగా క్షీణించి రూ.97 కోట్లకు పరిమితమైంది. పెరిగిన ముడిసరుకుల వ్యయాలు లాభాలను దెబ్బతీశాయి.ఇదేకాలంలో రూ.181 కోట్లుపైగా ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం రూ.2,963కోట్ల నుంచిరూ.3,300 కోట్లకు ఎగసింది. అయితే మొత్తం వ్యయాలు రూ.2,739కోట్ల నుంచి రూ.3,176 కోట్లకు పెరిగాయి. ముడిసరుకుల వినియోగ వ్యయాలు రూ.1,695 కోట్ల నుంచి రూ.2,117 కోట్లకు ఎగశాయి. అన్ని విభాగాల్లోనూ పటిష్ట ఆర్డర్ బుక్‌ను కలిగి ఉంది కంపెనీ ఎండీ, సీఈవో అర్నాబ్ టెనర్జీ. స్థిరమైన డిమాండ్ కారణంగా ఆదాయంలో వృద్ధి కొనసాగే వీలున్నట్లు అంచనా వేయబడింది. ప్రయివేట్‌రంగ సంస్థ నెట్‌వర్క్18మీడియా ఇన్వెస్ట్మెంట్స్ ఈ ఆర్థిక సంవత్సరం(2024-25) మూడో త్రైమాసికంలో భారీ నష్టాలు చవిచూసింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన అక్టోబర్-డిసెంబర్‌లో రూ.1,400 కోట్లనష్టం ప్రకటించింది. అయితే అనుకోని పద్దులకు ముందు దాదాపు రూ.26కోట్ల నికర లాభం ఆర్జించినట్లు కంపెనీ కనుగొన్నట్లు. అనుబంధ సంస్థల గుర్తింపురాదు. 1,426 కోట్ల నష్టం నమోదైనట్లు. వీటిని ప్రొవిజనల్గా మదింపు చేసినట్లు తెలియజేసింది. స్టార్ ఇండియాతో అనుబంధ కంపెనీ వయాకామ్ 18విలీనం కారణంగా (2023-24) ఫలితాలను పోల్చదగినదని, కాగా మొత్తం ఆదాయం రూ.1,361 కోట్లకు చేరింది. స్టాండలోని ఆదాయం రూ.476 కోట్లను అధిగమించింది.





Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.